UNIVERSAL
LIBRARY
OU_206104
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T80 S62S   Accession No. T35

Author వేలూరి శివరామశాస్త్రి.

Title నాచన సోమనాథ కవి

This book should be returned on or before the date last marked below.

సాదర సమాదర సాద్ర కృతి.

చెలూరి శివరామశాస్త్రి

TO

Sri Rajah
Naraiah Appa Rao Bahadur
Zamindar Garu

of

Sri Bhadrachalam,
Palvancha & Nidadavole etc.,
Estates

సూచి.

1వ విమర్శము.

		పుట
శివకవివిత్రము.	...	1
ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశము.	...	12
కవిత్రయము-తదితరకవులు. అనుకరణానుకార్యముల సంబంధము	...	17
ప్రబంధానుకరణము.	...	28
కవితాకళానాశమునకు హేతువు	...	32
గద్యకావ్యము లావశ్యకములు	...	35
ఆలంకారికులు	...	36
శృంగారరసము	...	38
సోమునియనుకరణాదులు	...	39

2వ విమర్శము.

i		
నెల్లూరికవులు	...	43
రసములు	...	44
శృంగారరసమును బోషించినరీతి	...	48
రుక్మిణి.	...	48
ii		
నరకుండు-ఊర్వశి-తిక్కనరీతి.	...	54
iii		
ఇందుధరోపాఖ్యానము	...	61
శ్రీనాథుని శృంగారరసము.	...	63
పిల్లలమఱ్ఱి పినవీరన-బువ్వపుబంతి	...	65
ఎఱ్ఱాప్రెగడ యిందుధరోపాఖ్యానము	...	66
క్షేమేంద్రుఁడు-ఔచితి.	...	67
జగన్నాథపండితరాజు	...	68

సుమ్మటుఁడు ... 69
సోముని జలవిహారము ... 69
ఎఱ్ఱాప్రెగడవారి విహారము. ... 70
ఉషానిరుద్ధులు. ... 77
ఉషాపాత్రాచితి. ... 80
చిత్రరేఖ ... 95
సోమునియనురుద్ధుఁడు ... 96
ఎఱ్ఱాప్రెగడయనిరుద్ధుఁడు ... 102
సంవిధానము ... 104
కాలము ... 105

iv

హాస్యరసము ... 108
చాటువులు ... 108
లంబోదరప్రహసనము ... 109
సోమన ... 110
ఎఱ్ఱాప్రెగడ ... 112
శ్రీనాథుఁడు ... 112
మంచనమహాకవి ... 114
నన్నయభట్టారకుఁడు ... 114
ఔచిత్యవిచారచర్చ ... 118
మాధవభట్టు ... 119

౪వ విమర్శము.

i

సోమనాథుఁడు మహావిద్వాంసుఁడు. ... 120
ఘంటాకర్ణోపాఖ్యానము. ... 123

ii

పాత్రములసంభాషణము. }
జనార్దనసందేశము. } ... 133

ii

4వ విమర్శము.

ఆంధ్రీకరణము. ... 140

ii

సోముఁడు ఉత్తరహరివంశము వ్రాసినరీతి ... 151

సోమునకుఁ బూర్వమున నున్న కావ్యములు ... 152

ఈ ఉత్తరహరివంశప్రబంధము ... 154

iii

సోముని కూరుపు 160

ERRATA.

P. L.

15—2 (పైనూహించిన యూహాలవలన)

36—14 ఆతని-నన్నయ

42—2 మసులో-మనసులో

45—15 నుస్నది-నున్నది.

53—15 దీర్చెదఁ-దీర్చెదఁ

58—18 నవ్వులు-నవ్వుల

58—19 మవ్యపు-మవ్వపు

,, ,, మానినిలు-మానినులు

25 జొన్నలు-జొన్నల

60—11 తేర్చెదఁ-దేర్చెదఁ

77—2 నీని-నీ

93—3 యుటరయొటుక-యుటసెటుక

160—21 ఎఱ్ఱన-శ్రీనాథుఁడు,

160—22 ఎఱ్ఱన-శ్రీనాథుఁడు

106-17. [illegible] దశి- పంచమి

107-10, 20.

క వి జీ వి త ము.

ఆంధ్రమహాకవులలో నుత్తములని కొండాడఁబడుచున్న నాచన సోమనాథ మహాకవి చరిత్రము 1910 వ సంవత్సరముదాఁక నెవరికిని దెలియరాలేదు. ఈ మహాకవి చరిత్ర మాంధ్రులకుఁ దెలియఁజేసిన చిలుకూరి వీరభద్రరావుగారి నిచట నుతింప నేమఱఁగొనరాదు. వారాంధ్ర పత్రికలోఁ బ్రకటించిన శాసనమిచట నుదాహరించుచున్నాఁడను.

శ్రీ గ ణా ధి ప త యే న మః.

అవ్యాద్వ్యాహతైశ్వర్య కారణో వారణాననః
వరదస్త్రివలిమర మిహిరో వారనందనః.
శ్రీమాన్ అదిథరాజో యః శ్రియం దిశతు భూయసీం
గాఢమాలింగతయేన మేదినీ కాదకేసరా.
అస్తి శ్రీసుధిమాణిక్య కాయస్థేనుసహోదరః
రామానుజాకో నాథః క్షీరసాగరసంభవః.

[illegible]

ఉదభూదాన్వయేతస్య యదుర్నామ మహీపతిః
పాలితాయత్కులీనేన వాసుదేవేన మేదినీ:
తత్కులే బుక్కనామాయః కీర్తిశౌర్యవిచక్షణః
మాగాంబికాధవదాక్షీ లక్ష్మీరివహరేర్యథా.
అభూత్తస్యసుతేశ్రీమాన్ అభంగురగుణోదయః
అపస్తదూరితాసంగ స్సంగమోనామభూపతిః.
మాలాంబికాభవదాక్షీ తస్యరాజ్ఞశ్శుచిస్మితా
దమయంతీనలస్యేవ ఇంద్రస్యేవయథాశచీ
ఆసన్ హరిహరఃకంపో బుక్కరాయమహీపతిః
మారపోముద్దపశ్చేతి కుమారాస్తస్యభూపతేః.
పంచానాంమప్యగ్రస్తేషాం ప్రశస్తేబుక్కభూపతిః
ప్రపంచంపవిక్రమోమధ్యే పాండవా మివార్జునః.
భంగః కలింగామిత శౌర్యవృత్తే
ర్వ్యంగావి భిన్నాంగ విఘూర్ణ నేత్రాః
అంధ్రాశ్చ రంధ్రాణి విశంతి యస్యా
బాహూగ్ర ఖడ్గేన విసీర్యమానాః
తురుష్కా శుష్కవదనా పాండ్యభూపః పలాయితః
స్వభుజార్జిత వీర్యేణ తస్మిన్ రాజ్యం ప్రశాసతి.
బుక్కరాయో భవచ్ఛ్రీమాన్ భుజార్జిత పరాక్రమః
మేదినీ చ ప్రజాయేన స్వపుత్రా ఇవరక్షితాః.
రాజాధి రాజస్తేజస్వీ యోరాజ పరమేశ్వరః
భాషాలంఘిర భూపాల భుజంగమ విహంగమః.
రాజరాజ భుజంగోయః పరరాజ భయంకరః
హిందూరాయసురత్రాణ ఇతిబైరుపశోభితః
విధ్యాభిదాననగరీ విజయోన్నతశాలిని
విద్యారణ్యకృతాతస్యాం రత్నసింహాసనస్థితః.
యస్మిన్ శోడశదానానాం ధారాయాంపరిశోభితః
దానాంబుధారయాతస్య వర్ధతేసర్వపాదపః.
అలంకృతశకస్యాష్టేరసత్రు నయనేందుభిః

తారణాబ్దే చైత్రమాసే నవమ్యాంశుక్లపక్షకే.
పంపాయాం భాస్కరక్షేత్రే విరూపాక్షస్యసన్నిధౌ
ఆపస్తంబాఖ్యసూత్రీయ భారద్వాజాన్వవాయనే.
యాజుషాణాం వరేణ్యాయ సకలాగమవేదినే
అష్టాదశపురాణానా మభిజ్ఞాతార్థవేదినే.
అష్టభాషాకవిత్వశ్రీ శ్రీవాణీ గీతసంపదే
సోమాయనాచనాంబోధి సోమాయామితతేజసే
గుత్తిదుర్గాధిదేరాజ్యే కోడూరాఖ్యమహీతలే
పెనుమాగాణి విఖ్యాతం సర్వసస్యపశోభితం.
కోమూరు నాగమల్లాఖ్య దిన్నాభ్యాం అపి.. క్షేమం
గ్రామోత్తమాన్వలంకారోః ప్రాచ్యందిశిసమన్వితం.
ఊరచింతలనామ్నశ్చ గ్రామాదక్షిణసంస్థితం
వంగనూర్పాడుతల్లాభ్యాం ఉత్తరాశాముపశ్రితాం.
పినాకినీతటేపంచాకలదిన్నా హ్వయంపురా
బుక్కరాయపురాఖ్యాత ప్రతినామ్నాచశోభితం
నిధినిక్షేపసంయుక్తం జలపాషాణసంయుతం
అక్షీణ్యాగామిసహితం సిద్ధసాధ్యసమన్వితం.
అష్టభోగమిదంసర్వ స్వామ్యవాచంద్రతారకం
సహిరణ్యాపయోధారా పూర్వకంప్రత్తవాన్ ముదా.
శ్రీమాన్ నాచన సోమాఖ్య మహాకవి నరోప్యథా।
రాజానమాసీ త్త్సైవ చిరజీవి భవత్వితి.
స్వయంఅన్యోద్వృత్తం దశోత్తరశతంకవి।
షష్ట్యంశ వర్ష భాగాన్స్వర్గజమాన। వ్యయస్తర।.

... ...

ఇదమఖిల రాజశేఖర
మధుకరఝుంకార గీతమాహాత్మ్యం.
శ్రీమద్బుక్క రాజేంద్రనృపతే
శాసన మచరైక పారిజాతస్య.
ఆత్రేయాణాం యాజుష। కోటికేవా

రాధ్యాచార్యస్సంగజో మాధమూర్తిః.
చక్రే సమ్యక్ సర్వశాస్త్రప్రవీణః
శ్లోకానేతాన్ మల్లనారాధ్యవర్యః.
త్వష్ట్రితచ్ఛాసనం స్వామిశాసనేననిర్మితం
శాసనాచార్యవర్యేణ నాగిదేవేనశిల్పినా.

శ్రీ వి రూ పా క్ష.

ఈ పై శాసనమున " ఆపస్తంబసూత్రుఁడును, భారద్వాజగోత్రుఁడును, యజుశ్శాఖాబ్రాహ్మణుఁడును, నాచనవంశాంబుధిచంద్రుఁడును, సకలాగమవేదియును, అష్టాదశపురాణాభిజ్ఞాతార్థవేదియును, అష్టభాషాకవిత్వ శ్రీయుతుఁడును, విశేషించి మహాకవియు సకలాగమవేదియునగు సోమయాఖ్యునకు సంగమభూపాలుని తృతీయపుత్రుఁడును విద్యానగరాధిపతియునగు బుక్కరాయలు పంపాతటంబు నందలి భాస్కరక్షేత్రంబు నందుండిన శ్రీవిరూపాక్షస్వామి సన్నిధిని శాలివాహనశకము ౧౨౬౬ తారణ సంవత్సర చైత్ర శుద్ధ నాఁడు పినాకనీతటమునందలి బుక్కరాయ పురమను నామాంతరముగల పంచాశలదిన్నయను గ్రామము సగ్రహారముగా దానముచేసి ధారపోసెననియు, అంతట నమ్మహాకవి యమ్మహారాజును చిరంజీవియగునటుల నాశీర్వదించె" ననియుఁ జెప్పఁబడినది.

వం. సుబ్బారావుగారు తమకొక (కన్నడలిపి) శాసనము దొరికినటులును దాన,

అలంకృతశకస్యాబ్దే రసభునయనేందుభిః

అని యున్నటులును బ్రకటించినారు. దానివలన నీశా
సనము శాలివాహనశకము ౧౨౧౬ పుట్టినదని యెన్నఁదగి
యున్నది. వం. సుబ్బారావుగారు ' ఈవిషయమునకు సంది
యముచెంది వీరభద్రరావుగారి శాసనమునకుమూలముచూ
డఁగా దాన " రసాభ్రనయనేందుభిః " అని యున్నదఁట.
దానింబట్టి శాలివాహనశకము ౧౨౦౬ అనఁగా ౧౨౮౪
క్రీస్తుశకమున నాశాసనము పుట్టినదని తేలుచున్నది.

వం. సుబ్బారావుగారీ విషయము ప్రకటించినతరువాతఁ
జిలుకూరి వీరభద్రరావుగారు ' ఆంధ్రులచరిత్రమున మూఁ
డవభాగము బ్రకటించి యున్నారు. దానఁగలః—

"గ్రంథాలయ సర్వస్వము యొక్క పత్రికసంచికలో నెల్లూరుపత్రి
కవకంటె నాచన సోముఁడు పూర్వుఁడని నామిత్రులగు వంగూరు
సుబ్బారావుగారు ప్రయత్నించిరిగాని వారి ప్రయాసమంతయును
వ్యర్థము హరిహర వేమారెడ్డి ౧౩౨౮ మొదలుకొని ౧౩౫౧ వఱ
కుఁ బరిపాలనము చేసినవాఁడు. తదాస్థానకవియె శంభుదాసునా
మాంతరముకల యెఱ్ఱాప్రగడ బుక్కరాయలు ౧౩౩౬ మొదలుకొని
౧౩౭౭ వఱకును నున్నవాఁడు గావునను ౧౩౪౪-౪౫ లో నాచన
సోముఁడు బుక్కరాయల వలన గ్రామములను దానముపొందిన
వాఁడు గావునను వారలిరువురును సమకాలికులని విస్పష్టమగుచుం
డఁగాసోముఁడు శంభుదాసునికంటెఁబూర్వుఁడని వాదింపఁదివురుట
నేలపడిచి సాముచేయుట వంటిది."

ఈగ్రంథముచేఁ బై వం. సు. గారియూహ ఖండితమగు

చున్నది. టేకుమళ్ళ అచ్యుతరావుగారు, ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక, సంపుటము ౫-సంచి ౧౦-౧౧-౧౨ లో:—

> ఇట్లుండ నిటీవల మ॥ రా॥ రా॥ శ్రీ వంగూరి సుబ్బారావు పంతులుగారు నాచన సోమనాథునిఁగూర్చి మఱియొక శాసనము వెలిపుచ్చిరి. ఈశాసనమునకును వీరభద్రరావుగారి శాసనమునకు నించుక భేదమున్నదనియును ఈశాసనమందు "దసాభ్రనయనేందుభిః" యనుపాఠము కానవచ్చుచున్నదనియు వారు నుడివిరి. వారియభిప్రాయమును గుఱించి సువర్ణలేఖ తే 27-10-1914 ది సంచికను జూచిన సంపూర్ణముగాఁ దెలియును. వీరిపాఠమే నిజమైనచో నాచన సోమనాథకవి శా. శ. 1206 (క్రీ. శ. 1284 సం॥) నాఁటివాఁడగును. అనఁగా నెఱ్ఱాప్రెగడ కీయన సుమారేఁబది సంవత్సరములు వెనుకటివాఁడగును. ఈసిద్ధాంతమే స్థిరమైనయెడల బుక్కరాయలకును విద్యారణ్యులకును విద్యానిర్మాణమునకును జరిత్రకారులు నిర్ణయించిన కాలము తప్పగును. వీరందఱు సుమారేఁబది సంవత్సరములు వెనుకకుఁ బోవలసివచ్చును. సోమనాథకవియును వారిమార్గము నేయనుసరింపవలసియుండును. వేయేల విజయనగర రాజ్యోత్పత్తినిగుఱించి వ్రాసిన వ్రాఁతలన్నియుఁ బూర్తిగా మార్చుకొనవలసివచ్చును. కావున సుబ్బారావు పంతులుగారు ప్రకటించిన కాలనిర్ణయము తప్పని నిరసింపక పునర్విచారణీయమగు సంశయముగా భావింపవలసినదని నాయభిప్రాయము. సోమనాథకవియు విద్యారణ్యులవారును నెఱ్ఱాప్రెగడయుఁ గొంచెము హెచ్చుతగ్గుగా సమకాలికులనియే నాయభిప్రాయము

అని వ్రాసియున్నారు. బుక్కరాయని పై శాసనము పూర్తిగా నాలోచింపవలసియున్నది. కావున బుక్కరాయుని వంశము విచారింతము. ప్రాచీనలేఖమాలలోఁ బ్రకటింపఁబడిన కొన్నిశాసనములవలన వీరివంశమిట్లు తేర్పరింపనగును.-



ప్రాచీన లేఖమాలలో రెండవ హరిహరరాయల శాసనములు రెండుకలవు. ఒకటి, శా. శ. ౧౩౧౭ ధాత సం॥ మాఘ శు॥ పూర్ణిమనాఁడును రెండవది, శా. శ ౧౩౨౧ ప్రమాదిసంవత్సరమునను అనఁగా క్రీ. శ. ౧౩౯౫—౧౩౯౯ సంవత్సరములలోను క్రమముగాఁబుట్టినవి. రెండవ సంగముని శాసనమొకటు కలదు. ఆశాసనము శా. శ. ౧౨౬౮ దుర్ముఖ సంవత్సరములోఁ బుట్టినది. అనఁగా, ౧౩౪౬ క్రీస్తు శకము. పై శాసనములకును నిశాసనమునకును సంవత్సర

ములు సరిపోవుచున్నవి. ౧౩౫౬ వ క్రీస్తు సంవత్సరము దుర్ముఖ సంవత్సరముకాఁగా హరిహరుని రెండవశాసనము (౧౩౯౯ సంవత్సరమునది ప్రమాది సంవత్సరమునఁబుట్టెగాన) యీసంవత్సరముల లెక్క సరిపోవుచున్నది. అదియటుండె బుక్కరాయని ప్రక్కశాసనము 'రసాభ్రనయనేందుభిః' 'రసర్తు నయనేందుభిః' అను రెండు పాఠముల చొప్పున నైనను ధారణ సంవత్సరములోఁబుట్టినది. ఈరెంటికి నూఱు వది యేండ్లు తేడాకావున సంవత్సరముల లెక్క తేడారాదు. క్రీస్తుశకము ౧౨౭౪ సంవత్సరముకాని ౧౩౭౪ సంవత్సరముకాని ధారణ సంవత్సరము. ఆలెక్కప్రకారము, లెక్కించుచు వచ్చిన రెండవ హరిహరుని శాసనములలో నుదాహరింపఁబడిన సంవత్సరములు సరిపోవుచున్నవి. 'రసాభ్రనయనేందుభిః' అను పాఠము చొప్పున నీశాసనము క్రీ. శ. ౧౨౭౪ సంవత్సరములోఁ బుట్టినదగుటఁ బుక్కరాయలీకాలమునాఁటివాఁడనవలయును. ఈతనికొమరుకు రెండవ హరిరాయలు క్రీ. శ. ౧౩౯౫—౯౯ లో శాసనములిచ్చినాఁడు కావుననాతఁడాకాలము నాఁటనుండవలయు. వీరి యీశాసనముల వలన నూటఁబదునొకండేండ్ల విరామముకానఁబించుచున్నది. తండ్రికొమరులకును ౧౧౧ ఏఁడులు వ్యవధి యుండునా? మిగిలినవారి చరిత్రాంశముకూడ విరోధించును. ఇంతియకాక. మొదటి హరిహరరాయలు రాజ్యమునకు ౧౩౩౬—౩౭ లలో వచ్చినటులును ౧౩౫౫ లో మృతి

నొందినటులు గానుపించుచుండ నాతని రెండవతమ్ముఁడగు బుక్క భూపాలుఁడు ౧౨౭౮ లో శాసనము లిచ్చినాఁడనుట కేమిప్రమాణము? కావున 'రసర్తునయనేందుభిః' అను పాఠమే యూహింపఁదగియున్నది. కావున నీశాసనము శ్రీ. శ. ౧౩౭౮ లో వ్రాయఁబడినదనుటలో సందియము లేదు. 'రసాభ్రనయనేందుభిః' అనునెడ, 'అభ్ర' యను పదమం దెట్లు లిఖింపఁబడినదో విచారింపఁదగియున్నది.

సోమనాథ మహాకవి యగ్రహారము సంపాదించునాఁటికి మహా విద్వాంసుఁడై యున్నాఁడు. ఆవిషయమీ శాసనము నందలి

> .... సకలాగమవేదినే
> అష్టాదశపురాణాగమశాస్త్రవేదినే
> సప్తభాషాకవిత్వశ్రీ శ్రీవాణీజితసంపదే

అనుగ్రహముచే నెఱుఁగఁబడియెడిని. ఇట్టి విద్వత్తయు అష్ట భాషల నేర్చి యుండు తామకవితా సంస్కారమును నొందుటకుఁ జాల వయస్సుండవలయునుగాన నాఁటికాతఁడు పరిపూర్ణ యౌవనముఁగాని చరమవయస్సుఁగాని యుండవలయును. ఆతఁడు గ్రంథముల నొనరించినటులా శాసనములోఁ గానరాదు. అయినను

> సప్తభాషాకవిత్వశ్రీ శ్రీవాణీజితసంపదే

అనియుండుటవలనఁ గొన్నియుత్తమగ్రంథముల రచించినాఁడనుట స్పష్టము. ఉత్తరహరివంశము నాఁటికొనరింపఁబడియెనా? యనునది యాలోచింపవలసియున్నది. ఆతఁడు

వసంత విలాసము రచించెనని వ్రాయుటయున్నది. అప్పకవీయమున మూఁడవ యాశ్వాసమున, వసంతవిలాసములోనిదని

క. అత్తఱి విటనాగరికులు । చిత్తమున వసంతకేళి చిగురొత్తంగా
మొత్తములు గట్టితెచ్చిరి । ముత్తెపు ఝల్లరులతోడి బొట్టకొమ్మల్

అనుపద్యము దాహరింపఁ బడినది. ఈపద్యమునైజయంతీ విలాసము లోనిదని (౮౦౧ పుట. చూ) శబ్దరత్నాకరము. కాని యీపద్యము నైజయంతీ విలాసములోఁ గానరాదు. ఇట్టిపద్యమే యెఱ్ఱాప్రెగ్గడ హరివంశములోఁ గాననగు చున్నది-

క. అచ్చరలును సర్వజ్ఞుని । యిచ్చ యెఱిఁగి కదిసి భక్తి నొసఁగంగ రయం
బ్రోచ్చలితగంధసలిలస । ముచ్చయములు ముంచిరాటముఖమున నెమ్మిన్

ఉత్త. భా. ఆ ౭—౮౯

సోమన యెఱ్ఱనల పద్యము లొండొండఁ బోలుచున్నవి. పై పద్యము సోమునిదే యనుకొందును. కాని యీవసంతవిలాస మెచటను గాన వచ్చుట లేదు. అప్పకవీయమున నాయాశ్వాసముననే యాదిపురాణములోనిదని

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసమ
న్నికటానేకనవప్రదేశముల దైతేయేంద్ర కన్యాప్సరో
నికురుంబంబులఁ బారిజాతకుసుమానీకంబుపైఁ జల్లఁ బ
ర్వకబాణంబుల కెల్లనెల్లయగు సౌభాగ్యంబు లోనాడఁగన్.

అనుపద్యముదాహరింపఁడినది. ఈ పద్యమే 'సౌభాగ్యంబులోనాడఁగన్' అని యుత్తరహరివంశమునఁ బంచమాశ్వాసమునఁ గలదు. హరివంశమునకు, ఆదిపురాణమను పేరున్నదో లేకయది వేఱుగ్రంథమో యెఱుఁగఁదగియున్నది.

పాఠభేదములు పెక్కులు కానుపించుటచేసి యిటులు మాఱి యుండవచ్చును. లేక గ్రంథములు వేఱువేఱయినను నొక గ్రంథములోఁ జెప్పికొన్న పద్యములు కొండొక గ్రంథములో ననువదించుట తిక్కనాదులలోఁగాన నగుచున్నది. కావున నీపద్యమును నట్లయినదని తలఁపవచ్చును. దీనివలన సోమనాథుఁడు వసంతవిలాసమునకు నాదిపురాణమునకుఁ గూడఁ గర్తయగుచున్నాఁడు. వానిసంగతి భవిష్యత్కాలమునఁ గాని యేఱుపఱపరాదు. సర్వలక్షణసారసంగ్రహమున 'సోముని వసంతవిలాసమునుండి' క. అంచెదవ్రుగాక ...అను పద్యము, ౧౯—౪౭ పుటలందును, క॥ అత్తతవిటనాగరికలు...అనుపద్యము ౧౪౮ పుటయందును గొలఁది మాఱుపులతో నుదాహరింపఁబడినవి.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సేకరించి కూర్చిన ప్రబంధరత్నావళిలో వసంతవిలాసములోనిదని యీక్రిందిపద్యముదాహరింపఁబడినది.

శా. ప్రాలేయప్రతిసీరసేనఁబలుపెం పై వసంతంబిలన్
గాలిన్ స్మేరలతాంతకోరకోత్కరపరాగప్రౌఢికోపాగ్నిఁ గు
హాలాహాసవిహారహారమహిళా హుంకారరోషాగ్రసైః
హేలాపల్లవహేతిఖండితమహా హేమంతసామంతసైః.

గొన్ని ప్రకరణములలో నుత్తర హరివంశమునందు కొన్ని స్వల్పస్ఖాలిత్యములు గలవు. దానఁజేసి యీతఁడీ గ్రంథమును బాల్యమున విరచించి యుండవచ్చునని కొందురు. ఉత్కృష్టకవి కవిత్వము బాల్యమునందునను నాఱి తేరినది

గా నుండనగును. రాఁగల కవితాపరిపాకత నదిసూచింపఁ జాలియుండును. ఈవిషయము కాళిదాసుని ఋతుసంహారము నందును, దిక్కన నిర్వచనోత్తర రామాయణమునందును దక్కఁగాఁగాననగును. ఈవిషయమును గూర్చి యరవింద ఘోషుఁడు కర్మయోగియను తనపత్రికయందు వ్రాసినాఁడు. కావున సోమనాథకవి యగ్రహారమును బ్రతిగ్రహించుటకు మున్నే యుత్తర హరివంశమును విరచించి యుండవ గునని యూహింపనగును. ౧౩౪౪—౧౩౪౫ సంవత్సరములకు మున్నే యుత్తర హరివంశము విరచింపఁబడియెననితోఁచెడిని.

ఎఱ్ఱాప్రెగడ హరివంశము.

వేమ భూపాలుఁడు, క్రీ. శ. ౧౩౨౪ మొదలుకొని ౧౩౫౦ దాఁకఁ బరిపాలించిన వాఁడు కావునఁ దత్కృతియగు నీతఁడును దత్సమకాలికుఁడు. వేముఁడు తనను సవినయంబుగా సర్పించి యిట్లనినాఁడఁట.

శా. నాతమ్ముండు ఘనుండు మల్లరఘునాథుండు న్నిన్నాతత
శ్రీతోడన్ సముపేతుఁజేసి యొలమిం జేపట్టి మాకిచ్చుటల్
జేతోమోదమెలర్ప రామకథ మున్ జెప్పించి యత్యుత్తమ
ఖ్యాతింబొందితి నింకనుండనియనేఁ గా వ్యామృతాస్వాదనన్.

పూర్వ. భా. ౧. ఆ.

కావున హరివంశరచనకు వెనుక రామాయణము విరచింపఁబడినది. నృసింహపురాణమునందు:—

ఉ. ఉన్నత సంస్కృతాది చతుర్థోక్తపదంబులఁ గావ్యకర్తవై
యొన్నికమైఁ బ్రబంధపరమేశుఁడనంగ నరణ్యపర్వశే

పోన్నయ మంత్రిభాస్కరసుజనోత్సవ మొప్పఁగ నిర్వహించి తా
నన్నయభట్ట తిక్కకవి నాథులకెక్కిన భక్తి చెంపునన్.

౧. ఆ. ౧౭.

అని మాత్రముండుటచే నృసింహపురాణముకన్న మున్నే యరణ్యపర్వశేషము విరచింపఁబడియెనని తెలియనగును. పై రెండు గ్రంథములకుఁ గ్రింది రెండు గ్రంథములకుఁ బౌర్వాపర్యము తేలవలయును. చిలుకూరి వీరభద్రరావుగారు,

ఈమహాకవి తొలుత రామాయణమును పిమ్మట హరివంశమును రచియించి ప్రోలయ వేమారెడ్డి కంకితమును గావించెను. అనంతరము భారతారణ్య పర్వశేషమును రచియించి ప్రబంధ పరమేశ్వరుఁడన్న బిరుదమును బడసెను

అని చెప్పి దీని కుపోద్బలకముగా నృసింహపురాణము నందలి, ‘ ఉ॥ ఉన్నత సంస్కృతాది ’ యను పద్యము నుదాహరించిరి. ఇందలి మొదటిపాదమున రామాయణము ను సర్థము క్లిష్టముగా గోచరించుచున్నది. కాని హరివంశమునురచియించినట్లు తేలదు. కావునఁ దొలుత రామాయణమును నరణ్యపర్వశేషమును లేక యరణ్యపర్వశేషమును రామాయణమును బదంపడి నృసింహపురాణమును దరువాత హరివంశమును రచియించినాఁడని తెలియఁదగియున్నది. శా. ‘ నాతిమ్మ్యుంమ’... అనుపద్యమున నృసింహపురాణము అరణ్యపర్వశేషముల ప్రసంగము లేల లేవని శంకింపవగుఁగాని కవి కిచ్చవచ్చినఁ జెప్పికొనును. లేదేని మానును. ఇంతియకాక యీరెండు గ్రంథములు వేమునకు

సంబంధించినవి కావు; కాన వాని యందును గానలేదు.

చదలవాడ మల్లయ్య:—

సీ. ప్రతిభతో నారణ్య పర్వశేషము చెప్పెఁ
గవులకుఁ జెవులపండువులు గాఁగ
వల్మీకభవువచో వైఖరి రామాయ
ణంబు నాంధ్రప్రబంధంబుఁ జేసె
నారసింహుని పురాణము నర్చి హరిమెచ్చి
సన్ను నెన్నఁడు చూచినాఁడవనఁగ
ప్రౌఢిమై హరివంశ భాగముల్ రెండును
రచియించె సభలందుఁ బ్రాజ్ఞులెన్న
ఆ. దురితహరుఁ బ్రబంధ పరమేశ్వరుని శివ
ల్వాసనిలయు నాదు వంశకర్త
ధన్యమూర్తి శంభుదాసు నెఱ్ఱాప్రెగ్గ
డను నుతింప బ్రహ్మకును వశంబె.

అని చెప్పుటచేఁ గొందఱు ఎఱ్ఱాప్రెగ్గడ రచించిన గ్రంథముల పౌర్వాపర్యమును పై పద్యములోని రీతిగాఁ దలంచుచున్నారు. పై నా యూహయు దీనితో నైక్యమగుచున్నది. కాని పద్యక్రమముననుసరించి కాలక్రమమును ననుసంధించుట లెస్సగాదు. ఇంకను నీవిషయము యోజింపవలసియున్నది.

పై యూహనుబట్టి యెఱ్ఱాప్రెగ్గడ తుట్టతుదకు అనఁగా పై మూఁడు గ్రంథములు విరచించినతరువాత హరివంశమును రచించియుండును. వేమారెడ్డిని వర్ణించిన పద్యముల వలన నాతఁడును బరిపూర్ణవయస్కుఁడని గ్రహింపవలనగునుగాన నాతని పరిపాలనా చరమవేళయందు అనగా క్రీ. శ. ౧౩౪౦

౧౩౫౦ సంవత్సరముల నడుమ విరచితమని యూహింతును.

పై నూహించిన యూహలవలన నాచన సోముని యుత్తర హరివంశమును జూచియే యెఱ్ఱాప్రెగడ హరివంశమును రచించి యుండును. ఈవిషయము నింకను రాద్ధాంతము చేయఁదగు ప్రమాణములు దొరకమి విరమించుచున్నాఁడను. నాచనసోముని యుత్తర హరివంశమును నెఱ్ఱాప్రెగడ హరివంశము నొకేతూఁకి గ్రమక్రమముగాఁ జదువుచుఁ బోవఁగా సోమననే యెఱ్ఱన యనుకరించినటులు నాకుఁదోఁచినది. విద్యాస్నాతకులు సత్యమునకు నిశ్చయకులగుదురు గాక. అముద్రిత గ్రంధ చింతామణి యందలి చాటుపద్యములలో

ఉ. నాచనసోముఁడె..............................పై
శాచకులోద్భవుండయిన జక్కుల యెల్లయ రాచ వెంగనిన్
గాచిన వీరితెల్గుల..........నన్నయ భట్టు.........
రాచకవిత్వబాధ పడరాదు పరానుకరింపు దైవమా!

అని యీతప్పపద్యమొకటి కలదు. దీననేమేని యుపయుక్తమగు చరిత్రాంశముండెనేని విజ్ఞులు ఖ్యాటింతురుగాక!

సోమనాథుఁడునియోగిబ్రాహ్మణుఁడు.

ఆంధ్రరాష్ట్రమునకు, ఆంధ్రవాఙ్మయమునకును మహోపకారము చేకూర్చిన నియోగి బ్రాహ్మణ వంశములో నీతఁడు పుట్టువుచెందినటులు, ఆ యాయికవులవలనఁ దెలియుచున్నది. కొందఱీతని వైదికుఁడనఁ జూచుచున్నా

రుకాని.

"నాచిరాజానిసోము" అనిజగ్గకవియు

"నాచిరాజానిసోము" అని పినవీరనయు

"నాచిరాజా, సోము" అని కూ. తిమ్మకవియు

చ. ..."నాచిరాజాసో, మన...మత్కులచంద్రుల"

అని కోవెల గోపరాజును

కొండాడిన కతమున నీతఁడు నియోగియనియే వ్యక్తమగుచున్నది.

నాచిరాజను నతఁడు అమరకోశమునకుఁ గర్ణాటక భాషలో గొప్ప వ్యాఖ్యానమును రచించినటులు తెలియనగుచున్నది. ఆతఁడు ౧౩౦౦ క్రీస్తుశకమునాఁటివాఁడు. ఆతఁడే సోమనాథునితండ్రి యేమో పరిశీలింపవలసియున్నది. ఆతఁడు (౧) జైనుఁడనియుఁ గాన నగుచున్నది. అంతమాత్రమున నతఁడితనికిఁ దండ్రిగాఁడనుకొనరాదు. ఆకాలమున నిచ్ఛవచ్చినటులు మతములు స్వీకరించుట యాచారముగా నున్నటులు పోలుపనవ్యడినిగావున నిది విరోధింపదు. కర్ణాటకభాషాభిజ్ఞుల సాహాయ్యమున నిది పరిశీలింపఁదగియున్నది.

(1) See. Kanarese literature. P. 84. The heritage of India series.

వైరివర్గంబులయ్యు సహవాసమునపుడు
సూచిమునిశిష్యకాంతయుఁ జోద్యమంది.

ఆదిపర్వము.

సీ. వాచంయమోత్సంగ నవ్యలసారంగ
ముఖవదాలస్ఫూలు యూపశతము
పార్శ్వంశబంధుర బహుగంధసాన్ద్రయై
మాగ్నిహోత్రము హవ్యగ్రాశ్రయంబు
సుశ్రావ్యసప్రయాయజ్ఞసామసాహిత్యం
బై యమయోటజాజిరంబు
సంయమపవిత్రపవిత్ర పవనోజ్జ్వలశ్రేత
సామర్థ్యశక్తి శ్రేయాంశికంబు
తే. సంతతప్రహ్యాదస్వసహ్యసాంశికంబు
పరమయోగిని రాక్షసిపాశికంబు
హస్తిహస్తిపహ్యాసహ్యాంచాసనంబు
కాకాసనంబు చూడ్కి నెదుర

౨-౧౦౮

సీ. పవనవేగప్రకీర్ణ పాటలాగంబులు
జడియుసంకేశగంధముల సామజములు
ఫూజార్థనియమిత పుష్పమాలికలపై
మధుకరంబులఁ జేరుపు మర్కటములు
అవభృథస్నానపర్యంత నిర్మలతనై
కాసారములఁ గాచు కాసరములు
నిజనికటభాగసంచారసీమలఁ
జేరకకాపలికాయుండు సూకరములు.
ఆ. కలిగికంఠీరవకి కన్యలపంచముపై
చెలువుమిగిలెఁ బూర్ణ కలశవిగళ
దాలవాలవారివారి తన్మునిదార
కాశ్రమంబుబదరికాశ్రమంబు.

ఉ.హరి. ౨-౧౦౯

ఈ పద్యము లాశ్రమవర్ణనపరములు. పై పద్యమునం దున్న భావగాంభీర్యముక్రిందిపద్యమున లేదు. మొదటి పద్యమునసే పాదమునకాపాదము తీరిచిలేదు. నన్నపార్యుఁడు పద్యమును బదములతో సొగసుగాఁదీర్చఁ బ్రయత్నింపలేదు. భావమునకై పదములఁగొనితెచ్చి భావమెట్లోఁగునో పదముల నారీతిఁబంపినాఁడు. సోముఁడు.

శ్రవణసుఖంబుగా సామగానంబులు సదివెడు శుకముల సదువు
దగిలి కపులకివినుచుండు కరులు.

భావమువెంటఁ బదములెటులు పరువిడినవో! సోముని పద్యములో చెక్కినటులెచటికచటికి విడిగి పేఁకలాడుచున్నవి. పదములు భావమునకై వెదుకులాడుచున్నవి. మొదటిపద్యమున.

కరికరటస్థితులచ్ఛాయఁ దచ్చీకరాంబుకణముల చల్లనిగాడ్పున
పడి వానిఁజెంది సుఖంబున్న సింహములు.

అని యుక్తిసహాముగా వర్ణింపఁబడియుండఁగా సోమన

హాస్తిస్థితివ్యాసవ్యాపంచాననంబు

అని వ్రాసినాఁడు. నన్నపార్యుని పద్యముఁజూచియే సోముఁడీ బదరికాశ్రమవర్ణన మొనరించియుండును. మొదటిపద్యము హేతువులచేఁ జెలఁగుచుండఁగా మిగులు పద్యముల నట్టివేవియులేవు. ఆయాశ్రమంబుననుండు వృక్షములు గాలితాఁకుడుచేఁ బడిపోవుచుండఁగా వానికొనల నేనుఁగులు జడియకుండఁగఁ బట్టుకొనుచున్నవఁట. ఆ యే

నుఁగుఁ లెప్పుడును వానివదలఁగూడదు. వదలువానిచట పర్ణశాలలన్నియు భగ్నములై పోవును. ఇట్టి వాత్యాహతిలోఁ జెట్టులే విశీర్ణములగుచున్నవని కవి యూహించుచుండఁగా నిఁకఁ బర్ణశాలలాఁగునా? "మహాగజాః పలాయన్తే మశకానాం తు కా కథా" యనికదా!

ఈశ్వరునిఁ బూజింపఁ దెచ్చికొని జాగరూకతతోఁ గ్రుచ్చిన పూలమాలికలపై వ్రాలు తుమ్మెదలఁ గ్రోఁతులు పోఁద్రోలుచున్నవఁట. పెంపుడుక్రోఁతులకంటె నీక్రోఁతులే బదరికాశ్రమమునఁ బర్ణశాలలోఁ దిరుగులాడుచున్నయవి. తన్నతమ మునిశక్తిచేఁ నీయాశ్రమమున శాశ్వతికవిరోధములుకల జంతువులాంతొండ స్నిగ్ధములై యున్నవని వ్రాసినాఁడు. ఈతఁడిట్టి హేతువును వక్కాణించినాఁడుకాఁడు. క్రోఁతులకేమిఁబట్టె మధుకరముల నావలికిఁద్రోల నుప్పినాదేమో! ఇది యిటుండఁ బూజార్థనియమితపుష్పమాలికలపైఁ దుమ్మెదలు మూఁగుట స్వాభావికమయినను ఈశ్వరునిఁ బూజించు పూవులయందు మధుకరములు మూఁగుట వానినిఁ గ్రోఁతులు పోఁద్రోలుట అనియనుట యనౌచిత్యముగానున్నది. ఈవిషయము సన్నెచోడుఁడెటులు వ్రాసెనో చూతుము.

సీ. కొనలావులించి వాసనలు గ్రోలఁబసిగొని
తేఁటిగము తేఁగు లింపడరంగ
నెఱసున్నగొనివేచి సుడిరాయు తెమ్మరలచేఁ
బాపముపుష్పాదిపాలి సోవకుండఁ

దరణీకూటమున మేరుకలిపద్మిని మేన
మొలతెంచు మధుమాస మొలుకకుండ
మేల్కాని గోమిని మెలఁగి మైమురిసిన
బోదిగొన్నయకరువు సెపటకుండఁ
గీ. తెలిసిజక్కనల్లంగొంటిఁ గలయుఁదారు
కలకలంబున రేకులు గిపలకుండ
మున్నకొనినచ్చి గణికాస మూహితోడ
గిరిజపూజించెఁబసిఁడి తామరలవరదు.

కుమా-౩-౩౪౧

ఇంతియకాక దున్నపోతులు, కాదు, అడవియెనుములు అవబృధస్నానపర్యంత నిర్మలతకై కాసారములఁ గాపాడు చున్నవఁట. అటుపిమ్మటనవి యన్నియుఁ గాసారమునంత యుఁ దామై యవబృధస్నానమొనర్చి పాడుచేయుఁగాఁబోలు ఇటమీఁదఁ బందులువచ్చుచున్నవి. తిమతమ పర్ణశాలల దొడ్లలోఁ బెఱుఁగు నెవ్వరిపై రులోఁ జొరక కాఁపు కాయు చుండెనఁట. ఇవన్నియుఁ గన్నులపండువై చెలువు మిగిలె నఁట. కవి మనకు బదరికాశ్రమమును మిషచే నెట్టిఘోరసం దర్శనముచేయించినాఁడు! ఇంతియకాక మూఁడుసీసములు, కొండవీఁటిచేఁదాఁకిను నంతటియొక వచనముచేతను బదరి కాశ్రమమును వర్ణించి కవి తృప్తిపడినాఁడు. తిక్కన విరాట పర్వమున సంస్కృతకవి సంప్రదాయానుసారముగా.

"చని వివేకరహితు హృదయంబునుంబోలెఁ దమోదూషితంబు ను విదగ్ధవనితాప్రేమంబునుంబోలె దుర్నిరూపంబును, ఘోరాటవీ భాగంబునుంబోలె నిర్మనుష్యంబును—"

విరా-౨-౩౨౪

అని యొకవచనము వ్రాయఁగా నీతఁడును దానిననుస
రించి చాలవచనములు వ్రాసినాఁడు. వానిలోనొక వచన
మును నీయాశ్రమము పంచికొన్నది. చూడుఁడు.

వ. మఱియుం బదాశ్రమంబు వలాహకంబునుంబోలెఁ గటకా
స్వపంక్తి కుంజరంబునుంబోలెఁ గుంభఘోణామంత్రి పంగస్థలంబునుం
బోలె కైలాసశిఖరమ్యంబై యింద్రప్రపంచంబునుంబోలె నైరావతరుచి
రంబై తరుణీముఖంబునుంబోలెఁ దిలకవిరాజితంబై పరమయోగి హృద
యంబునుంబోలె మోక్షనిలయంబై పారావారంబునుం బోలె నమృ
తోత్పాదన స్థానంబై మహాభారతంబునుంబోలె శల్యపర్వసనాథం
బై గగనంబునుంబోలె ఋక్షగణసంకీర్ణంబై కర్ణపథంబునుంబోలె
శల్యార్థస్థలంబై వేదోక్తితేజంబగుచు [illegible] పరిపాలింపబడుట
కుంబగి [illegible] ప్రవర్తన స్థానంబై [illegible] పుండరీకంబనుటకుం
బగి రాజహంసయనిధానంబై రామమనోహరంబనుటకుంబగి వైదేహీ
కృత [illegible] స్థానంబై పరిపుత్రవాజసికిరంబనుటకుంబగి సంతతాహ
వనీయమానమహిమంబై గంగాద్వనివాసంబనుటకుంబగి విష్ణుపదావన
మూలంబై [illegible] నొక్క [illegible] బంపంబున [illegible] సంశ్రయం
బయ్యును సజ్జనవాసస్థితిం [illegible] పుణ్యజనేశ్వరనివాసం బ
య్యును యమనియమ [illegible] కంబై సమిద్వ్యాప్తధురీణసం
కులంబయ్యును సత్కర్మాభ్యాతిశయంబై యొప్పు నప్పుండరీకాక్షుండు
తదాశ్రమంబున హృదయంబు ప్రియంబునం బొనంగొన సాయంతన
సమయంబున ౩-౧౧౦

ఈవచనములు బాణుఁడు మొదలయినవారిఁజూచి నేరిచి
రచింపఁబడినవి. ఇట్టి వచనములు భావపుష్టి లేక శిరోవేద
నాజనకములగుఁగాని కవితాకళ కెంతమాత్ర ముపయోగప
డవు. ఆశ్రమములవర్ణించు ప్రతికవియు నీరీతినే వర్ణించు
చున్నాఁడు.

పైనున్నపార్యుని పద్యమును గొంతకృత్రిమముగానున్నది. ఆపద్యమునకు రెండుహేతువులు కలవు. మునిశక్తివలననటులుండుటయొండు. గానము, గాఢస్నానాస, నెవ్వరియన్నము తినుట యనునవియొండు. మునిశక్తియొక్కటియగాన నది తొలిహేతువు. మిగిలినవి రెండవహేతువు. ప్రకృతిసిద్ధము కాఁదగు నీరెండవ హేతువుకంటెఁ బ్రథమహేతువునకే కవి యాధిక్యము తెచ్చిపెట్టినాఁడు. ఏలన ఆశ్రమవ్యాసమువలన నాయాశ్రమపతి కాధిక్యము గూరుపవలయుఁగదా. దాన మునిశక్తికే గౌరవముకూరుపవలసిన గౌరవము కవికిఁగావలసివచ్చినది. దీనికి మాతృకలనందగిన యీక్రింది శ్లోకములఁ జూడుఁడు.

రవేర్మయూఖైరభితాపితో భృశం
విదహ్యమానః పథి తప్తపాంసుభిః.
అవాఙ్ముఖో జిహ్మగతిః శ్వసన్ ముహుః
ఫణీ మయూరస్య తలే నిషీదతి. ౧౩
తృషా మహత్యా హతవిక్రమోద్యమః
శ్వసన్ ముహుర్దూరవిదారితాననః.
న హన్త్యదూరేఽపి గజాన్ మృగేశ్వరో
విలోలజిహ్వశ్చలితాగ్రకేసరః. ౧౪
విశుష్కకంఠాహృత (సీ) శీకరాంభసో
గభస్తిభిర్భానుమతోఽనుతాపితాః.
ప్రవృద్ధతృష్ణోపహతా జలార్థినో
న దంతినః కేసరిణోఽపి బిభ్యతి. ౧౫
హుతాగ్నికల్పైః సవితుర్గభస్తిభిః
కలాపినః క్లాంతశరీరచేతసః.

న భోగినం ఘ్నన్తి సమీపవర్తినం
కలాపచక్రేషు నివేశితాననమ్. ౧౬

. . . . . .

వివస్వతా తీక్ష్ణతరాంశుమాలినా
సపఙ్కతోయాత్సరసోఽభితాపితః
ఉత్ప్లుత్య భేకస్తృషితస్య భోగినః
ఫణాతపత్రస్య తలే నిషీదతి. ౧౮

. . . . . .

రవిప్రభోద్భిన్నశిరోమణిప్రభో
విలోలజిహ్వాద్వయలీఢమారుతః
విషాగ్నిసూర్యాతపతాపితః ఫణీ
న హన్తి మణ్డూకకులం తృషాకులః. ౨౦

ఋతుసంహారము—౧—

ఈ భావములు కొంచెముగా స్వభావము నతిక్రమించు చున్నను బ్రకృతిగాఁ గూడ నుండవచ్చునని యొప్పింపఁగల శిల్పము వీనియందున్నది.

ఒక మంచివస్తువును గాని లేక తనకించిన యేవస్తువునైనఁగాని చూచినపుడు దాని ననుకరించుటయో దాని కెక్కుడుగాఁ గూరుపనెంచుటయో మనుష్యునకు స్వాభావికము. ఆదికవులను దరువాతి కవులందఱనుకరించుచునే యుందురు. 'కవికులగురువ'గు కాళిదాసుఁడాదికవియగు వాల్మీకిని వ్యాసునిఁ బరిపూర్ణముగా ననుకరించినాఁడు. అనుకరించుటయే కాదు. వారి శ్లోకవాదములనే మాఁటికొన్నాఁడు. ఏవ నేమి? కూరుపునేరుపుచేఁ గ్రొత్తశ్లోకము లేయయినవి కాని ప్రాఁబడలేదు. ఒకే వర్ణన ననుకరించు వర్ణనలటులుండవల

యుఁగాని యనుకార్యమునకు సరిగానో కొలఁదిగానో యుండరాదు. సరిగానుండిన భావచౌర్యమందురు. కొలఁదిగానుండుచో నశక్తి తేటపడఁగలదు. కావున ననుకరణముల ననుకార్యములకంటె నధికరసము చిప్పిలు నటులు వ్రాయవలయును. నన్నయతిక్కనల ననుకరించినవారు చాలమంది కలరుగాని యాదికవుల తరువాతి వారెవరును ననుకార్యములతోఁ దులతూఁగునటులు వ్రాసినారుకారు. కావున నే యాదికవుల భువనోపజీవ్యులఁగా విమర్శకులు తలంచినారు. కవికంఠాభరణము నందు క్షేమేంద్రుఁడు వ్యాసభగవానుని భువనోపజీవ్యుఁడుగా వక్కాణించినాఁడు.

శ్లో. ఇదంకవివరైస్సర్వైరాఖ్యాన ముపజీవ్యతే
ఉదయంప్రేప్సుభిర్భృత్యైరభిజాత ఇవేశ్వరః. (ద్వితీయః సంధిః)

అనుకరించుట చాలఁ బ్రాచీనకాలమునుండి వచ్చుచున్నది. వేదవాఙ్మయమునందే పెక్కులు చూపట్టుచున్నవి. క్రమముగా శ్రుత్యర్థమునే భాషాగ్రంథములలో ననువదించినారు. చూడుఁడు.

యదేతన్మండలం తపతి తన్మహదుక్థంతా ఋచః స ఋచాంలోకోఽథ యదేతదర్చిర్దీప్యతే తన్మహావ్రతం తాని సామాని స సామ్నాంలోకోఽథయ ఏషఏతస్మిన్ మండలేపురుషః సోఽగ్ని స్తాని యజూంషి స యజుషాం లోకః సైషా త్రయ్యేవ విద్యా తపతి.

శ్లో. ఏతద్యన్మండలంఖే తపతి దినకృతస్తా ఋచోఽర్చీంషి యాని
ద్యోతన్తే తాని సామాన్యయమపి పురుషోమండలేఽణుర్యజూంషి
ఏవం యం వేద వేదత్రితయమయమయం వేద వేదీ సమగ్రో
వర్గః స్వర్గాపవర్గప్రకృతి రవికృతిః సోఽస్తు సూర్యః శ్రియే వః
సూర్యశతకమ్

ప్రబోధ చంద్రోదయ నాటకమున నుపనిషత్తులే శ్లోక రూపమును దాలిచినవి. క్షేమేంద్రుఁడు వ్యాసుని భువనో పజీవ్యునిగాఁ దలఁచి నటులు కావ్యమీమాంసయందు రాజశేఖరకవిరాజు వేదము సకలోపజీవియని

శ్లో॥ నమోస్తు ప్రస్య శ్రీరయే ... దుహా ... ...
బుధయాశ్రా స్త్రీకారంత్స్న కసయశ్చ యాగాస్మి.

ఇటులు చెప్పినాఁడు.

భువనోపజీవ్యుఁడని వ్యాసునిఁ జెప్పుటకుఁ గారణముగా క్షేమేంద్రుఁడొక శ్లోకము చెప్పుట చూచికొందము.

క. ఆమూఁడు పద్యములు
నామాన్యుఁడు నుడువు ... ... పికొని ...
... ముంచిన ... సు
... మొ ... యిన ... ంటి ... ... ంద్రుల్

అటయప్పకవి చెప్పినటుల ... పాఠ్యాసు భువనోపజీవ్యు నిగాఁ బిలుచుచున్నారు. ...కవులుమూర్పురు పుట్టిరి. చాలమంది యీయనుకరణము ... చి భావచౌర్యముగ యను చున్నారుగాని క్షేమేంద్రుఁడు ... కవికంఠాభరణమందు తాను అమరుకుని అనుకరించినటులుదాహరించికొనినాఁడు

కాంచుఁడు:—

యథా అమరుకస్య:—

గంతవ్యం యదినామనిశ్చిత మహో గంతాసి కేయం త్వరా
ద్విత్రాణ్యేవ దినాని తిష్ఠతు భవాన్ పశ్యామి యావన్ముఖమ్
సంసారే ఘటికాప్రణాలవిగళద్వారాసమే జీవితే
కోజానాతి పునస్త్వయా సహ మమ స్యాద్వా న వా సంగమః.

యథామము:—

హంహో స్నిగ్ధ సఖే వివేక! బహుభిః ప్రాప్తోఽసి పుణ్యైర్మయా
గంతవ్యం కతిచిద్దినాని భవతా నాస్మత్సకాశాత్క్వచిత్
త్వత్సంగేన కరోమి జన్మమరణోచ్ఛేదం గృహీతత్వరః
కోజానాతి పునస్త్వయా సహమమ స్యాద్వా న వా సంగమః.

ఇట్లుదాహరించికొనుటచే నితఁడనుకరణము నెంతయాదరించువాఁడో తెలియవగును (౧) కాని యనుకరణమంత మంచిదికాదు (౨) మన యానాచిరాజుని సోమనాథుఁడును నన్నయభట్టారకు ననుసరించినాఁడుకాని శైలీ సౌందర్య మాత్రబద్ధుఁడై నెఱవేఱ్పలేకపోయినాఁడు.

ప్రబంధానుకరణము.

పద్యముల ననుకరించినట్లులనే మనకవులలోఁ జాలమంది మధ్యకవులు, ఆధునికులును ప్రబంధమును సమగ్రముగా ననుకరించు నలవాటు పడినారు. ఇది సంస్కృత వాఙ్మయమునుండి జనించి యంటు జబ్బువలె వ్యాపించినది. నూనపుంగను నిది చాలఁ బ్రకృతియే యయియున్నది. ఇంతియకాక మనలో నొకఁడొక వాణిజ్యముగాని వ్యాపారముగాని చేయుచో నెల్లరును ఆవాణిజ్యము నావ్యాపారము నాచరించి వారు పాడయి, ఆవాణిజ్యవ్యాపారముల నాచరించిన మొదటి వానినిఁగూడఁ బాడొనరించి దేశమును బాడునకుఁ దెచ్చుచున్నారు, తెచ్చినారును.

---

౧ తాలుకట్టనమున, ౩౧, ౩౨, ౩౩, పుటలుచూ ౨ కావ్యమీమాంస-౧౨ అధ్యా -చూ

రఘువంశకుమారసంభవములఁ గాళిదాసువ్రాయఁ గాఁ జెక్కులొట్టివి పుట్టినవి. తరువాతఁ గొంతికాలమునకుఁ గొలఁది మాఱుపుతో భారవి కిరాతార్జునీయము వ్రాయఁగా మాఘుఁడు దానికంటె బిగువుగా శిశుపాలవధమును వ్రాసినాఁడు. దానికంటె లవణిమెుఱయు నటులు శ్రీహర్షుఁడు నైషధీయమును రచించినాఁడు. ఇటులొకే రీతిఁ గావ్యములఁ గొఱుకరాని కొఱుములనుగాఁజేసి నైచుట భాషకు సంతృప్తిస్థితినిఁగూరుచుటగాని మఱొంముకాదు. సంస్కృత వాఙ్మయమును మనము కన్నులారఁ జూచుచున్నారము. ఎటులనుండినదో యెఱిఁగినారము. ఇప్పటికిని బూర్వప్రబంధములనే యనుకరించు ననేకగ్రంథములు పుట్టుచున్నవి. ఇవి భాషకు నాశకములంగాక మఱింకేమగును. సంస్కృతవాఙ్మయము సర్వతోముఖవ్యాప్తము కావునఁ గావ్యగ్రంథములు కొన్నియిటులయినను, విజాతీయములగు గ్రంథములు వేనవేలుదయించినవి. నాటకములఁ దొలుదొలుత వీరశృంగారాది రసములలో భాసుఁడువ్రాసినాఁడు. ఆశృంగారరసమే మొనమొన్నటి వేఁకటాధ్వరివఱకుఁ బెచ్చుపెఱిఁగినది. వీరరసము వట్టు వేణీసంహారముతో సంతరించినది. కల్పన శూద్రకుని (౧) మృచ్ఛకటికముతోఁ దుదముట్టినది. తరువాతఁ గొంతకాలమునకు వేదాంతనాటకమగు ప్రబోధచంద్రోదయము వెడలినది. దానితరువాత నట్టినాటకములనే

---

౧ భాసుని "దరిద్రచారుదత్తము" దీనికి మాతృకగాఁగానఁబడుచున్నది.

కములు విద్యాపరిణయము, భర్తృహరినిర్వేదము, సంకల్ప సూర్యోదయము చైతన్య చంద్రోదయము జీవానందము లోనగునవి వెలువడినవి. కాని యొకఁడేని క్రొత్త త్రోవఁ ద్రొక్కు స్వాతంత్ర్యము కలవాఁడుదయము నొందలేదు. ఇటులు భాష రసము పీల్చఁగా మిగిలిన చెఱకు పిప్పియయి పోయినది.

ఈరీతినే తెలుఁగు కవులును, పోయిన పోకై కవితాకళ ను బాముసకుఁదెచ్చినారు. ఆదికవులలో నీవ్యాధి యంత గా వ్యాపింపలేదు కాని మధ్యకవులలోను, ఆధునికులలో ను నపదూఱు వ్యాపెంచినటులు వ్యాప్తమయినది. తెలుఁ గు ప్రబంధములలో నొక ప్రబంధమును జూచినఁ జాలును. కొండొక ప్రబంధమును జూడనక్కఱలేదు.

మధ్యకవులలోను ఆధునిక కవులలోను జాలమంది క వులు ప్రబంధములు వ్రాసినను అయిదాఱుగంటలలోఁ దె లుఁగు ప్రబంధముల నన్నింటిని దెలియవచ్చునని చెప్ప వీ లుగాఁ జేసినారు. ఈప్రబంధములకు సంస్కృత కావ్యములే మాతృకలు. వానిలో శిశుపాల వధమును నైషధీయము ను ముఖ్యములు. ఇవి యీకాలమున మహాకావ్యములని మాఱుమ్రోఁగినవి. అందఱు వానినిఁబఠించుచుండిరి. లాక్ష ణికులందఱు పఠనపాఠనములలో నాదరించుచు బహుచున్న గొన్ని మేలు గ్రంధములఁ జూచి తత్తచ్ఛ్లోకములకు సరిపో

లు నటులుగా లక్షణముల రచించిరి. వానినిఁ జూచికవులం దఱును ఆయాయికావ్యములలోఁ గల వర్ణనల పట్టికల నల్లి నైచి యారీతినే తమ తెలుఁగు కావ్యముల వెలయించినారు మనుచరిత్ర ప్రబంధములలో మొదటిది. తరువాతిది కవికర్ణరసాయనము. మొదటిదానికన్న రెండవది వర్ణనలలో గట్టి బిగిసినది. నాఁటినుండి నేఁటివఱకు నున్న ప్రబంధము లన్నియు నొక మార్గముననే పోయినవి. రసములలో శృంగారరసమును గొంచెమేని బెసకక మేఘుననుసరించు మెఱుపు వలె సంస్కృతకావ్యములలో వర్ణింపఁబడిన శృంగారరసమునే యనుసరించినది. కాని మిగులు రసముల మాట తెలుఁగు ప్రబంధములకుఁ దెలియఁదనినను దప్పులేదు. ఈరీతి మధ్యకవుల కాలమునుండి యాధునికకవుల వఱకు తెలుఁగు భాష ఒకే తిరుగలియందు నలిగి నలిగి జీవావశిష్టయై యున్నది. గొప్పకవులు కాఁదగు వారుకూడ సీదుస్తానుసరణము వలనఁ బోయినమార్గముననే పోయి పేరును మాపికొన్నారు. ఒకేబాటను బడిపోయినను అభినవరుచి పుట్టింపలేక పోవుటచే వారి పేరులు మాసిపోయినవి. మంచన తన కేయూరబాహుచరిత్రమున

క. ఏరసమున నెవ్వఁడుప్రియుఁ
డారసమునయందుఁ బోల్చి యభినవరసవి
స్తారము పుట్టించిన మను
శేరినదెస విడిచి మనము సేయనవలదే ౧-౩౬

అని వ్రాసినట్టు అభినవరుచివిస్తారము పుట్టించి మన

ములఁదమతము కావ్యములకై మరలఁజేయుచవి గ్రంథము
లుకాని మిగులునవి యేలయుపయోగించును ?

కవితానాశనమునకు హేతువు

భాషానాశమునకు ముఖ్యమైన హేతువు దుష్టమగు ననుకరణమే. సంస్కృతవాఙ్మయమున మంచిగ్రంథములుండఁగా నాంధ్రకవులు విశృంఖలులై దుష్టమైన శృంగారమునే పాటు శైలినేయనుకరింపఁగా భాష కొంతవట్టు పాడుకావుటకు బీజము. తరువాతఁ దెలుఁగు కవిత్వ మభివృద్ధిగాంచ మొదలుపట్టినదాద అవిచ్ఛిన్నముగా ఒకకాలము ఆంధ్రులనేలకుండుట ఎల్లప్పుడు తెలుఁగురాజులు తమలో సంతఃకలహములఁ బెంచుకొని చేయుచుంట తురుష్కులు ఒండయాత్రీలొనచించుట యియామొదలైన పెక్కుహేతువులచే నాంధ్రకవిత్వము ఏకమార్గమునఁబోయి నశింపవలసినదైనది. ఇంతియకాక, తెలుఁగు కంటె సంస్కృతమున కెక్కువ ప్రచారముండుట, తెలుఁగు పోత్తములలో మనసంఘములు మొదలగువాని కుపయోగించు విషయములు లేకుండుట అటులు లేనివానిని రాజులు శ్రద్ధలేక వ్రాయించకుండుట యివి యన్నియు హేతువులయియున్నవి. తెలుఁగుబాసలోనున్న కొన్ని శాసనములుకూడ నాగరలిపిలో వ్రాయఁబడియుండుటచే నప్పటివారికిఁ దెలుఁగులిపిలోను నెంతయు నాదరముండెనో యూహింపవచ్చును. ఇంతియకాక సంస్కృత వైయాకరణ శిరోమణులలోఁ గొండఱు సంస్కృ

తోచ్చారణము పుణ్యజనకమనియు దేశభాషలకు నట్టిదిలే
దనియు నభిప్రాయపడియున్నారు. (౧) ఈవిషయము విజ్ఞులు
విశ్వసింపదగినదికాదు. యజ్ఞాదులలో నట్టి ప్రయోజనము
మహాభాష్యమునం సూచింపబడ్డది. ఒకవేళ వారట్లన్నను
అది సంస్కృతవాఙ్మయమునందలి వారికుండు నభిమానము
సూచించుచున్నగాని నిక్కముకాదని తెలియదగియున్నది.
నడుమనడుమం గొండలు కృష్ణదేవరాయాదులవంటి రాజుల
కాలమునం గొంచెము కొంచెము తెలయుచున్నను, మఱల
వెంటనే రాచఱికమునకు బలము తగ్గగా నాదరించువారు
లేమిం గవితకును బలముతగ్గవలసివచ్చినది. ఆయాకాలము
లందలిరాజులును రాజభారమొకవంకగుదింపగా స్థైర్య
ములేకపోవులచేం దత్కాలమునందలి పండితులను సమా
వేశపఱచి విమర్శనముచేయించి యుండవలసినరీతిలోం గవి
త్వమునుండకిపోవుటయుం గవితాశిల్పమునకు నాధిక్యము చే
కూరికుంచుటకు బీజము. కృష్ణదేవరాయల కాలములో
నైనను అతడంత విద్వత్ప్రభువైనను ఉత్కృష్ట గ్రంథ
ములుపుట్టలేదు. ఆదికవులలో గన్నైలివారియు కవులైన
నాచనసోముడు శ్రీనాథుడు మొదలగువారి నాధారపఱ
చుకొని వారుపోషించినట్లు రసముమాత్రము పోషింపలేక
శైలీలంపటులై యెటులో ఆకాలమునందలి కొందఱుకవు
లు ప్రబంధములు తీరిచినారు. ఈప్రబంధములు చాలపట్టు

(౧) కొండభట్టుని వైయాకరణభూషణసారములో శక్తి
వాదమును, దాని వ్యాఖ్యానమునుచూ-

వర్ణనాభూయిష్ఠములై మూలకథ నుపయోగింపక 'ఉప్పు పప్పు ప్రసాదమునకు ప్రసాదముగా' నున్నవి.

ఇటీవలివారు చాలమంది కృష్ణదేవరాయలకాలమునఁ దెలుఁగుభాష ప్రౌఢమైనదనియు నభిప్రాయ పడుచున్నారు. చూ. ముఁడు.

క. ఏనాఁటఁ గవిత్రితయము నానయు శ్రీనాథవమున నొప్పెఁ భువిలో
నానాఁటనాంధ్రభాషామానిని బాల్యంబుమీఱి మన్ననఁ గాంచెన్

అని వ్రాసియున్నారు. నాయుద్దేశము కృష్ణదేవరాయలకాలములోఁ గవితాశిల్పము విపులమాయెనని కాని తొల్లిటిబాల్యముపోయి, అనఁగా కొలఁదితనముపోయి బాల్యంబుమీఱి యనఁగా గొప్పతనము వచ్చినదని కాదు. కవితాశిల్పము విపులమే యయినది కాని ప్రాచీనదశకంటె నాధిక్యము చేకూరలేదు. రామరాజభూషణుఁడు సత్యము వాక్రుచ్చినాఁడు చూ. ముఁడు-

ఉ. మహిమున్ ... ...షన్-

నన్నయ, తిక్కన, శ్రీనాథుఁడు, సోముఁడు భాస్కరుఁడు నని ప్రాచీనకవులే యాంధ్రభాషకు మహోదయ మొసఁగూర్చెనని యభిప్రాయపడినాఁడు. కొందఱిది యభివృద్ధియని చెప్పుచున్నారు. వారిమతమునను నదియులఁతి పెంపుకాని వలఁతికాదు.

(౧) పత్తనము బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు

---

(౧) నగరార్ణవశైలర్తు చంద్రార్కోదయవర్ణనమ్
ఉద్యానసలిలక్రీడామధుపానరతోత్సవాః
విప్రలంభోవివాహశ్చకుమారోదయవర్ణనమ్

శూద్రులు ఏనుగులు గుఱ్ఱములు కంటకము తరువాత రాజుగారు వేటకేఁగుట నాయికానువర్ణనము, రాజుగారికి లేక నాయకునకు మన్మథతాపము కలుగుట, నాయిక నాయకునిఁబొందినాచుట ఆమెకనురాగము కలుగుట ఆమె మన్మథావస్థలు తుదికెక్కి వీరికి సంఘటనము కలుగుట పుత్రోత్పత్తి పరిసమాప్తి. ఈరీతియె సామాన్యముగా ప్రబంధములో సంఘటింపఁబడియుండును. మొట్టమొదటఁ దిక్కన నిర్వచనోత్తరరామాయణమునఁ బురావర్ణనములు చేసియున్నాఁడు. భోజమహారాజు వ్రాసిన రామాయణచంపువు ననంతభట్టుని భారతచంపువును జూచి తిక్కన పురాదివర్ణన మొనరించియుండును.

ఇతనికిఁ బూర్వుఁడైన నన్నెచోడుఁడు కథాదిని బురాదివర్ణనలు చేయలేదు. ఇంకను బూర్వులెవరేనిఁ జేసియున్నఁ జేసియుండవచ్చును తరువాత మంచనయొకఁడు తద్రీతిననుసరించినాఁడు. ఆదికవులు స్వతంత్రబుద్ధికలవారు కావుటచేఁబోయిన దారినిబోవు పెడబుద్ధివారికి అంతగాలేదు. మధ్యకవులన్ననో పీఠిక లాది కథావిధానపరిసమాప్తి పర్యంతము ఒకరేటులు వ్రాసినఁ దరువాతివారును నటులనె వ్రాయు ప్రవృత్తి కలవాటుపడినారు.

గద్యకావ్యము లావశ్యకములు.

భాషకు గద్యము (వచనము) పద్యముకంటె సభివర్ధ

మంత్రద్యూతప్రయాణాజినాయకాభ్యుదయైరపి
ఏతానియత్రవర్ణ్యన్తే తన్మహాకావ్యముచ్యతే.

కము. తెలుఁగుకవులు గద్యవిషయమై శ్రద్ధకైకొన లేదు. రాజులచరిత్రముల వ్రాసినవారును ధనుశ్శాస్త్రము వ్రాసినవారును ఇంకను వివిధవిషయముల విరచించినవారును బద్యములచేఁ దమగ్రంథముల నింపుకొనిరిగాని విషయమున్న కౌచితిఁబోషించు గద్యముల వ్రాసినవారుకారు. ఆదికవులలోఁ జాలఁగవులగద్యములఁజూడము. ఎంతమనోరమములుగానుండునో విచారింపుము. వారెందఱు తెలా యొకగద్యకావ్యము విరచించినానెంత యానందముగా నుండెడిని. తిక్కనగద్యముచూడము. ఆతఁడట్టి గద్యము నొకగ్రంథము వ్రాసియుండునేని యాతఁడువ్రాసిన భారతముకంటె నాగద్యకావ్యము ఆంధ్రలోకమునకెక్కువ ఉపకరించునది. కేతనమహాకవి దశకుమారచరిత్రములోని వచనములుపంతియే.

ఆతనివచనమును దీయనై యలరారుచున్నది.

నాచనసోముని వచనము పద్యముంబలెఁ బ్రౌఢపదభూయిష్ఠమై శ్రీనాథునకు భిక్షపెట్టుచున్నది. మధ్యకవులలోను గొందఱు వచనమును బాగుగా వ్రాసియున్నారు. ఇట్టిగద్యకావ్యములులేమియు భాషను హీనావస్థకు రప్పించినది.

ఆలంకారికులు.

మధ్యకవుల కాలమునాఁటికి అలంకారశాస్త్రమునకుఁ బరిపూర్తిగా నధికారము వచ్చినది. ఆ యలంకారశాస్త్ర

ముసు వ్రాసిన కావ్యనాటకములఁ జూచి వ్రాయఁబడినది. అది సమగ్రముగా నొకపుస్తకమేని జూచి విమర్శము చేయదు. కాని మొత్తముమీఁద పుస్తకమంతయు విమర్శించినట్లు లేకాని యది సమగ్రము కాదు. లాక్షణికులు సామాన్యముగా గ్రంథము సృష్టమైనదయినను ఏకదేశము మంచిదైనచో నదిసొంతము ఉదాహరించు స్వభావముకలవారు. దానిఁ జూచి యీకావ్యమంతయు మంచిదనుకొని దాని నామూలాగ్రమనుకరించుచో నేమి ప్రయోజనము? అప్పటికిఁ గావ్యప్రకాశము దశరూపకము మొదలగు నవి ప్రసిద్ధములయియున్నవి. వారు వారి ప్రకారము తమతమ ప్రబంధములఁ దీర్చియున్నారు. కావ్యప్రకాశాద్యలంకార గ్రంథములందుఁ జాలఁ దుచ్ఛశృంగారము కావ్యములనుండి నాటకములనుండి ఉదాహరింపఁబడినది.

క్రీస్తుశకము ౧౯ వశతాబ్దికిఁబూర్వము శృంగారతిలకమను నొక యలంకారగ్రంథము ప్రత్యేకముగా సంభోగవిప్రలంభశృంగారముల నుదాహరించునదిగాయున్నది. అంతెంతతుచ్ఛశృంగారము ఉదాహృతమయినదో చూడఁదగు. తత్కర్త యగు రుద్రకవి గ్రంథాంతమున

(౧) శృంగారతిలకో నామ గ్రంథోయం గ్రథితో మయా
వ్యుత్పత్తయే నిషేవన్తు కవయః కామినశ్చ యే.

---

(౧) శృంగారతిలకమను నీచాస్త్రము నాచేఁ గూర్పఁబడినది. ఎవరు కవులో ఎవరు కాముకులో వారు వ్యుత్పత్తికలుగుకొఱకు సేవింతురుగాక. (కాముకులెందు వ్యుత్పత్తికలుగుకొఱకో ?)

అని చెప్పినాఁడు. కాముకులకుఁ బఠనీయమైనదని కవియే చెప్పినప్పుడెంత తుచ్ఛశృంగారమైనా కాలమునందలి వారు ప్రమాణముగా నంగీకరించుచున్నారో గమనింపుఁడు.

నాటకములలో నంతర్భాగములగు భాణములు ప్రహసనములు మొదలగువానినుండి నీచశృంగారరసపద్యములు కొన్ని యలంకారగ్రంథముల నుదాహరింపఁబడియున్నవి. సంస్కృతవాఙ్మయమున భాణములు ప్రహసనములును బచ్చి బూతులలోఁ గూర్పబడియున్నవి. (౧) వానినన్నిటినిఁ బ్రమాణముగాఁ గైకొని యలంకారగ్రంథములు మఱికవులు పఠించి యనుమతించుచుగా శృంగారరసవిషయము నల్లివ్రాసినారు.

శృంగారరసము

మంచిగ్రంథమైనను కళాపూర్ణోదయమును ప్రభావతీప్రద్యుమ్నమును జూడుఁడు.

సీ. పాకారిండ్లఁ బ్రియుసతి ... కళా.
సీ. ఆటపాటలఁ గరంగు ... ప్రభా.

ఆదికవులలో నింతవెఱ్ఱిలేదు. పూర్తిగా లేదనరాదుకాని కొంచెముగాఁగలదు. శ్రీనాథుఁడు పూర్తిగానే వ్రాసినాఁడు. అతనివంటివారల నొకరిద్దఱఁజూచి యాదికవులయందఱపై నీయపవాదమువేయరాదు. అదియటుండె. మహాకవియైన మంచనఁజూడుఁడు.

(౧) లటకమేలకము మొ. చూ.

గీ. వచ్చియాలి మానవతి నోరకన్నులఁ
జూచి బిట్ట బిల్లుసూరతమునకు.
వేగపడిన— ” కేయూ-౨-౨౧౫

ఈ రీతిగా సందులుకొలఁదిగానో గొప్పఁగానో శృంగార రసవిషయమున నత్యాచారముచేసినారు. శృంగారరసము నెంతపవిత్రముగాఁ దీర్చవలయునో యంతకిమ్మడి పాపభూయిష్ఠముగాఁ దీర్చినారు. శృంగారమువర్ణించుటయనునది యొక ఘోరకర్మముగాఁ గానఁబడుచున్నది. ఆనాయక నాయికలు రాక్షసులుగాను మనుష్యులఁ జంపి తినువారివలెను పాపభూయిష్ఠులుగాను గానుపించెదరు. మిగిలినరసముల నెటులవ్రాసిరో చూతమని మాకు కుతూహలపడుచో మాకుతూహలము నింపువారెవరు? శృంగారేతరరసమును ప్రబంధములో వ్రాయు పనముసఁ బోయినవాఁడొకఁడేని కానరాఁడు.

ఇట్టిరీతిగా భాషయవస్థపడుచుండఁగా నదియభివృద్ధినెటులుపొందఁగలదు? పింగళిసూరనయొకఁడు చాలస్వాతంత్ర్యముకలవాఁడున్నాఁడు కాని యీమహాసముద్రమును నాకొలఁది తీయనీరేమిచేయఁగలదు? స్వతస్సిద్ధమైనదానితీయఁదనమును బోఁగొట్టుకొనకున్నఁజాలును.

సోముని యనుకరణాదులు.

మహాకవియగు నాచనసోముఁడిట్టిచటను దుష్టానుసరణమొనర్చియుండలేదు. కుమారసంభవాదులలోని కొన్ని పద్యములవంటి పద్యము లుత్తరహరివంశమున నున్నవని

కొందఱు చెప్పుచున్నారుకాని యవి సాక్షాదనుకరణములు కావు. విషయైక్యము సంభవించినపుడు పద్యము లొకవిధముగాఁ గాఁబడుట సాజము. అట్టివే యొకటి రెండు నాచనసోముని కవితలోఁ గానవచ్చుచున్నవి. పాఠకమహాశయుల సందియముపోవుటకుఁ గొన్నిటినుదాహరించుచున్నాఁడ.

ఆ. వె. నగుఁడవీవు నేను నరభోజనుండ న
న్నెఱిఁగి యెఱిఁగి యిట్టు లీవురాక
వేఁటకానియిల్లు వెదకఁ గుండెలు
సొచ్చినట్టి తెరువు వచ్చితీవు

కుమా-౧౨-౧౬౭

క. మనుజాంగనలంబట్టుట
దనుజులకుం బెట్టఁగాక దనుజాంగనలన్
మనుజులుపట్టుటకును గొర!
కానిదే! "బెండులుమునింగి గుండులు తేలెన్."

ఉత్త-హరి-౨-౩౧౨

సీ. చిగురాకు కెంగేలిచెలువు— నిర్వ-౧-౩౧
సీ. కిసలయంబులతోడి కెంగేలి— ఉ[illegible]-హరి-[illegible]

ఇట్టి వింకనుఁజూచుకొనునది. విషయము లేకమైనచోఁ బద్యములొకమాదిరిగా నుండుఁగాని యిట్టిది యనుకరణమనికాని గ్రుచ్చితి యనికాని మనమేరుపఱపరాదు.

(౧) గీ. ఉత్తముండు హితముచేసి యూరకుండు
మధ్యముండు హితముచేసి మాఱువెదకు
నధముఁడొరుచేయుహితమైన నడఁచిపుచ్చు
హితమునకు నెగ్గుచేయువాఁ డెవ్వఁడగును.

ఉ-హరి-౫-౨౯౪

(౧) ఏతేసత్పు-నీతిశ చూ-౬౪

ఈ పద్యము భర్తృహరినుండి గైకొనఁబడినదిగా నున్నది. ఇట్టి యనుకరణములుగాని యాంధ్రీకరణములుగాని సహృదయుల కాహ్లాదకములేగాని మత్సాంసుగావు. భవభూతి మహాకవి శ్లోకాంతంబులయందు విశేష్యమునకు సర్గభేదముకలుగు నట్లు రెండు క్రియాపదంబులఁ బ్రయోగించినట్టులు సోమనాథకవియుఁ బద్యాంతములయందు రెండుక్రియాపదంబులఁ బ్రయోగించియున్నాఁడు చూడుఁడు.

"రసాతలముదూఱితివొ మిన్నులఁబ్రాఁకితివొ యౌర"

౪-౧౯౮

ఇట్టిదియే భంగ్యంతరముగా,

"ఎవరేయూరు పేయూరు రాజసూయము" ౫-౨౦౫

మఱొకరీతిగా

"నాఁటిసీనశిఁబాహుఁ జేఁ యునాఁటిదేకదా" ౪-౨౩౬

కొన్ని చోటుల నూఁతక్రియాపదములును గానవచ్చుచున్నయవి.

"ప్రియుఁదాల్చెపో। మనమువేకుక నీళ్ళగామునోర్చెపో"

౫-౧౦౦

మఱియునీతఁడు రెండుమూఁడు పద్యాంతములయందు.

"హరిమురాఁనవ్వేవు మహానుభావు
మనసుతోఁగంటి భవములుమానుకంటి" ౨-౧౪౪

"అమృతధారారసము మాటలాడినట్లు
భాగ్యదేవతరూపు చేపట్టినట్లు
లలితగతినున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁ బొడఁగంటి భవముల వీడుకొంటి- ౨-౧౪౬

అనియు సొగసుగా 'కంటి—అంటి' 'పొడఁగంటి—వీడు

కొంటి' యనియుఁగూర్చినాఁడు. వీనిలో మొదటిపద్యమున "మనసులోఁగంటి; మానునంటి' యనిపాఠముకుదిరినది నికాని అర్థము అంతగాలేదు. 'భవములుమానునంటిన మనసులోఁగంటి' యనుదానికి ననుప్రయుక్తమైనందు' నర్థస్ఫూర్తియుదయింపక, పాఠమంటినదికాని యర్థమంట లేదు. రెండవదానిలో 'విష్ణుఁబొడఁగంటి; భవములువీఁడు కొంటి' అను నియ్యది పాఠమును నర్థమును నంటి యున్నది.

ఇటులు చక్కనియనుప్రయోగములచేతను స్వతంత్రములైన భావముల చేతను మంచి సామెతల చేతను నలరారి యుత్తరహరివంశము పండితజనాదరణీయమై రమ్యమైన ప్రబంధమనను నొప్పి యాంధ్రలోకమున మెప్పు వడసియున్నది.

రెండవ విమర్శము.

నెల్లూరికవులు — రసములు — ఈరెండు శృంగారరసమును బోషించినరీతి — యక్షిణి.

నెల్లూరికవులు

నాచనసోమనాథమహాకవి సహజముగాఁ బ్రౌఢశైలిం బటుఁడయినను.

సాధ్యోహిరసోయథాతథంకవిభిః

అనినన్నపార్యుఁడు వక్కాణించినటులు ఉత్తరహరివంశమును రసవంతముగా విరచించినాఁడు. నెల్లూరికవుల నాలుకలలోనే రసముపుట్టువుగాంచి యుండుటనేమమయి పోయినదని నాతలంపు. కనుఁగొనుఁడు (1) తిక్కయజ్వ కేతన మహాకవి జక్కయ మారన నాచనసోమనాథమహాకవి ప్రబంధ పరమేశ్వరుఁడగు నెఱ్ఱాప్రెగడ చెదలువాడ మల్లయ బయ్యన (2) అనంతామాత్యుఁడు పెద్దయామాత్యుఁడు (3) సిద్ధయ జన్నమంత్రి పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు:—

---

(1) ఈ కవులలోఁ గొందఱు పెన్నకు నుత్తరభాగమునవారని పోతనామాత్య కవిజీవితమున బ్రహ్మశ్రీ పెద్దిభొట్ల వీరయ్య బి. ఏ. బి. యల్. గారు వ్రాసినారు. (2) "అనంతామాత్యకవియు క్కొండ్రి కృష్ణజిల్లా శ్రీకాకుళములో నుండినటులను అతనితాత నెల్లూరులో నుండినటులను తెలియుచున్నది. ఇందువలన కవుల చలనపథమును నిర్ధారణచేయనగును' అని పోతనామాత్యకవిజీవితము (3) విక్రమార్కచరిత్రము-౧-౮౮-చూ.

ఈ మొదలయిన మహాకవుల వాణిలోఁగాక యమృతము మఱియెచటఁగలదు? పినాకినీనదీపూతమైన నెల్లూరి మండలమునందలి యమృతమే తత్కవీశుల వాక్యములనుండి నిస్సృతమై కర్ణపారణ మొనరించుచున్నది. ఆంధ్రలోకమున కంతయు నెల్లూరి మండలమే కవితాభిక్ష పెట్టినది. ఇందఱ మహాకవులకు నివాసమైన నెల్లూరి మండలమును సందర్శన మొనరించి చొచ్చి త్రొక్కి చూడవలయును. ఈ మండలమునఁ బుట్టి పెఱిఁగిన సోమనాథమహాకవి రసమును మనకుఁ జవిచూపకుండునా?

రసము-౨.

ఎల్లరకు మునిమొదట భావములు సీమాతిగాములై యుద్రిక్తములునయి యుండుట నైసర్గికము. భావములు వారి కాలమును నాచారాదులను బుద్ధులను ననుసరించి యుండును. ఎవరికాలమునందలి యాచారములు వారినాగరకతలో నంతఃపాతులు. ఈకాలమున నాగరకతగానున్న యాచారములుకొన్ని రాఁబోవువారికి నాగరకతగానుండక పోవచ్చును. అటులనే ప్రాచీనకాలమున నిండునాగరకత వహించిన చాల నాచారములు నేఁటికాలమున వారికి వెగటుగాను నుండవచ్చును. మనుజుఁడు చుట్టుఁబ్రక్కలనుండు సంబంధముల కలయికచే నాయాయి తెఱఁగుల సంప్రదాయముల నలవరిచికొనును. శరీర వ్యాయామముచే నంగవికాసమును స్ఫుటముగా నొసరించుట భావముల వేగిరపాటుక్రియలయందుఁ గానుపింపఁజేయుట ఆకారగోపనమంత

గా లేకుండుట మొదలగునవి తొలుదొలుతటి గుణములు. ఇవి కాలాదుల సంబంధముచే మాఱుచుండును. ఆయా విషయము లాయాయి దేశములందుఁ దత్తత్కాలముల యందలి మంచి ప్రబంధములందుఁ బ్రతిబింబించియే యున్నవి. పరిసరములన్నియుఁ బరిపాకము నొందనిది కవితయుఁ బరిపక్వము కాదు.

నేఁటికాలపు విమర్శకులు తలంచునట్టులు శృంగారరసము పూర్వప్రబంధములం దెచటను జిత్రింపఁబడి యుండ లేదు. కొన్ని శతాబ్దులు కడచనిఁగాని జుగుప్సావహము కాని శృంగారరసముదయింపఁ జాలదు. అట్టులు రచింపఁ జెల్లునో కాదో దుస్తర్హమని కొందఱు తలఁచుచున్నారు. ప్రాచీన కవితలయందు గొంతొకటఁ గొంతొకటఁ గొంచెకొంచెముగా [illegible]మయిన శృంగారరసము కానఁబడుచున్నది. శృంగారరసవిషయమున నాలంకారికు లందఱును జెప్పిన లక్షణ మేకగ్రీవముగా నున్నది. రాను రాను గొందఱీ యీవలివారు ముదురుతనమునఁ దమ వెగటుఁదనము చూపినారు. అయినను నది 'ఇదమిత్థమ'ని చూపఁజెప్పరాకున్నది. శృంగారరసమును శుద్ధముగా నావిష్కరించుట ప్రకృతపాత్రముల మీఁద నాధారపడియుండును. పాత్రములు నీచములయిన యెడల ముదురుఁదనమున కెరయగుచున్నటులు ప్రాచీన ప్రబంధములు సాక్ష్యమిచ్చుచున్నవి. కథయుఁ గూరుపుకూడ మంచి చె

డుగులకు సహకారములు. మన యాంధ్రగ్రంథములన్నియు సంస్కృతభాషాగ్రంథముల కాంధ్రీకరణములు. మూలమును జాలవట్టు అనుసరించి పోవలయు వీరు అందెటులుండిన నిందటులు చొప్పింతురు. భావములు సమగ్రముగా వీరివి కావు. కావున నీకవులు శంగారరసమును జుగుప్సావహముగాఁ జిత్రించినారని గతానుగతికముగా మన మను కొనుట భావికవులారీతి విచ్చలవిడిగా వ్రాయకుండుట కుపయుక్తమగుఁగాక.

రసములలో నెల్ల సర్వజనానుభూతమగుట శృంగారరసము ప్రధానము. ఇతరరసాపేక్షచేఁ దీయనదై మేలైన శృంగారరసమే రత్యాదిప్రకృతులచే సురనరతిర్యక్సామాన్యముగా నెల్లర డెందములకు ముదమొదఁ గూరుచుచున్నదని (౧)యానందాభినవగుప్తపాదాచార్యుల వారు వ్రాసియున్నారు. ఇంతియకాక శృంగారరసమే రసమనియు

(౧) శృంగార ఏవ (ఏకో) మధురః ప్రహ్లాదనో రసః

ధ్వన్యా—చూ

శ్లో॥ వీరాద్భుతాదిషు రసేషు రసప్రసిద్ధి
స్సిద్ధా కుతోఽపి వటయక్ష వదావిభాతి
లోకే గతానుగతికత్వవశాదుపేతా
మేతాం నివర్తయితు మేష పరిశ్రమో నః

శ్లో॥ శృంగారవీరకరుణాద్భుతహాస్యరౌద్ర
బీభత్సవత్సల భయానక శాంతనామ్నః
ఆమ్నాసిషుర్దశరసాన పరేవయంతు
శృంగారమేవరసనాద్రసమామనామ.

సరస్వతీ—శృంగారప్ర—

మిగిలినవి రసవ్యపదేశములనియు భోజరాజిట్లు చెప్పియున్నాఁడు:—ఒకానొక మఱ్ఱిచెట్టు మీఁద యక్షగ్రహముండెనని పలువురు వాకొనుటచే నా మఱ్ఱికి దయ్యాలమఱ్ఱియని పేరువచ్చిన మాదిరిగా నిట్టులో వీరాద్భుతాదిరసములందు రసప్రసిద్ధి సిద్ధించినది. గతానుగతికముగా వచ్చిన యీప్రసిద్ధిని మఱలించుటకు మాప్రయత్నము. రసమనఁగా నాస్వాదింపఁబడునది కావున సుఖాస్వాదరూపమగు శృంగారమె యర్థము. సుఖమే యాస్వాద్యముగాన తద్రహితంబులగు నితరములకు రసత్వములేదు. రసములఁ దొమ్మిదిగాఁ గొందఱు పదిగాఁ గొందఱు చెప్పినారు. మేము శృంగారమునే రసమని తలంతుము. ఇటులే లాక్షణికులందఱు శృంగారరసమే ప్రధానమని తలంచియున్నారు. సామాన్యముగా జగత్తునకంతయు ననునిమేషము ననుభవములో నుండుటయే శృంగారరస మధికమగుటలో బీజము. మహాకవి పొరగప్పియున్న కన్నులమూసికొని యెఱుకతోఁ దలంచితిమేని శృంగారరసము తుచ్ఛమనియుఁ గేవలశాంతిరసమే యుత్తమమనియు మనకుఁ దెలియనిదికాదు. చూడుఁడు సారిహారదీక్షితులెటులు చెప్పినారో (౧)-"పెక్కు పుట్టుం

(౧) శ్లో॥ శృంగారాది రనేకజన్మమరణ శ్రేణీసమాసాదితై
రేణీపుత్రక్రమముఖైస్సహ దీపకసఖైరాలంబనైరర్జితః
ఆస్వాద్యనక్షణికోరసః ప్రతిఫలంసర్వస్సదైరస్యభూ
ర్బ్రహ్మాద్వైతసుఖాత్మకః పరమవిశ్రాంతో హి శాంతో రసః.
భర్తృ-నిర్వే-౧-౨

జాపులచేఁ బొందిన యాంత్రికులోనగు వారిచేతను దనను బెంపొందించు చెలులచేతను ఆలంబనములచేతను గడింపఁబడి, తుదకు వైరస్యమునకుఁగారణమై పెక్కుపాటులోఁ జేద్పును శృంగారము మొదలగు రసములున్నవి. కాని శాంతిరసమొకఁడే బ్రహ్మద్వైత సుఖాత్మకమై యెడతెగని రసము" ఎవరికిచ్చవచ్చిన వారట్లు వ్రాయుదురు. సర్వజనానుభూతమును అనుభూయమానమునగు శృంగారరసమెక్కుడు ప్రచారముకలదికాని యదియ యుత్తమమని కొందఱనుచున్నారు. రసములన్నియు నట్టివ.

ఈతఁడు శృంగారరసమును బోషించినరీతి

ఇపుడు నాచనసోముఁడు శృంగారరసమునెట్లు ప్రకటీకరించెనో మనమెఱుఁగవలసి యున్నారము. ఉత్తరహరివంశమున ముఖ్యముగా మూఁడుచోట్ల శృంగారరసముకానవచ్చుచున్నది. మఱికొన్ని చోట్లఁ గనుఁగొనఁదగానున్నది శ్రీకృష్ణరుక్మిణీఘట్టము, ఊర్వశీనరకాసురఘట్టము, ఉషానిరుద్ధఘట్టము. ఈ మూఁడును ముఖ్యములు. నరకునితో యుద్ధముచేయునపుడు సత్యభామను వర్ణించుచోటను గనుఁగొనఁదగు శృంగారరసముకలదు. ముఖ్యములైన యీ మూఁడు చోటులును ఉత్తమ మధ్యమాధమములుగా నున్నవి.

రుక్మిణి

రుక్మిణీదేవి తనకుఁబుత్రునిమ్మని వేఁడుపట్టులనెంత పవిత్రముగా శృంగారరసము వెలుఁగొందుచున్నదో చూడుఁడు

రుక్మిణి నిశ్శబ్దసంచారిణి. పరమపవిత్రహృదయ. అతి శాంత. సీతాదేవికపరావతారము. ఈభావమీతని సంవిధానమునందు స్ఫుటముగా మెఱయుచున్నది. రుక్మిణీసత్యభామలతోఁ గృష్ణభగవానుఁడు జూదమాడునపుడు రుక్మిణీసత్యభామల తారతమ్యమును గవియే తెలిపి యున్నాఁడు.

రుక్మిణీసత్యభామ లిరుకెలఁకులఁగొలువఁ గృష్ణుఁడు సత్యాముఖమునుజూచి నెత్తమాడుదమని కడఁగి ఓతరుణీ! నేనునీతో నెత్తమునాడునెడఁ బంతమునుగునో దెల్పుటకు రుక్మిణి కనుంగొనును; ఆనాతియు నేనునాడునెడ నీవు చూచుచుండుమనుటయు, వెంటనే సత్యభామ యిట్లుపలికినది.

గీ. వారుణానితోడ వాల్గినితోడను
బూతుతోడఁదండిపోతుతోడ
నటమటీనితోడ నడియరితోడను
వెలకునెత్తమాడ వెఱపుగాదు.

ఇట్లన్యాపదేశముగాఁ దిట్టె. యూరకుండినను మేలే. ఇంతియకాక మఱియు నిట్లనుచున్నది.

క. జూదరివి సుమాళివి నెఱ
వాదివి తసుకెరివి గెలువ వచ్చునె సత్యా
మోదటని నుమాకనుటయు!
నాకెఱఁగనుఁగొనక పిలువుము జాంబవతిన్.

ఇట్లు తనదెస నుపేక్షచేసినను సరకుగొనక యామె సవతుల నందఱఁ దిట్టిపోయుచున్నది:—

క. కలిగనొక జాంబవతి వె
న్నెలవడఁబడెడేల వలపు నీతలవేగా

బుఱియక వేసవతులుగల
పాలఁతుల కేపాటు వడకపోరాదనుచుఁ.

ఇట్లనియుఁ జాలింపక కృష్ణునితో నెత్తమునాతోడ నాడనేరుపుగలవో నీవు నీపరివారసహితుఁడవై రావలసినదనియు నొకటికిఁ బదాఱుచెల్లింతుననియు బొమ్మగట్టుదుననియు నాదాఁక నెంకులకు? తొలితొలిరుక్మిణితో నాడి గెలుమనియు ననుచున్నది. కృష్ణుఁడు మాఱుపలుకక వచ్చిన కోపమును గన్నులఁగ్రోలినాఁడు. పైపెచ్చు నవ్వినాఁడు. రుక్మిణికేసితిరిగి యాట మొదలుపెట్టినాఁడు. రుక్మిణిచాలఁ జతురతతో నాడినది. కృష్ణుఁడు చూచిచూచి మెటులో యంకించుకొని తానాడి ఆమె నోడించినను

సీ. చేయదుదుగుణంబు సెలవులేకుండిన
నెక్కెనపలకఁ బోనిచ్చుఁగాని
పలుకదురోషించి పడనిపాచి (సి) కలతో
నవదాయమైనను నాడుఁగాని
యొల్లదుగోపించి యొండునెత్తమునన్న
నచరంబునేర్పని యరయుఁగాని
నడుఁకదువంచించి నయమెక్కుడడిగిన
నిలుతమింతటనన్న నిలుచుఁగాని
గీ. పలకఁజులుముక బయిసుక పల్లటిలక
బోఁటిదూఱక యాటౌవుపుచ్చుమనక
యొంతలెక్కింపుమనక వ్రాయెక్కుడనక
తప్పనాడక తొల్లింటిదారచెడక.

ఇట్లన్నది. ఇట్టియామెను సీతయేయనిన నేమిలోటు? కావుననే, 'రాఘవత్వే భవేత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని' అని

యనుట సమంజసముగానున్నది.

పిదప సత్యభామయు శ్రీకృష్ణుఁడును నెత్తమాడు చుండఁగా సోమన

సీ. ... ...
... ... ఇంచుకంత
గీ. కాపఁగఁ జూచిన రుక్మిణి బొంకుఁ బొంక
శౌరి బలుమఱుఁ గెలిచె నాసత్యభామ. 3-౧-౧౮

అనుపద్యమున రుక్మిణిచే బొంకించినాఁడు. ఆమె పాద మంతదైన బొంకునటులు నాకుఁదోఁచదు. ఇది కవి బొంకిన బొంకుగాని రుక్మిణి బొంకిన బొంకుగాదు.

శా. కంసారాతి మురామురాంత నరకక్రవ్యాపముఖ్యాసుర
ధ్వంసాపాదనపతితకంటకవనీ ద్వారానలిన్ రుక్మిణీ
హంసీహంసము ణాంబుహారిభుజముస్వస్సారకాసారుఁడై
సంసారార్ణవసారమన్మథసుధాసారంబునం దేలఁగన్
సీ. యమునాతరంగడోలాధిరోహణమున
దంబులిమాఱెడు మృణాలంబువోలె
హరినీలమణిమనోహరమందిర స్తంభ
ములవినోదించు కీలుబొమ్మవోలె
చలితనీలోత్పలదళదామసంగతిఁ
గోమరాను సంపంగి గుత్తివోలెఁ
దరుణతమాల పాదపశిఖా శాఖలఁ
జెలువారు వలరాచచిలుకవోలెఁ
గీ. పారిజాతగోవర్ధనోత్పాటనమున
బలిమితోడదైన మురవైరిబాహుయుగము
తెప్పఁగా మన్మథాంబుధిఁ దేలుచుండె
రమ్యగుణమణి రుక్మిణీరమణి ప్రీతి.

ఇట్లువర్ణించినాఁడు.

సీ. అఖిలలోకైకనాథ నీయట్టి ధైర్య
వీర్యసౌందర్యశౌర్య వివేకనిలయు
నొకకుమారుని దయచేసి యుర్విలోనఁ
గడుపుచల్లని కాంతలఁ గలుపునన్ను.

అని రుక్మిణి యడిగినది. ఇచటఁగుమారునిచ్చుట యొక పండునో కాయనో యడిగి నటులుగాఁగవిమనకుఁ దోఁపఁ జేయుచున్నాఁడు. తదనుగుణముగాముందు శ్రీకృష్ణుఁడు పుత్రిలాభార్థము తపస్సుచేయఁ గైలాసమునకరుగుచు న్నాఁడు. ఇదిపౌరాణికగాథ. అదియటుండె పిదప రుక్మిణి కృష్ణునితో నీవునాకుఁబుత్రినీయవైతేని

క. మును రుక్మిణి పన్నడిగిన
దనుజాంతకుఁడే నరంబుఁ దప్పకయిచ్చుం
దనయుని నడిగిన నీఁడని
జనులాడఁగఁ జెవులునేఁడు సంకటపడవే?

అని తను పెట్టవలసిన యాఁబడి యెఱుఁగనటులు లోకు లమీఁదఁ బాఱవైచి,

క. కాచికొని కొడుకునడిగిన
టో, చనవున నాలుమగఁడటో, వరమిచ్చెం
జూచెదమను సవతులచే
నీచులుకఁదనంబు చేరనీకుము కృష్ణా.

అని 'మగఁడు కొట్టినందులకుఁగాదుకాని తోడికోడలు నవ్వినందులకేడ్చినదను' సామెతను మాఱురీతిగా నతికినది. కవియెంత మనోహరముగాఁ బాలకుల నీసంభాషణలోముం

చి రసపరతంత్రులఁ గావించినాఁడో చూడుఁడు. మరొక రుక్మిణి కృష్ణునితోఁ బ్రత్యక్షముగా మాటలాడుచున్నటులు గానఁబడుచున్నది. సంభాషణమున నీరీతిగాఁ దిక్కనయుఁ బింగళి సూరనయు రసపరతంత్రులఁ జేయఁగలరుగానియన్యు లకింతగాదు. తరువాత శ్రీకృష్ణుఁడు మోమున దరహాసము తొంగలింప నిట్లు పలుకుచున్నాఁడు:—

చ. ... ...
... ... ఓ।
వనజ విశాక్షి! నీకుఁ దగవా! యిటులాఁడఁగ నన్ను నీవె వేఁ
డిన నిటు చేయకుండుట ఘటిల్లనె!

అని యొకవేళ సవతులు మెచ్చుకున్ననేమాయె; ఇతరులు మెచ్చినఁ జాలునను నర్థము వ్యంగ్యముగా స్ఫురింపఁ జేయుచు.

చ... ... ... చేసిన నెవ్వరేని మె
చ్చని పని యేను జేయుదునె సంతసమందుము కోర్కి దీర్చవే.

అని యింకను నామెకు నమ్మకము పుట్టింపనోయున

క. తన వలచు కాంత యేపని
మనమునఁ దలఁచినను జేయుఁదగ వానికి నన
వ్వనిత బిగియారు కౌఁగిలి
దినదినమును మదన కామధేనువు కాదే?

అని యొప్పఁబలికినాడు.

సామాన్యముగా నందఱు స్త్రీలును దమకేదేని విశిష్ట వస్తువుకావలయు నపుడిటులుగదా భర్తలను నడుగుదురు. భర్తలుకూడ నిటులే ప్రత్యుత్తరము చెప్పుదురు. ఈ

రీతిఁ బాత్రపోషణ మెంతయు స్తుత్యమైయున్నది. ఈఘట్టమున నీతఁడు వర్ణించిన శృంగారము దివ్యముగానున్నది.

II

నరకుడు–ఊర్వశి–తిక్కనరీతి.

నరకుఁడు–ఊర్వశి

నాచనసోముఁడీరీతినే ‘ నరకోర్వశీసంవాదమును ’ గ్రొత్తగా వ్రాసినాఁడు. అయినను నచటవారి శృంగారరసయుక్తమగు సంభాషణము మధ్యమరీతిగానున్నది. ఈభాగము చాలనౌచిత్యముగా నున్నదని కొందఱును అధమముగా నుండెనని కొందఱును అభిప్రాయపడియున్నారు. ‘లోకోభిన్నరుచిః ’ కదా. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ఆంధ్రవాఙ్మయమున నాచన సోమనాథునకీయఁదగిన స్థానము’ అను వ్యాసమున, నీభాగము చాలనౌచిత్యముగానున్నదనియు టేకుమళ్ళ అచ్యుతరావుగారు ‘ విజయనగర సామ్రాజ్యాంధ్రచరిత్రము ’ అనువ్యాసమున ఊర్వశీనరకాసురసంవాదమును బాత్రోచితమై యుదాహరించి యున్నారు. సహృదయుల కీరెండు వ్యాసములలోని భాగములఁజూపుట యుక్తమని యట్లొనర్తును.

“ విజయమైనపిసప స్వర్గలోక సింహాసనాసీనుఁడై నరకాసురుఁడు శృంగారముతో మునిఁగియున్న వీరమునకు సొంపుగలుగదని కాఁబోలు ఊర్వశిని బిలిపించి తన్నుఁ బొందుమని కోరుచున్నాఁడు. మొదట నీకథ సంస్కృతహరివంశమున లేదు. హవిర్భాగము లనిఁకమీఁద నింద్రునకీయక తనకే యీయవలయునని నరకాసురుఁడు మునులనుబట్టి పీడింపవలయును. లేకున్నవారు వోయి కృష్ణునితో దూఱుచెప్పుట

యు నతఁడు నరకుని సంహరించుటయుఁ గాదు. కావున దీనికిమూల కారణముగా నెట్టి నరయో వాజీయొనరో యాక్షేపణను గల్పించియుం దురు, లేక రేపురాణాంతరమున నోయుండె యుండును. ఏదియైన నెట్టిన యీ యూర్వశీనరకుల సంభాషణమును గొదు పద్యము లలో నెంతయు గంభీరముగ మధురముగా ముగించినాఁడు చూడుఁడు:—

నా. వరుణాంతర్గత నష్టపుంజమునకున్ [illegible] సవ్యుండగచ్చితే
హారంబోవఁగ, నేనయీప్సితముచే సర్వమ్ము సిద్ధించెగా
సురగంధర్వనయూరులాదులు, మెచ్చెల్ మోహసంపత్తి న
న్నరవిందాసన [illegible] పుము [illegible] క్రీడ [illegible]
అనుటయు సన్స్త్రగాక్షి యుడయుట్టు యుంబటివాఁడె [illegible]
పెనుపు [illegible] [illegible] పు [illegible] యు [illegible] లోటి భృత్యులో
నినుసప [illegible] సొగ్గ మచ్చటఁ జేసిరేని నే
నునుము [illegible] కొని [illegible] విహారరసాప్తిఁ జేర్చెదన్.

ఇంకొక సమయమునఁ జెన్నడో యీ విషయమునన్నే యిరువది రెండు పద్యములను వ్రాసినాఁడు. నరకాసురునో [illegible] ను దృశ్యరూపమైయు నునోహరముగా—

సీ. తొడవులూడ్చినదైనఁ దొయ్యారి మేనిలోఁ
జిన్నపోయినసొమ్ము చెన్ను మెఱయ
విరులు వుచ్చినదైన వెలఁదవేనలిదాఁపఁ
బాయని జవ్వాది బయలుపడఁగ
బూఁతరాల్చినదైనఁ బొలఁతుకపై చాయ
గవుసెనలోనున్న క్రమము దెలుప
మడుఁగుమాసినదైన మగువపిఱుందు సో
యగము చూపఱచిత్త మాఁకఁగొలుప
గీ. ముఱిపములనుజ్జగించిన ముకురనసపు
చిఱునగవునోసరించిన చిగురుమోవి

కలికిచూపులవీడ్కొన్న కన్నుఁగవయు
నింతమదిభీతి వెలుపలి కెలుకసేయ.

వచ్చినది. ఆయనను జూచి నరకాసురుఁడు తటాలున గాలిదాసుని రఘువంశములోని వర్ణనలఁ బలఁచుకొని "గేఁదంగిరేకు నఖంబు నఁటీలుట" మొదలగు శృంగారచేష్టలు చేయుచున్నాఁడు. సమయమునకు సరిగ స్వర్గలోకమున "గేఁదగిరేకు" దొరకుట చిత్రము అదిగని యూర్వశి "వాఁడుచేతోజాతాయత్తుండై తనువిలువం బుత్తెంచుట యెఱుఁగి" లజ్జతో,

ఉ. తోరపుఁజన్నుఁగోయిపయిఁ దొంగలిఱెప్పలు దాఁటిచూపుల
వారములేని క్రొమ్మెఱుఁగుటైనిలువం గొలువల్లఁజొచ్చియ
చ్చేరువకంబముంగిసీ చిత్తగవోయన నిల్చియున్నగం
డాఁపుబొమ్మవోలె నచటంగదలించుకలేక యుండెఁగదే.

ఆ లలితాంగిఁ జూచి నరకాసురుఁడు తన దిగ్విజయ విహారకథయుఁ జెప్పి యింతయున్నను సభలో "నీకనుదోయి వెన్నెలలు వెక 'కౌర్యలు నాకునిండునే!" యని తియ్యని మాటలాడి "నా స్వస్వమును నీకొప్పింతును నన్నుఁగవయూ" మని వేడుకొన్నాఁడు. ఇంతవరకు నంతయు బాగుగనున్నది గాని, యిఁకమీఁద వారిసల్లాపములు సౌమనస్యముగల స్త్రీపురుషులు నిండుసభలోఁ బలుకఁదగినవిగా నుండలేదు. "ఇంతకుమున్ను నన్నొకనాఁడైన గోరియుంటివా?" అని యూర్వశి బయలుగా నాక్షేపించినది! దానికి నరకాసురుఁడెంతయు మృదువున గౌరవముగ "వేలుపనిలేక పట్టిమింపటి కంఖుచేఁతికై నేను మీయూరికివచ్చి నిన్నుఁగోరవచ్చునా? ఇదియు మగతనమా? ఇట్టి లంజమాటలును గలవా?" యని బదులుపల్కినాఁడు? ఏమి రసికశిఖామణి నరకాసురుఁడు! ఇఁకనూర్వశి తప్పించికొన నెన్నియో యుక్తులు పన్నినది. "నేను లంజనేనైనను నీవు నన్నుఁ జెఱపట్టితెచ్చుటచేఁ జిత్తమెల్లం జెడిపోయినది. రిత్తయొడ
చేరునా?" యన్నది. "మవ్వపుఁదీఁగెలం దెగడు స్వర్గము
లెంకతో గలను. నేను సంతనెన్నఁడో జవ్వనమమ్మ

కొన్నకపసాని" నని . ేతపుట్టించినది ! ఏమన్న నేను ? ఇట్టిమాటలు
జెప్పుటకు నూర్వశికి సిగ్గులేదు ! ఇకనరకాసురునకో యంతకుము న్నే
లేదు ! అతడు బదులిచ్చు వినుమువినుండు !

క. అందెపుగాకననుడెం। తండేదగనీకయెంత తడేగినమిరియా
లుండొన్నలపరిషోవే। లందెతెనమునందుఁ గొమిరెలందగలువనఁ లే

చూచితిరా ! ఎంత తడేగినను మిరియాలు దొన్నలకుఁ దీసి
పోవట ! అట్లే యూర్వశి యెంతమునసాని యైనను బాహ్యపు
గన్నెలను అందెతనమున గెలువఁజాలదనట. ఈనరసపుఁ బలుకులు
వినఁగానే యూవామలోచన చిఱుత నగవుల అప్పలసిగ్గుదేర్చిన
దట ! సోముఁడు చూపిన ద్వివిధ శృంగారములో నది మొటిదిరీతి
దండేపద్యము వ్రాసినను శంభుదాసుఁడు నరకాసురునియొక్కయు
నూర్వశియొక్కయు స్వభావము నెంతగంభీరముగ వివరించినాడో
తనశక్తినంతయు నుపయోగించి యింతసూక్ష్మముగ వ్రాసినన
సోముఁడు వారి నెంత నీచాతినీచపాత్రములుగాఁ దోపఁజేసినాఁడో
పరికింపుఁడు ! నరకాసురుఁ డెంతనీచుఁడైను క్రూరాతిస్వభావుఁడగు
రాక్షసుఁడని యొకవేళఁ దలంచినను, ఊర్వశి యెంతసిగ్గుమాలిన ము
పలిసానియని యనుకొన్నను, వారిద్దరికిట్టి రసాభాసమగు సల్లాపము
నిండు సభలోనడచియుండెను. ఒకవేళ నడచి యుండినచ్చు
ననుచో, కవి దానిట్లువ్రాయుట ప్రమాదము. ఇందుఁగల మిందతి
కము, అందెతనము, మొదలగుపదముఁల దలఁచుకొన్న నెవ్వరికిరోఁత
జనింపదు ? కావ్యముసౌమనస్యప్రధానము. కావున స్వభావోక్తినే
వర్ణింపఁదలఁచినవాఁడైనను, కవియౌ సౌమనస్యముపైముఖ్యముగదృష్టి
యుంచవలయును అట్లుగాదేని యతడు తమ పాత్రములందింత నీచ
స్వభావముఁజూపిన సోమునకంటె నీచపాత్రములకుఁదగిన నీచస్వ
భావమునెంతయో సొగసుగ వర్ణించిన శుకసప్తతికారుఁడగు కదరీ
పతినాయకుఁడుమహాకవియని చాలవలసియుండునుగదా ! (నిజముగా
పతని మహాకవిత్వమునందు బుద్ధిమంతు లెవరును సంశయింపరు.)

ఎక్కువ చాతుర్యముఁ జూపఁబూనిన విపరీతమగుననుట కీఘట్టము ప్రథమోదాహరణము. (రా-ఆ-)

" ఇంక శృంగారరసకవన మీకవి నోటనె వినవలెను. ఔచిత్యనియమము నుల్లంఘించుకయుండ తప్పక, పేరునకైన నశ్లీలము చెంతఁబోక పాత్రపోషణము కడుఁ బ్రశస్తముగాఁ బరిపాలించుచుఁ గ్రమక్రమోదయముగ, రసోద్ధతిఁ బ్రకటించుచుఁ రసికహృద్వాంకసాంయుక్తులోఁ బాఠకుల ముంచివేయును పాత్రోచిత భాషావిషయమున నూర్వశీ నరకాసురసంవాదము జూడుఁడు

క. పగవాఁడెట్టి దేవేంద్రుఁడు
మగువా! నీవతని కొలువు మానిసివచ్చి నిం
దగవు గాడి పిలువఁ దనుచుట
మగతనమే? యిట్టులంగ మాటలుగాలవే?

ఊర్వశి;

ఉ. అంతియకాదు నేను విను మావున నీచరితంబుఁ జెప్పెదన్
న్నం దెలుపట్టి తెన్నని దనో ముఁ జేసితిగాని, చిత్తము
ల్లం జెడియుంచె రిపు రాయుడెటులం జవిచేరనె? చిల్కవోయిన
బంగరమేమి సేయు? రసభంగము సంగతిలోన మెప్పురే?

ఉ. నవ్వులు మాటలో నిజమె నాకములోన ననేక కన్యకల్
మవ్వఁపుఁ దీఁగెలం దగదు మానినిలుంపఁగ సంతనెన్నఁడో
జవ్వన మమ్ముకొన్న కపటానినసుంగవయుం దలంచితే
పువ్వులు వేఁడుకైనఁ గడివోయిన వేఁడుకొనంగవచ్చునే?

నరకాసురుఁడు;

క. అంతెపవుగాఁగ ననుఁజెం
తం జేరఁగనీక యెంతి తప్పఁగిన మిరియా
ల్కుం జొన్నలు సరిపోవే!
లంజతనములందుఁ గొమిరెలం గెలువవశే.

నరకాసురుని మొఱటుతనమును, ఊర్వశియొక్క చాతుర్యవిలసితభావగాంభీర్యము నెంత చమత్కారముగా వర్ణించెనో చూడుడు.

ఉ—అ

అనంత కృష్ణశర్మగారి వ్యాసము నవలోకించియే, తేకుమళ్ళ అచ్యుతరావుగారు ఈవ్యాసమును వ్రాసియున్నారు ఐనను ఒకేవిషయ మొకరికుపాదేయము మఱియొకరికనుపాదేయమునాయెను. రా-అ-గారు, ఊర్వశీనరకాసురులను ఉత్తమపాత్రములుగాఁ బరిగణించిరి కాని యది వాస్తవము కాదు. దానఁజేసియే యీవిషయము తలక్రిందులైపోయినది. ఉత్తమపాత్రియొక వారాంగనను జెఱవట్టి [illegible]మునా? ఊర్వశియు నుత్తమపాత్రము కాదు. ఐనను, ఆమెకు ఆతనియందు వలపులేదు. ఎట్లైనను దప్పఁజూడవలయును. ఇట్టిపట్టున నుత్తమపాత్రమునకును నీగతియే పట్టును.

ద్రౌపది కీచకున కెట్లు చెప్పినదో విచారింపుఁడు.

క. మగలపేఁరుపనుంపక తమ
తగులముపాటింతు రెట్టి తగులంబైనన్
మగువల యొడలన యడఁగుం
దగవువిడిచి యడచిపడరు ధైర్యము పేర్మిన్. ౨౬౧

ఆ. ఇట్టులగుట యెఱిఁగి యెల్లభంగుల పరా
స్యంబు గొలుపోనియట్లుగాఁగ
నడచునీదుకోర్కి కనురూపమెట్టిద
యట్టిభోగభంగి ననుభవింపు. ౨౬౨

విరా—౨ ఆ

లోలుతవిషయము గర్హ్యముకావున నేవముపొడము చున్నదికాని పాత్రములఁబోషించుటలో నంతపొరపాటు కానరాదు. ఓకుమళ్ల అచ్యుతరావుగారు వ్రాసినంత యూచిత్యపుష్కలతయు లేదు. ' పేరునకైన నశ్లీలముచెంతఁబోక ' అని వ్రాసినారు కాని నిక్కువముకాదు. సీ. ' మనుగుడూసినదైన మగువపిఱుందు సోయగము ' అనునెడలను, మఱికొన్ని చోటులను స్వల్పముగా అశ్లీలదోషము కానగుచున్నది. ఎట్లైన యీభాగమును, రెండుపద్యములలోనెంతయు గంభీరముగ మధురముగ ముగించినాఁడని రా. అ. గారు తలంచుచున్నారు. ఇయ్యది సత్యమకాని 'వినూత్న విహారరసాబ్ధిఁ దేల్చెదఁగా' అని యూర్వశి పల్కుటయు, ' మెచ్చులిసూ అనీవింక న । న్నరవిందానన సత్కరింపుము మనోజానీక సంక్రీడలఁగా ' అని నరకుఁడు పల్కుటయు నేమి సొబగుగానున్నది? ఎవఁడైనను, ఇట్టివిషయమును వాచ్యమొనర్పుచో జుగుప్సను బుట్టింపకమానఁడు. ఇట్టి విషయమును వ్రాయవలయు నపుడు కవి కుంచించి వ్రాయుట యుక్తము. పొడిగించుచోఁ బోషింపదుశ్శకము. విరాట్పర్వమున బాంచాలీకీచకసంవాదము విపులముగాఁ గలదు. కథాప్రాశస్త్యమునుబట్టియు నచట మనమునకంతగా జుగుప్సయుదయింపదు.

తిక్కన నిర్వచనోత్తరరామాయణమున రంభారావణసంవాదము, వారివిహారవర్ణనము, హారవిలాసమున

మేనకార్జునసంవాదమును, కంకంటి పాపరాజు నుత్తరరామాయణమున రంభారావణ సంవాదమును, శుకరంభాసంవాదము మొదలగునవి పెక్కు లిట్టి ఘట్టములు, ఆంధ్రవాఙ్మయమునఁ జూపట్టుచున్నవి కాని వానియన్నిటికి నిట్టిదూఱు తగులుచునేయున్నది. ఇట్టి సంభాషణములఁ బొడిగించి వ్రాయుటకంటెఁ గుంచించి వ్రాయుటయుఁ బొడిగింపవలయు నేని కవుజాగరూకతతో నౌచిత్యమెఱిఁగి వ్రాయుటయుఁ గవి తప్పక యెఱుంగవలయును.

నరకుఁడంత దీర్ఘముగా నూర్వశితో సంభాషించినను దనను బట్టి యుచితిగానేయున్నది. అనేక స్త్రీలనేకవేణుల నెత్తికొని చనువానికి ముదిసరసములు సరసతా ప్రతిపాదకము లేకానగును. ఐనను సంతిపాడిగించుట నీతికి బాహిరము. కావున నీ శృంగారమంతయు మధ్యమరీతిగానున్న దని యనవగును.

iii

ఇందుధరోపాఖ్యానము– శ్రీనాథుని శృంగారరసము–పిల్లలమఱ్ఱి పినవీరన–బున్నపుబంతి– ఏటి పల్లికడ యిందుధరోపాఖ్యానము–క్షేమేంద్రుఁడు– ఔచితి–ఒగస్సాఘ పండితి రాజా–మమ్మటుఁడు–సోముని జలవిహారము–ఏటాపెగ్గడవారివిహారము–ఉషానిరుద్ధులు–ఉషాపాత్రోచితి–చిత్రరేఖ– చెలికత్తెయలు–ఏటాపెగ్గడ యోషు; చిత్రరేఖ–సోముని యనిరుద్ధుఁడు–ఏటాపెగ్గడ యనిరుద్ధుఁడు–సంవిధానము–కాలము.

ఇందుధరోపాఖ్యానము.

ఇటులీ రెండుచోటులను ఉత్తమమధ్యమముగా

శృంగారరసమును దీరిచి యిందుధరోపాఖ్యానమున మూఁడు త్రోవఁద్రొక్కినాఁడు.

ఈశ్వరుఁడు. పార్వతియు కేళోద్యానాదివిహారదేశము లందు దైతేయాప్సరో నికురుంబంబులతో విహరింపనేఁగి నారలఁట. అచ్చట

సీ. కిసలయంబులతోడఁ గెంగేలుపడఁబెట్టి
విరులపై నఖకాంతి విజ్జరాల్చి
తేఁటిఁగలకుఁడనూలీల గానుకయిచ్చి
గుత్తులఁ జాలిండ్లు గొలిచిచూచి
చలిగాలి నిశ్వాస సౌరభంబులసాఁగి
యళిపఙ్క్తిఁ గురులతో నలుకగిర్చి
పుష్పాళ్ల నెలగంపములు వియ్యమందించి
పూఁదేనెఁ జెమటల బుజ్జగించి
గీ. తొడలు ననఁటి కంబంబు మెడలుఁ బోఁక
బోదెలు నెలుంగులును బరపుష్టరుతులు
మాటలును గీరభాషలు మక్కళించి
చిగురుఁబోఁడులు వనకేళి చేయఁజేయ. ౫-౪౫

ఇటులు చేయఁజేయఁగా నొక్కర్తుక యేమోచేసి నవ్వి నది. ఇంకొకతె లతాసక్తచూచుకచేలాంచలయై మలంగి విడుమంచుఁ గేలుసాఁచినది. వేఱొకతె మొగము సగము వాంచినది. కొంతొకతె తలిరులు గోయుచున్నది. అపుడు

సీ. సుడిగొన్న చిగురాకు జొంపంబు గెంపారఁ
వలమీఁద మల్లికాదామమమఁచి
నిడుఁదతామరతూఁడు నెట్టెంబు చుట్టిపైఁ
బటికంపుఁగడియంపుభాగమరిమి

తానేయాత్రికవఁ గెందోన టను హత్తించు
మెఱచక్కఁగస్తూరి మెదిచిప్రాసి
పాయనొమ్ములనల్ల పట్టుపగిల్చి య
క్కొన యాకుపై వెండికోర వెట్టి
గీ. ధవళకేతకీధూళి గాత్రమునఁ జలిచి
మోకమామిడికొకకాంత మొక్కనిలిచి
యోషశిలోఁ జక్కసగిమునా కొసఁగుమనుడు
నద్రికన్యకతలవాంచె హాసుఁడునవ్వె.

ఇట్లయిన తరువాతి నడపు తెలుఁగుమాటజతసము, అపాంగవిలాసము, ముసుఁగువెట్టినమాదిరిమొగము, ఇంచుక వంచినసిగ్గు, ఇవన్నియుఁ బార్వతినిఁ దడఁబాటుపఁగా నీశ్వరునకు నాసపాటుగా నడపు చిత్రరేఖయను నచ్చరనెచ్చెలులుకూడ వచ్చుచున్నారలఁట. అపుడు,

క. ఆదేవుఁ డుతన సైఁబెపు గఁబ్బంపుగ సైలకన్యకనుఁ గీటంగాఁ
శెప్పనడిసటించుచున దుయఁ యచిఱునగవుతో సెక్రొమొక్కు చునిలిచెన్.
చ. నిలిచినచిత్రరేఖఁ గని నీలగళుండు మొగంబువాంచిన
గలకలనవ్వెసంబెక వికాసముతోఁ జెలికత్తెలింకసి
గ్గులపనిమానుమంచుఁ బాయి కొండడలింపన పొంగరోచులం
గలపెఁ బురారిశైలసుత కన్నులవెన్నెలగాఁ దుమించుల.

ఇటులు వర్ణించినాఁడు. ఇది పాలికుల శృంగారముగాని పవిత్రమయినదికాదు. పురాణదంపతులను శృంగారరసమునఁ జూనుపనెరాదు. వ్రాసితీరవలసివచ్చెనా వ్యంగ్యమర్యాదగా వ్రాయవలయును. లేదేని మిగుల రసాభాసమునకు హేతువు.

శ్రీనాథుని శృంగారరసము.

విశృంఖలుఁడైన శ్రీనాథుఁడునునింతకంటెఁ బచ్చిగా

నైషధమున వ్రాసియున్నాఁడు. అతఁడు శ్రీహర్షుననుసరించి నవాఁడని చెప్పికొన్నను కావ్యోపసంహారమునందు,—'భట్ట హర్ష మహాకవీశ్వరుండు కవికులాదృష్టాధ్వపాంథుం డొనర్చిన నైషధశృంగారకావ్యప్రబంధవిశేషంబును నశేషమనీషిహృదయంగమంబుగా, శబ్దంబనుసరించియు నభిప్రాయంబు గుఱించియుభావంబుపలక్షించియు రసంబుపోషించి యునలంకారంబుభూషించియు నౌచిత్యంబాదరించియుననౌచిత్యంబు పరిహరించియు......' అనివ్రాసియు.

ఉ. అవ్వలి దిక్కు-మోమయి ప్రియంబున నొండులతోడ ముచ్చటల్
ప్రివ్వ చనొక్క-కోమలి పరాకుననుండఁగ, ధూర్తుఁడొక్క-రుం
డివ్వల వచ్చినంచన మేయిన్ నునుసించు మెఱుంగుటద్దముల్
నవ్వుచుఁబట్టె దానిచరణంబులకున్నడు నైన మేదినిన్.

౬-౧౧౩

సీ. సర్వతోముఖపిపాసను దప్పివడియెదు
కామమోహనము నిక్కముగవలయు.

... ...

గీ. అనుచు నెయ్యంపు వియ్యాలు నల్లసల్ల
సరసనర్మోక్తిఁ జాతుర్య సౌష్ఠవమున
గోష్ఠిసలిపిరి సమలోనఁ గొంతప్రొద్దు
భోజనాగారపర్యంతభూములందు.

౬-౧౧౯

చ. లలనయొకర్తు కగ్గు కృకలాసముఁ జేరఁగఁ దెచ్చి, వంచనన్
నలునకుఁ గుంచెవట్టు నెలనాఁగపదద్వయమధ్యమంబునన్
నిలిపినఁగాలుప్రాఁకనది నీవియసీమకుఁ దోడిభామినుల్
గలకలనవ్వనూడ్చెనది గట్టినపుట్టముపాయశూన్యతన్.

శృంగార-నైష౬-౧౧౧

అనియిట్లు వ్రాసినాఁడు కనుమాలపుఁ దొత్తుల యిం
డ్లలో నొడలెఱుఁగక నడచు శృంగారముగాని యిది సర్వ
సర్వంసహాపతియైన నలుని యింట, అందును భోజనాగార
సీమల జరుగఁదగినదియా? ఇది శృంగారరసముకాదు. శృం
గారాభాసమంగముగాఁగల జుగుప్సారసము.

పిల్లలమఱ్ఱి పినవీరన — బువ్వపుబంతి.

ఈ బువ్వపుబంతినే వర్ణించుచుఁ బిల్లలమఱ్ఱి పినవీరన యెంత యౌచితిఁ బోషించినాఁడో యారయుఁడు.

సీ. చింపిపల్ల్యము తేటచేసెడి పనఁగావు
నెఱపైన కెందమ్మి రేఁకలుగాని
తెగినజందెము లేవు తెచ్చిపరచఁగావు
వినుఁడి విపన్న సేవియలుగాని
యాదుండుజములసట్టము పోట్లగనఁగావు
నమలి మూఁడుఁడు మోదకములుగాని
ఫేనపుంజము లేవు పెట్టినరసఁగావు
నీపావమాన ఫేనికలుగాని
తే. యంచువాచంయములు నవ్వ నబ్జముఖులు
నగు మనోవ్యాప్తిఁ జెప్పనందఱు యథేష్ట
రుచుల భుజియించి వార్చికర్పూరవీటి
కాసుగంధప్రసూన సౌఖ్యములఁ గొనిరి

కాశీ. ఆశ్వ. ౪. ౨౦౪.

ఇచటఁ బురుషులు స్త్రీలతో నేమియుననలేదు. పురుషులు తమలోఁదాము హాస్యములాడికొనుచున్నారు. అపుడబ్జముఖులు నగుచు మండెఁగలనియు సేవియలనియు మోదకములనియు ఫేనికలనియు నొడఁబడఁజెప్పఁగా వారలంద

ఱును యథేష్టరుచుల భుజియించినారు. శ్రీనాథుని యల్లరిని ఇంచుమించుగా సమకాలికుఁడుగాన పిసవీరన చేయింప లేకపోవఁడు. సమకాలికుఁడైనను అనౌచిత్యమని యెంచిన వాఁడువోలెఁ గనునుచితరీతిగా వ్రాసినాఁడు.

శృంగారరసమును అనుచితముగాఁ బెంచుట దాని సవమానించుటగాని పోషించుటకాదు. ఆపురాణదంపతులెంతపవిత్రులో వారి శృంగారరసమును నంతెపవిత్రముగా వ్రాయవలయును.

ఏతాపృగిడ యిందుధరోపాఖ్యానము.

ఈ యిందుధరోపాఖ్యానమును వ్రాయుటయందే తాత్ప్ర గడయుఁ గొంచెము సీమాతిగామియైనాఁడు. కవిత్రయము తదితరులవలె సంతవిశృంఖలముకాదు గాని వారివర్ణనలును బరిపూర్తిగా నేటివిమర్శకానుగుణములుగానుండవు. ఏలనఁగా వారును బూర్వతరకవ్యనుయాయులే. అట్లని యంతగా శృంగారరసవిషయమయి దుష్టముగా విజృంభింతురనరాదు. పుష్పాపచయకేళియందు ఎఱ్ఱన

మ. ఒకయేకాంతపుఁజోటఁ జంద్రిమణివిద్యుత్సంగతల్పంబుపై
సకలేశుండు విచిత్రకేళికలనఁ శర్వాణిసంప్రీతగాఁ
బ్రకటప్రేమనిరూఢలీలవిహరింపం గోరియొక్కింతయా
త్మకుఁడయ్యెంగుసుమావకీర్ణమధుపస్తోమాభిరామాకృతిఁ.

వ. అమ్మనోహరవిహారవిన్యాసంబునందు.

సీ. కంఠకాళిమ తనకంఠంబునకు నూత్న
కస్తూరికాదీప్తి విస్తరింప
నాఁపలఁ జందురుఁ డమృతబిందులఁ దన
యలకలఁ జీని పువ్వులను దొడుగ
ననతంసనిశ్వాస మల్లనఁ దనయాన
తంసోత్పలమునకుత్కంప మొసఁగ
నంగదమణికీర్తులలమి యొప్పగుదన
భుజములకాంతికిఁ బ్రోదిసేయఁ

గీ. గపెఁకఁగారమేశ్వరుఁడు తన్నుఁగౌఁగిలింప
సతని కోర్కెవ్యపదేశి నోలాడుచున్న
సునతర సచ్చిక వాక్యములనలు
నంబనసు రేంద్రుమాఁడు రంబాంగనిగొ.

౭-౭౦

ఇట్టులు వర్ణించినాఁడు. మూలమున నీవర్ణనమేమియుఁ గానరాదు. నాచనసోముఁడు స్వతంత్రముగాఁ బొడిగించినాఁడు. ఎఱ్ఱాప్రెగడయాతని ననుకరించినాఁడు. లేనియెడల నీతని నే యాతఁడనుకరించెననుకొందము. సోమునిశిల్పము ఎఱ్ఱాప్రెగడశిల్పమును దులఁదూఁగుచున్నవి. ఒకదృష్టితోఁ జూచిన సోముని దెక్కుడుగానున్నది. మఱియొక దృష్టితోఁ గాంచిన యెఱ్ఱాప్రెగడది యెక్కుడుగానున్నది. కాని యౌచిత్యము చెడినది.

క్షేమేంద్రుఁడు-ఔచితి.

ఇట్టివిషయమునే సరిగా క్షేమేంద్రుఁడు తనయౌచిత్య విచారచర్చయందు.

(౧) ఊరుమూలనఖమార్గపఙ్క్తి-
స్తత్క్షణం హ్రుతవిలోచనోహరః
వాససః ప్రశిథిలస్య సంయమం
కుర్వతీం ప్రియతమా మవారయత్.

ఈయంబికాసంభోగవర్ణనమునందు పామరస్త్రీలకుచితమైన సిగ్గులేమి గోగ్త్రులచేనొప్పు పండొడల మొదలులచే దనిసినకనులుకలవాఁడని భగవానుఁడు త్రిజగద్గురు వగు త్రిలోచనుని, వర్ణించుట వలనఁ బ్రబంధార్థమనుచితమని చెప్పినాఁడు.

జగన్నాథపండితరాజు.

(౨) జగన్నాథపండితరాయలునురసగంగాధరమునందు- ప్రకృతివిపర్యయముదోసము. ఎల్లనినఁ గుమారసంభవమునం దుత్తమదేవతలయిన పార్వతీపరమేశ్వరుల శృంగారవర్ణనము. ఇదితనతలిదండ్రుల సంభోగవర్ణనమువలెనే కడుననుచితమని వక్కాణింతురు.

అనివ్రాసినాఁడు.

---

(౧) అత్రాంబికాసంభోగవర్ణనే పామరనారీసముచితనిర్లజ్జ సజ్జనఖరాజివిరాజితోరుమూలహ్రుతవిలోచనత్వం త్రిలోచనస్యభగవతస్త్రిజగద్గురోః యదుక్తం తేన అనౌచిత్యమేవ పరం ప్రబంధార్థః పుష్ణాతి.

(౨) "ప్రకృతివిపర్యయోదోషః॥ యథాకుమారసంభవే ఉత్తమదేవతయోః పార్వతీపరమేశ్వరయోః సంభోగశృంగారవర్ణనం। ఇదం పిత్రోస్సంభోగవర్ణనమివ అత్యంతమనుచితమ్" ఇత్యాహుః

మమ్మటాచార్యుఁడు సంభోగరూపంబగు రతి ఉత్తమదేవతావిషయకంబుగా వర్ణింపరాదనియు స్త్రీసంభోగవర్ణనము జననీజనకుల సంభోగవర్ణనమువలె నత్యంతమనుచితమనియుఁ గావ్యప్రకాశమున వివరించినాఁడు. ఇటువనే యాయాయుస్థలములందు ఆలంకారికులు స్త్రీ వర్ణన మంగీకరించియుండలేదు. ఈవర్ణనము క్షేమేంద్రుఁడుదాహరించిన కాళిదాసుని శ్లోకమునకన్న మృదువుగానున్నను బాహ్యసంభోగవర్ణనమగుటచే ననౌచిత్యమునకుఁ గొంచెముగుఱియగుచున్నది. ఔచిత్యముపోషింపఁగవి ప్రయత్నింపవలయును. ఈ ఆలింగనాదులనే కొండొకగతిగా నుచితములుగను జేయనగును. అనౌచిత్యముకంటెఁ గొండొకచో రసభంగమునకుఁ గారణముకాదు.

(౧) ఉపనిషత్తు బ్రహ్మము నెట్లు ప్రతిపాదించునో ఔచిత్యము రసము నట్లు ప్రతిపాదించునని జగన్నాథపండితరాయలు చెప్పినారు. ఈవిషయమును గవి మఱవఁగూడదు. మఱచెనా జుగుప్స పుట్టించును.

సోముని ఉపసంహారము.

పిదప నాచనసోముఁడు జలవిహారవర్ణన మొనరించినాఁడు. (౨)

---

(౧) అనౌచిత్యాదృతే నాన్యద్రసభంగస్య కారణమ్
ప్రసిద్ధౌచిత్య బంధస్తు రసస్యోపనిషత్పరా. రసగంగా-౫౨.పుట

(౨) నిర్వచనోత్తరరామాయణమునందలి సీతారాముల
వారివిహారవర్ణనములోఁ బోల్చిచూడుఁడు.

చ- తరుణుల—౫—౫౯— మొదలు—ఊ—చెందొవ——వఱకు

ఈపద్యములలోను నచటనచటఁ గొంచెము శృంగార రసమెక్కుడుగా నున్నది.

ఎఱ్ఱాప్రెగడవారివిహారము.

ఈభాగమునే యనుకరించుచుఁ బ్రబంధపరమేశ్వరుఁ డగు నెఱ్ఱాప్రెగడ వింతరీతిగా జలవిహారమును వర్ణించి నాఁడు. ఆతఁడు తరుణుల వీరమద్దియలతోఁకున సిరిని జిందఁవందఁజేయించి క్రొన్నురువులతోడ నాఁచులు నూలుకొనఁగానిత్తంబపంక్తిపై విటులమాడ్కి విరిపూలను వీఁడిన యలకంబులను, దెఱఁగిపైఁబడఁజేయ నీయలేదు. జక్కవలజోడుల నచటనో జోడుగాఁజేయలేదు. ముత్తియపుఁబేరు లనుదెగనీయలేదు. ఇవన్నియు సకలస్వాభావికములు. నావికుఁడొక.నావ తేరఁగాఁబురాణదంపతులం దెక్కినారు. అచ్చరలుకూడఁ జనినారు. వారు తెప్పవాహము చేరఁగాఁ బురాణదంపతులు సూచుచున్నారు. అచ్చరలట్లు తేఁకువలు లేని మాధుర్యమున విచ్చలవిడిగాఁ దిరుగుచున్నారు. అప్పుడు, పార్వతీపరమేశ్వరులును జలావగాహన మొనరించిరి

“ఉ. నావికనేత మైపృథుఘనస్థిరతంపనరాయ పోతముౘ్
దేవియుఁదాను నెక్కి శివదేవుఁడు దేవవధూవిధూతసం
భావితచానురానిలముపైఁ బొలయంగఁ బరీయకేళిలీ
లావిధిఁజూచుచుండె మృదులస్మిత దీప్తులమోమెలర్పఁగన్.

క. అచ్చరలు తత్పరివాహము
సొచ్చి భవానియును భవుఁడును జూడఁగ వేడ్కన్
విచ్చల విడిగాఁ దిరిగిరి
మచ్చికఁ దేఁకువలు లేని మాధుర్యమునన్.

సీ. తాళితకస్తూరికములగు కుచముల
క్రొవ్వలనఖపత్త్రీలు మెఱయు
విశ్రుతాంజనచారుపిధనంబులగు నేత్రి
ములకట్టు కెంపు రేముల ధగింప
గళితతాంబూలరాగము లను పెంపొ
రములవంతిక్షతిరేఖ నదేయు
నాక్షిప్తతిలకంబులగు ఫాలములనాట్రి
లంబంబులగు కుంతలములు పొదువ.

గీ. సన్నవస్త్రపు పెంపులూరుల జఘనములను
నంటనాడుచు జిగిమెక్క యనదుఁగాను
నందు నెత్తురు కాంతి నిండార నంబు
సేకపంక్తిని వ్యాప్తిఁ జేసెఁ జెలువగము.

క. పరమేశ్వరుఁడును గౌతుక తరళితుఁడై యోషిడిగ్గరన్నుఁ దయకరమున్
గరమునఁ గైకొనితో యాంతి తరముఁ బ్రవేశించి సిద్ధసంపతులలరన్.

సీ. తెలమీఁది యొంటి క్రొన్ మ్రోఁకలతో సొంపు
తరఁగలు పొంగి యూరి దాటి క్రిందంగ
సుమబిన నిదుర కెంపు జపు లను ముదురంగ
డిననాఁ మఁడీఁ తెలుఁ జనఁగొనంగ
నఖచందురుసక్రొత్తి మెఱుఁగులు సంగ తెఱ
కల్లయచ్చ తెలుపులుఁ గలయఁ బూనఁగ
నతిరిక్త క్రొన్నలుపు నింపగు నల్లకల్వపు
వ్వులనిండుజిగియును కెలిమి సేయ.

గీ. నంగమున భూతి పాలుపుగ నంగములు గ్ర
మిగులఁ దెలుపెక్కి మొగిచిన మీఁదికంటి

జెప్పపద్మరేణువులట నొప్పమిగిలె
నభవునకుగంగసలిల విహారలీల.

తరు.- అలరుపుప్పొడిపసుపార్చి మృణాలహా
రంబమర్చి కహ్లారంపు టీక
లలకలసలికి కర్ణావతంసకమున
నభినవహారవంబర్పించి కేల
నెలతమ్మికేళికై యిచ్చెఁ దేటి
యొసకపుటులివున నింపులువలికి
వెలితనంబునగంగ చెల్వపార్వతికిఁ
జేసెసత్కృతులెల్ల శ్రీసొంపు మెఱసి.

క. విజయాదిసఖీజనులును। త్రిజగన్నుతుఁడైన దేవదేవుఁగనకోత్పం
గజలంబులఁదేల్చిరి తా। లజకనుగీటంగఁ బ్రణయలాలసలీలన్.

క. అచ్చరలును సర్వజ్ఞుని। యిచ్చ యెఱిఁగి కడపి భక్తియొప్పంగ రయం
తోప్పిలితగంధసలిలస।ముచ్చయములముంచిరాప్రముఖమున నెమ్మిన్

వ. ఇవ్విధంబున వినోదించి సరత్ప్రవాహంబు వెలువడి విశ్వే శ్వరుండు హృదయేశ్వరియును దానును నభిమతనైపథ్యంబులు ధరి యించి యలంకృతులైనగణపుంగవులు నంగనాసమూహంబులు పరి వేష్టింపఁగొంతసేపు గంధర్వాప్సరఃప్రయుక్తంబైన సరససంగీతం బవధరించి మధురావలోకనంబులఁ గృతార్థులఁజేసె నయ్యవస రంబున,”

అని యెఱ్ఱాప్రెగడ రచించినాఁడు.

“నీరు ఎదలందు కస్తూరినిఁబోఁగొట్టఁగా గోరొత్తులు మెఱయుచున్నవి. కాటుకజిగిసిరివెలరారు కనుల కెంపులు లేమినొందినవి. తమ్మకెంపుపాయఁగా వాతెఱలయందుఁ బల్గొత్తులు కానుపించుచున్నవి. నుదురులందు బొట్టులు పోవఁగా నచటఁదడియుట చేలా వెక్కున ముంగురులు

ముసురుకొనినవి. పెక్కుండులయందును దొడలయందును స
న్నవలిపెములంటుకొనినవి. అసదుకొనునందు నెత్తురు నిం
డారినది." ఎంతసౌహార్ద్రముగానున్నది! ఎంతస్వభావసిద్ధము
గానున్నదో చూడుడు. నా్నాచమొనరించిన నిటులుకదా
యుండును. నాచనసోముని శిల్పమునకన్నసీశిల్పమునకుబ్రతిభ
యెక్కుచున్నది. అచటఁ బాంఛాలీబలము భావమునుమ్రింగి
వైచినది. ఎఱ్ఱాప్రెగడ కవితాభ్యాసము పొందిలికివన్నె
వెట్టుచున్నది.

పిదపఁ గొంకుకలెర తూచ్చెను యూశోదును తనయాడఁడిగ్గి
ప్రియ కరమునైకొని తోటయాలెరమును బ్రవేశించినాడు.
అప్పుడు తలమీఁది యేటిలెరగలమించుతెరఁగలు తాక్కను
చుండ సడలినసిసుక కెంజడలును ముసురుబండిన నాఁదుడీఁ
గలును బెరఁగొనుచుండ, సూచందురుని క్రొత్తమొలుఁగులు,
అంచతాక్కలయచ్చతెంలఫుంలఁగలయఁబడనక్రితిక్రొన్నలుపు,
నింపగు పల్లకలువపువ్వుల పింఛడుయుఁజెమిసేయు, మేని
యందలిబూడిపోలుపుఁ గొంక్రితి ముసుగులఁ దెలుపక్క
సది. ఈశ్వరుని మొగిచి పిరాఁదికరిగొప్పయందు తమ్మిపూ
వ్వాడికప్పినఁడు. అప్పుడు గంగ (ఉదకము) సవతియగు
పార్వతికి, పుష్పాడిపసుపార్చి మృణాలహారముమర్చి తెల్లకలు
వాశ్లేకుల నలకలఁజేసి కైరవమును గర్భావతంసకముగా
సర్పించి చేతికెలతమ్మినాటకై మొసఁగి లేఁదేటరవళియను
మిఠచేనింపులుపలికి సాకతమిచ్చినది.

ఈ భావము లెంతమనోహరములుగానున్నవో విచారిం పుఁడు, జలవిహారమనఁగనే నీటిలోదూఁకుట, తామరలఁ ద్రెంపుట పద్మముల స్తనములందుంచుట, జక్కవదోయిని జనుదోయినిజేర్చుట, యొకరిమీఁద మఱియొకరు నీరుమి యుట వస్త్రములనూడఁదీయుట నీటిలోమునిఁగిపట్టుకొనుట యివిసాజముగాఁ దోఁచునవి, వర్ణించునవియును ఎట్టిన సాధారణకవికాఁడు. సంబంధములన్నియు విచారింపక పద్య ములవిసరఁడు. జలావగాహనమొనర్చునది పార్వతీపరమేశ్వ రులు. ఈశ్వరునకు, జలమునకుఁగలసంబంధము గంగారూప ముగాఁ గనుఁగొన్నాఁడు. తనభార్యయగు గంగ, సవతికి, సత్కృతులుచేయునని యెఱిఁగి సత్కృతులుచేయించినాఁడు. ఇట్టి మనోహరమగుశిల్పము, ఇతరులకుగోచరింపదు. గోచ రించుననుకొనినను, ఇంతరసపుష్టినెవ్వఁడు చేయలేఁడు. (కా వుననే నాచనసోమునకీవలివాఁడైనను) బ్రబంధపరమేశ్వరుఁ డగు నెఱ్ఱాప్రెగడ కవిత్రయానన్యత్వమును దనకుఁగూ ర్చుకొనినాఁడు.

పిదప, "సర్వజ్ఞుని యిచ్చనెఱిఁగి యచ్చరలుకరయం త్రసమూహములచే గంధసలిలములనాటపేరుగా నెత్తిముం చినారు. అదియంతయునీశ్వరుఁడుచూచి వినోదించినాఁడు."

కల్పనయనిన నిట్లుండవలయును. ఈశ్వరుఁడు మనకిపు డీశ్వరుఁడుగాఁ గానఁబడుచున్నాఁడు. అంబికయంబగాఁగా

నుపించుచున్నది. శృంగారరసమును నిట్లుపవిత్రముగాఁ జిత్రింపవలయుఁగాని యింకొకమాదిరిగానగుచో జుగుప్సాకరమై రోఁతపుట్టించును.

నాచనసోముఁడు,—'కొలఁదితెరఁగలు, డాలులు,—అంబురుహము, మొగము—షట్పదములు, అలకములు—సుడి, పొక్కిలి—వేడుకచేయఁగా నెలఁతుక సంగడిచేఁ గమలి చదలంటు మిన్నునీరిపైఁ గొలిచి, జక్కవల జోడును, చనుగుబ్బల జోడుగా భవానిచేఁ జెప్పెననియు, కరపంకజమున, నొకపంకజముంచి వదనపంకజమును బరిమళవశమున మోపుచు దొంతితామర చూపెననియు, ఈశ్వరుని విషయమై.

చ. కరఁగిన పుత్తడిం గనకకందుకకాంతి వెలుంగుచున్నలం
బెరిగిన దొడ్డతుమ్మియపుఁ బేరులు వాయఁగ మన్మథాంకముల్
దరుణుల నంబికావిభుఁడు దార్కొనుచుఁగను చాటుమాటుగా
దరఁగలుచిల్లి కరవితానము మానము గావఁ డుండునే

యనియు వర్ణించినాఁడు. ఈవర్ణనము లాదిదంపతుల యెడ నెంతయనుచితములో పాఠకులెఱుంగకపోరు. ఎఱ్ఱాప్రెగ్గడయో, 'అచ్చరలు కరయంత్రసమూహముచే నాటనెపముగా గంధసారజలములనెత్తి ముంచినారు; ఈశ్వరుఁడీయాటఁజూచి వినోదించుచున్నాఁడు." అని పాత్రోచితి నెంతయు సేకరించినాఁడు. నాచనసోమనాథుని నెఱ్ఱాప్రెగ్గడ యనుకరించినను, ననుకరింపనిరీతిని, ననుకార్యముకంటె నెక్కుడుగను వ్రాసినాఁడు. జలములోఁ బోవునపుడు నావ

లేని యెడ నాతనికి బాగుగా లేదు అచట రసము చెడు బూర్తియుండదు కాబోలు. కావున నొకనావికుని చే నోడ యొకటి తెప్పించినాడు దానిపై నాదిదంపతుల నెక్కించి నాడు. పరిజనులందరిచేత వారికి వేడుకబుట్టింపగాబోలు నీటిలోనుంచి తేల్చి యాడించినాడు. అపూర్వముగా సంభవించిన వారివిహారమునకు వచ్చుచున్నదని పసుపార్చుటలో నుగాగల సత్కృతులను గంగచే జేయించినాడు. తరువాత నచ్చరలు వసంతోత్సవము చేసికొనగా ఈశ్వరుని వినో దింపించినాడు. ఇచట వర్ణన యెంత సామగ్రిముగాను న్నదో సోయగపు జలకేళియందెంత సామగ్రిలేదు. పినాకిని నదిలో నేత్రాంప్రగడ కాలమున బ్రభువులుగానున్న వెల్ల నావలలో బ్రయాణము చేసి యుండుటగాని యొండొకట గానిచూచి మనము నాశ్చర్యపడి యుప్పొంగిన తాగూరి వారితో నౌకలమీదజని యనుభూతుడై యిటులు వర్ణిం చియుండును. అటులారేదు వెళ్లియుండడేమోయని సం కోచింతురేని కవితాప్రవాహము నామహాముహానుడు పెద్ద మోడమీదనే నేటికిపోవుచునే యున్నాడు. ముందును బోవగలడు.

పినాకినీనదీజలంబున నేమి కొండకోనల నేమి స్త్రీలు స్నానము చేయుచున్నపుడు పసుపార్చుట పండ్లోసగుట మొదలయినవన్నియుజూచిగాని, లేక తానే పత్నీద్వితీయుడై స్నాన

మొనరించిగాని యాయనుభవము నెంతయుఁ జక్కఁగా నీనిఘంటువునఁ జిత్రించియుండును. ఇట్టిస్వాభావికవర్ణనము మఱియొకని కనుకరింపఁగా రాదు. ఇఁక మనమీ పురాణ దంపతులవద్ద సెలవుగైకొని నవీనదంపతులగు నుషానిరుద్ధులఁ జూడఁబోవుదము.

ఉషానిరుద్ధులు

ఉషానిరుద్ధపరిణయమును మూలమునెంతవట్టు నాచన సోముఁడనుకరించెనో నాలుగవ విమర్శమున మీరు కాంచఁగలరు. ఈయుషాపరిణయమున కందుధరోపాఖ్యానము బీజము చూతము.

"వ. మఱియునుం గొండలు తెలినలు పలు గొంగొంగ గొబకంతు క్లైవడి విపింబించు నెకమ్మ్రడాని సుఖపికాసంబు విలాసంబునకు విలాసంబౌనంగ నెసంగిన యాసహాటుచే నాసన్నసమాసీనలై బాణాసురకన్యయగు నుషాకాంత యిట్లని పితగ్గొంచు

సీ. సల్లాపసరసుధాసారంబు చెవిఁగ్రోల్వఁ
జెలికత్తెఁ బుచ్చి మెచ్చించువారు
నాసంపముకిరంప మందంపఁబైఁ జింపఁ
గడకంటి చూపులఁ గప్పువారు
సుర్మ్యంబు బింబముక్తావిభూషణములు
ప్పతెలంగఁజే చేతఁబట్టువారు
మఱపు మున్నిటిలో మానసంబులు దేల
భిగియారు కౌఁగిటఁ బెరయువారు

గీ. బాలయలుకఁ బాసి తేల్చినఁ బొందువారుఁ
జతురతరవిహారంబులు సలుపువారుఁ
బ్రిథమ జన్మంబునందెంత భాగ్యవతులొ
మగలుమన్నింపఁ జెంపారు మానవతులు.

వ. అనివిచారించి చెలికత్తెలతో వెడలనాడుటయును.

బీజత్వమునకుఁ దగునట్లు పార్వతీపరమేశ్వర విహార వర్ణనము కొలఁది శ్లోకములలోఁ జక్కఁగా వర్ణింపఁబడియుండఁగా, నిందుధరోపాఖ్యానమని పేరుపెట్టి దానిఁ బెద్దకథచేసి వైచినాఁడు. కథ చదువుచుండఁగా నిందుధరోపాఖ్యాన మెంతకథయో యేమియోయని తోఁచును. ఈపద్యములు చదువనోఁగాయకన్నఁ దోడిమొమెక్కుడైనదని మనకుఁ దోఁపకపోదు, అదియటుండె.

తరువాతఁ జలికొండమూలగు పార్వతి విని 'ఇంతవంతఁకుబనియేం? మనోభవునిపట్టముగట్టుకొనంగఁజాలుజాణఁడగుమగనిఁ గప్పుంగిటనెల్లపుడు గొనియాడెదవు.' అనిబుజ్జగింప, నుమ 'మగీయవాంఛితము తెల్లముగా నొడఁగూడు నంటివెన్నఁడబ్బునో యాంతిమ్మనిన, నంబిక, 'రామను, ఔరా! (౧) వలరాచవేగిరమని నవ్వి యిట్లులన్నదఁట. "వైశాఖశుక్లపక్షంబునందు ద్వాదశిదినాంతవేళ, సౌధము మీఁద నిన్నుమదనకేళికిఁ గలలోన నెవ్వఁడు కదియునో యాతఁడు నీమగఁడగును." అనిచెప్పఁగావిని మనమునన్నున్న మనోరథ మొడఁగూడినట్లు సంతసించినదఁట. ఇందులకై వచ్చినాఁడోయన నీశ్వరుఁడుడుపాగిరిజాసంవాదానంతరమునఁ దమయావాసమునకుఁ బోయినాఁడఁట. ఎట్టిన యాతని ననుసరించినను, నిట్లులువ్రాయలేదు. పార్వతీపరమేశ్వరులు,

(౧) ఇట్లంబికయనుట యనౌచిత్యము.

ఉమకుఁ గ్రామము ప్రతిష్ఠించుటకై వచ్చినటులు సోమనవ్రాఁతలోఁ గానుపించుచున్నది. అటులుండుటతగదు. వారివిహారము యాదృచ్ఛికము. దానివలన నుమకాయభిప్రాయము తట్టినది. ఎఱ్ఱాప్రెగడ, ఈవిషయమును చక్కఁగా వ్రాసినాఁడు చూడుఁడు.

గీ. —అంబనసురేంద్రముకుటాఁతురింపాఁగనిరొ.

క. కనకోర్వుఁలంకరింపఁగ
మనసిజరాగమున ముగ్ధమానసమున నా
య్యనఁబోఁగఁ జక్కఁగఁగన్నియ
తనమున నెంతయును భ్రాంతి తనుఁబొదివికొనన్.

వ. ఆత్మగతంబున ... ...

క. తగుమగనిఁ బడసి కౌఁగిట
సొగియుఁగనుటగాదె యారయజోటికినధికం
బగుభాగ్యఫలము నాకిం
పుగ నింకెన్నఁడొకో యిట్టి పోఁడిమిగలుగున్.

చ. జనకుఁడు మూఁడులోకముల సన్నుతికెక్కిన మేటిసంపదం
పసరినవాఁడు, మాకుఁగల దైవము పర్వతకన్య, కన్యనై
యొనసినభక్తినైఁ గదిసియోఁ బరమేశ్వరి నాశ్రయించినన్
ననుఁగృపఁజూడకంబ కరుణానిధి యూరక యేలనుండెడున్.

గీ. అనితలంప రుద్రాణియయ్యబలతలఁపు
తనతలంపునఁ గనుఁగొని కనకరమునఁ
జిత్తమలరంగ నల్లనఁ జేరఁబిలిచి
యిట్టులనుఁ బన్నంబున కింపుమిగుల

ఇటుతర్వాత నే వారివిహారమును వర్ణించి యీశ్వరుని యథేచ్ఛముగా స్వావాసమునకంపినాఁడు. నాచనసోముఁడు జలకేళీమధ్యముననున్న పార్వతి యువతితో మాట్లాడి పంపి

నటులు వ్రాసినాఁడు. ఆజలకేళి యాఁగి కొంచెముసేపు ప్రసంగించి యావలికిఁ బంపివైచుట యంతబాఁగుగాలేదు. మఱలఁ గథ కలుపనెంచి యీక్రిందిపద్యముల వ్రాసినాఁడు.

క. వనకేళీజలకేళీ
వినోదములఁ జేసి తనిసి వీణావేణు
ధ్వనులును గాయకపాఠకు
నినాదములు వినుచుఁ దూర్యనిస్వనములతోన్.

వ. పురంబునకు మరల నానతి యిచ్చి నిర్గెఱఁగిన

క. దివసావసానమున భవ
భవానులుం జెలులుఁ దురగభద్రేభరథా
దివివిధయానములమరం
దివిఁగొందఱు నడువ నరుగుఁదెంచిరిపురికిన్.

ఈయిద్దఱుకవుల కూరుపులలో నెఱ్ఱాప్రెగడదియే మేలుకూరుపుగా నున్నది.

ఉషాపాత్రచిత.

పిదపఁ గొన్నినాళ్ళుగడచిన తర్వాత, నొకనాఁడుసూర్యుఁడస్తమించిన తరువాత మేడమీఁదఁజెలిపిండు మెండుకొనఁగా నేకాంతనిద్రలోనుండఁ గుమారుఁడొకఁడేమోచేసినాఁడఁట. అంతలేచి యుషనయనోద్దీప్తాశ్రుసిక్తాస్యయయినదఁట. ఎలుగెత్తి యేడ్చెనదఁట. తనకుఁదొలుసమరతనిశ్క్రమైనదనిదురటిల్లునఁట. "కులమిటుదూషితమగునేచెలులు నగఁదవగుణంబుచే"నని వగచునఁట. ఈవిషయము నిటు క్రిందిపద్యముల రెంటిని వ్రాసినాఁడు.

శా. ఆశ్రైతేయతనూజ నింగివడఁగా హర్మ్యంబుపై నొక్కనాఁ
డేదిక్కుం జెవిఁబెండు మెండుకొనఁగా నేకాంత నిద్రాపరన్
మోహింపంగలలోఁ గుమారుఁడొకఁడేమో చేసినన్ దాన్ని పెం
పేర్పన్ గ్రన్నన మేలుకాంచి నయనాశ్రుల్ గ్రాఱ్రిసి క్రొన్నవ్వు.

క. ఎలుఁగెత్తి యేడ్చెనసకుం
దొలుసమున నిక్కమైన పురుషునిఁ గాంచెన్
కులమును దూషితమగునే
చెలులు నగింపనగుణంబు చేసనని వగచెన్.

తొల్లిఁ దాను పురాణదంపతులు విహరించుచుండఁ గం
దరగోళ్ళముపడి సిగ్గువిడనాడి, తనకునట్టిపోఁడిమిపుట్టునా? యని
వాజాఱ విడిచి యంబికచే

గీ. కన్నెగి నైత ఘసక్షిపత్నం నగిం
గావ్యా పదినాంతవేళ సౌధముమాఁ
మదన ఖికఁగలలోనఁ గి యునన్ను
నెవ్వఁడాతండు మగఁడు నెకంపున న.

అని చెప్పఁబడిన యుషయేనా యీామె? రాకుసమహారాజ కన్య కావున మఱచి యుండును. తనకామావస్థఁగూడ మఱచు వారలుందురా? యుందురేమొ! ఉషయేయున్నది. తనకామావస్థ మఱచిన యుష శృంగారరసమున కేమి యుపయోగించును? మహారాజులబిడ్డలకు సహజముగా మదనావస్థ యుండదేమో! చెలులందఱుఁగూడి గోరంతలు కొండంతలు చేయుదురేమో! అదెనిక్కువమే యగును. ఈమందమతియగు నుషకుఁగొంతసేపటికిఁ జిత్రరేఖయిటులు మనవి చేసినది.

చ. ఎఱిఁగితి నీ తెఱంగు వినుమిందుముఖీ యొక నాఁడు మున్ వసం
తమును గూడియాడఁగ సుధాకరశేఖరు కాంత నీ మదిన్
నెఱసిన కోర్కెఁ దీర్ప నొక నేర్పరి నీకలవచ్చు నంతకుం
బతియె వెవో దినంబును సుధాభవనంబునఁ బ్రొద్దుఁ జూపెఁగన్.

క. మఱచితిగాక లతాంగీ
కలకంఠునితోడ నాఁడు కాత్యాయని నీ
నెఱ నెఱిఁగినాఁడు చెప్పిన
తెఱఁగిదె సముకూరె నింక దిగులేమిటికిన్

అనియిటులు చిత్రరేఖ తెలుపఁగా నప్పాటి చిత్తంబున నాటంబయిన పరిభవాభిమానము విరిసినది. అప్పుడుకన్నీరు దుడిచికొని కొనలుసాఁగు కోర్కులు గులుకు తలంపులఁ దమ కంపుమొలకలు వొడముఁగడమువడినలజ్జ కడకన్నులు బెర యనున్నదఁట. అప్పుడామెకు వెంటనే మదనావస్థలు చాల వట్టు కలిగినవి

తు. పరపయ్యెం బరిభోగవాంఛ పవనం బాలయ్యె నివాళ్ళటుల్
పొరపయ్యెం జలు గాల్కి వింతనగపుం బ్రోవయ్యె నాలాపముల్
నెరపయ్యెన్ స్మరనానలంబు నవసన్నీరయ్యె నాలేపముల్
సొరపయ్యెం బనువల్లి బాణసుతకున్ సోలింతలం బూలుచున్.

క. లోఁగిటికి రాని రూపము
కౌఁగిటికిన్ రాని పొందు గారింపంగా
మూఁగిన కుసుమశరంబుల
చేఁగలకఁగంటె నతివ చిత్రంబంతన్.

ఇటులు హృదయంబున మదనానలంబు గదురఁగాఁ జిత్ర రేఖతో నామె యిటులు నొవ్వుచున్నది.

చ. ఉడిగి మనంగి నైమఱచియున్న తఱింగలలోనఁ జేరి నా
కడిమగవాఁడొకో యనుచుఁ గంటఁగ మేల్గనుచో నతండయి

ప్పుడు మగడంచుఁ గోరెట్రకుఁబోంకుగ! జెప్పితిఁ ముల్లుపుచ్చితో
ట్టవచిన చంపమ గొయ్యఁ గమలానన యీవిరహానలంబునకే

అనిచెప్పి వీధిభాగవతములో సత్యభామ పున్నాగరాగములో 'నేతాళలేనే' యనుపాట నూఁడవ కాలములోఁ బాడిపట్టులు పాడినది.

ఇట్టులు పాడి చిత్రరేఖతో,

క. నీమునిచినముడి విడునఁగ
నేమెవ్వగు నేటికింక నీ సౌభాగ్య
శ్రీమహితుని బతిఁగాఁద్వం
గాఁ మున నెకింతెఁ జెలియు గలదే చెపుమా.

అనిబట్టు పొగడుచుపొగడఁగాఁ చిత్రరేఖ కలలో నీ స్ఫష్టఁ బడిన నేర్పరి ప్రముచ్చు నెఱుంగుదేవి యాతనిరూపము, అన్వయము చరిత్ర చెప్పుమనుడలఁ దీసికొని వచ్చెదనన్నది.

అనవినియుష

క. కలలోననఁగన్న రూపముఁ
గలలోనన కౌఁగిలింపఁగంటిఁ జెప్పనా
లలనా నీపలుకుల నో
లలనాడితిఁగాని పతిఁదలంప నెఱుంగన్.

క. ఏసంపతులకుఁ బోడ మెనో
యేదేశమునందుఁ గీర్తికెక్కినవాఁడో
యేజసవాఁడో యెఱుంగను
మేదిని నిత్తెఱఁగు కూరిమియాఁగలదే నీ.

అని చెప్పి తెల్లఁబోయినది. ఇట్టులుకలలోఁగాంచిన బడిన రూపమునకై మదనావస్థలుమొదటినుండి యుపోత్తమావ

స్థదాఁకనపుడే యనుభవించు నుష కలలోనుండి యులికిపడి లేచి తనయూలువుపోయినదని యెలుగెత్తియేడ్చి గోలపెట్టి నది. 'మాతండ్రికొలువులో మానినీతిలకంబ! రమ్మను నా పేరువమ్ము వోయె, 'నల్లపాల్లెలుఁగనినాకులంబను మంచి మముఁగుఁ జీరకుఁజాలమైలసోఁకె, ఇఁక నేనుప్రాణాన నుండుట నమ్మకములేదు చెలిమి మఱవఁదలంపుము' అని వెక్కివెక్కి యేడ్చినది. ఇట్లు శీలభ్రంశముచేసెనని తలఁచు రూపమేశీల ముచక్కఁజేయువలసివచ్చినది. ఇదియేముల్లు పుచ్చి కొట్టు డచిన చందము కాఁబోలు.

తనప్రాణముఁగూడఁ బరిహరించునంతటి శీలభ్రంశము చేసినవాఁడు, చిత్రరేఖ, 'మఱచితివి; అంబికనాఁడు చెప్పినమాట కిది తెత్తి' అని తెలివిడిచేయఁగాఁ దెలిసికొని వానియం దెక్కడలేని ప్రేముడిగొనుట యేమి సాజము? చిత్రరేఖ తెలిపినతరువాతఁ గలలోనిరూపము కన్న భిన్నరూపము కానుపించుచున్నదా? లేదు. ఆ రూపము, ఎట్టిదైనను దనను మొదలనే యాకర్షింపవలెను. లేదా యుదాసీనముగా నుండవలయు. తరువాతఁబరిచితిచే ననురాగాదులఁ దాల్పవలయును. ఇది లోకస్థితికదా. ఇచట లోకవ్యత్యయము. కలలో నొకరూపము కానుపించినది. అది యేమోచేసినది. అంతటఁ గులముపాడై పోయినది. ప్రాణముకూడ వీఁడుదుననుకొన్నది. ఈ విషయమైనను లోపలనిముడుచుకొనలేక, చిత్రరేఖా! నాచెలిమి ఏమువవే

యని, బావురుమనియేడిచినది ' ఔరా! బుద్ధికెంత వేగిరము? కవి యిచట సహజమైన తలంపుల వెలువరించినాఁడు కాఁడు. పాత్రకు సంబంధించిన విషయము నామూలాగ్రముగాఁ దెలకించి వ్రాసినాఁడు కాఁడు. ఏదేనొకవిషయమును బట్టిన దానిఁ బెంపొందించుటయే కాని యెంతవఱకా విషయమును వ్రాసి యుపసంహరింపవలయునో యెంతవఱకు పొడిగింపవలయునో విచారించి మఱి వ్రాయువలవాఁడైన కవికిఁ దక్కువ. ఈ విషయమును బింగళి సూరనామాత్యుఁడు నన్నయకవులును, ఆదికవులలోఁ గూడఁ జాలమంది యెఱుఁగరు. నాటకముల వ్రాయు కవులకీ జ్ఞానము చాలనెక్కుడుగా నుండును. మృచ్ఛకటికము వ్రాసిన శూద్రకుఁ డీవిషయము బాఁగుగా నెఱిఁగి యున్నాఁడు. వసంతసేనయు మదనికయు శర్విలకుని సందర్భమున మాటలాడునప్పుడు మైత్రేయుఁడు మాటలాడునప్పుడును దక్కువయెక్కువలు బాఁగుగా వ్రాసినాఁడు. శకారపాత్ర మెక్కువగా మాటలాడవలయునది. ఆ విషయ మధికరణమున నా పాత్ర మాటలాడునప్పుడును, చారుదత్తుని విటుఁడల్లుపసరివారి సంభాషించునప్పుడును జాగరూకతతోఁ జూచునెడలఁ దెలియఁగలదు. ఇట్టివాఁడు నూఱుకొకఁడు కలఁడు కాని యాతఁడు విశేషణములను విశేష్యములను గొలఁది పదములనైనను బెక్కుపదములనైనను జెప్పనతిసమర్థుఁడు. అట్టివారు తెలుఁగుకవులలో నరిది. అది యటుండె.

'కలలోఁ గాంచఁబడినవాఁడెవఁడో చెప్పలేక యుమ, వెచ్చనికన్నీరు, ఎదపై జాఱ మొయిని ప్రమానుపాటు ఎలుఁగున రాలుపాటు నొందన వివర్ణమైనది. ఇట్లు కందిన పువ్వు వలె విరహముచే వేసటపడుచుండగాఁ జిత్రరేఖ నేను జగములోపలఁగల పురుషుల పటములు వ్రాసి తెత్తును. ఆ శిల్పమునకు నేఁడునాఁడులు పట్టును.' అని చెప్పి యామెకు విప్రలంభ మెక్కుడై పోవ నుపాయముచేయఁబోలెఁ దనపనికై వెడలిపోయినది. తరువాత విరహానలంబు ముప్పిరిగొనఁగాఁ దనలో నామె

సీ. చెలులు బొమ్మలపెండ్లి చేయుచో లజ్జంతు
మగనికై యేనేల మఱుఁగుకొంటి
గలలోన నొకనిఁ జక్కనివానిఁ బొడఁగని
వెలిఁజూపు లేనేల వెట్టనైతిఁ
దగువరుండని తాఁ దనవి కూర్పకమున్న
బంధుల నేనేల పలుచనైతి
గతిమాలి బిగియాఁకు కౌఁగిలి లేని యా
ఉడికూర్మి నేనేల యొట్టు నడితిఁ
గీ. కరిసి పాసిన చవి చూపఁ గలిగెఁ గాని
పాసి కదిసిన చవి చూప బాఁగుగాదు
తలఁపునకుఁ జక్కనుండెడి తలఁపు లేదు
(1) లజ్జ బోఁబోయిన లజ్జకు లజ్జ లేదు.

నిక్కువమైనమాట యున్నది. ఇంతటినుండి విరహానలము ప్రజ్వలించినది. వెచ్చనూర్చినది. మండమారు

(1) లజ్జితుమపినలజ్జతే—అనర్ఘ-చూ-

తో పాలంభము మొదలుపెట్టినది. మన్మథుని దూషించినది. పిమ్మటఁ దాపము సయిరింపలేక యుల్లము డిల్లముగాఁ దోడఁగినం గేడ్పడం దలంచినదఁట. ఆ కేము పాటెట్టిది యనఁగా జనలో నిటులు తెలఁచుట :—

చ. కిసలయపత్రికన్ మకరకేతన నామితనవాంకలన్నియుం
బొసఁగి లిఖించి యుంచుఁ గుసుమాస్త్రుఁడు సమ్మదమ్ము నాసచేయు నా
కొసరు తెలంగ నంగి కుచకుంభములందు గోటఁ జాల్చునన్ను సం
తసమున వ్రాసియిచ్చినఁ గదా నెలకన్నెల కేను మ్రొక్కెదన్.

ఉష యెట్టిదో యిప్పుడు మనకుఁ గని బాఁగుగాఁ జూపినాఁడు. వారాంగనల పాలఁ బొంగువంటి భావము పొంది యున్నది. ఇట్లనుచుఁ బరిభోగవాంఛానిరతమైనదఁట. అటు పిమ్మట యువకును వదలలేక కవి ప్రాసముఁ బూసిన యీ పద్యమాదిగాఁ జెప్పినాఁడు.

క. నీహారము పేర సఖీ
వ్యాహారము విన్న సొంగునాఁగు ననుపుగా
నే హార మలూతెఁ దెట్టన
నాహారము కొఱఁగుఁ గొఱఁగు నాహారంబున్.

వ॥ ఆసమయమ్మునంబరిం దడవందలంచి నెడనెడ మదనోన్మాదంబు పొడమిన నప్పుడంతుక యిట్లనియె.

ఉ॥ నా దెసఁ గామునమ్ములకు నాటుట్ట కొమ్ము సిగ్గుఁజిత్తమున్
వాదులపెట్టుకొన్న యాని వాడిన నెవ్వరికైన ముందురా
రోదయితం గనుంగొన సరోరుహలోచనలార యింతకున్
"జారుయిల్లుఁ జొచ్చి నెకఁ జల్లెడి వెన్నెల వెట్టకొందునే,,

వ. అనునెడఁబిరిగొన్న యారటంబు. పొరింబొరింగారింపం దొడఁగిన.

గీ ఎసఁగుసంతాపభరమున నిట్టనట్టు
పొరలు శయ్యాతలంబునఁ బువ్వుఁబోఁడి
తివురు విరహానలంబున దివ్వెయొత్తిఁ
జిత్తజాతుండు వత్తిఁదాల్చిన విధమున

వ. తదనంతరం బంతరంగంబు సంతాపంబుచేతఁ జేతనా రహితంబగుచువచ్చిన.

ఉ. డెంపముమీఁదఁ జెందొవకు డెప్పరమైమియురేగు చన్నులన్
జిందగుసుర్మవారి నెవిఁజేర్చిన జేఁజిగురించుకింతయుం
గందదు నాసికాగ్రమునఁ గన్నులబాష్పము లూటబింక నీ
సుందరికానసేఁదదు ప్రసూనశరుండని యా క్రమాక్రమ
చెలికతెలున్నంత

మదనావస్థలన్నియు నలంకారికులు చెప్పినట్లుల వర్ణింపకున్నఁగొఱఁతయగునని యో, చిత్రరేఖ పటమును వ్రాయునీయేషనాఁడుఃనూరకకూరుచుండఁబొట్టుట యేలనియో యిట్లు కవి వర్ణించినాఁడు. దశావస్థలు చాలక, విన్నకోట పెద్దయ కవి చెప్పినట్లుల (౧) ద్వాదశావస్థలలోఁ బదునొకండు నఱ 11½ యవస్థ లితఁడు వర్ణించినాఁడు. రసస్ఫూర్తి కవి హేతువులని యాలంకారికుల యాశయము. ఇట్టివర్ణనలవలన సంవిధానమునకు విచ్ఛిత్తియేర్పడి పాఠకులకు విసువుగొలుపును.

(౧) సీ. ఆదియుఁ జక్షుఃప్రీతియన, నంతఁజిత్తసం
గంబునా, మఱియు సంకల్పమనఁగ
నటఁబ్రలాపంబునా నవుల జాగరమన
నటమీఁదఁగార్శ్య సమాఖ్యమనఁగ

నాటకములలో రాజుగారు యుద్ధ మెటులజరుగుచున్నదని వేఁగులవానినో యచటినుండివచ్చినభృత్యునో యడుగఁగా నాతఁడు శోకయంకమున కంకము సరిపోవునటులవార్తలు చెప్పఁ బ్రారంభింపఁగానే ప్రేక్షకులందఱు, వారి సంభాష ణాంతమువఱకు బయటికేఁగి చల్లగాలి కాసపడుచుండుట మనము చూచుచున్నారము. కావున నన్నటుల ఆలంకారికు లేకరువుపెట్టినటులు వ్రాయ నవసరములు. వలయునేని యొకటి రెండుపద్యములలో ముగించుట మంచిది. నాచన సోమని నన్నెచోడుని నందు గోవయూరుపేరులో గనున్నది. ముక్కున గంట సిరుపోయెను. అంతరంగము క్రమక్రమ ముగాఁ జీర్ణనారకపోరితమునుమువచ్చినది. పాపము. పురి దంష్ట్రలు చూడరాదుకాఁబోలు. అదియుమంచిదే. చలి కట్టెలగా గట్టిగాచూచుచున్నారు. ఒకగోష్ఠవ్యాధి యూను పండికముగాఁ గొడుకు వైద్యులకు గొంగళి ప్రాణములఁ గ్రోలుచున్నటులున్నది. శృంగారరసము కంతిగతిపట్టినది?

నట్టువుండ నుపకు నిరుప్రాణము సంధిల్లఁగా జెలికత్తె లందఱుఁ 'గానాతనూజకుఁ జెలులకును దిక్కెవ్వరులేరు; మాతల్లి వచ్చితే,' యంచుఁ జెలులాదరమున నెమరొ

వెంటివయువిద్వేషంబునాప్రాసంత్యమనఁగసఙ్ఘ్యరమానంగ (?)
నవ్వాడమనఁగ మూరాభ్యసగమంగనామరణంబు నిల్లునావాని
ములకు। గీ. సనుగతిద్వాపశావప్తితసక్సు

కావ్యా-ఽ-ఉల్లా.

నంగాఁ జిత్రరేఖ వచ్చినది. ఆ ర్రమూర్తులైన చెలికత్తె లు-మాతల్లియును సంబోధించిన చెలికత్తెలు — చిత్రరేఖతో నుషాస్థితి యిసుమంతయుఁ జెప్పలేదు. అప్పుడుచిత్రరేఖ హడావడిగాఁ, బుష్పాడి తిప్పలు, కర్పూరపుఁ గుప్పలు, మణికుట్టిమంబులన్నియుఁ దుడిచి తుడిచి, (ఈమెకుసాయమెవరు లేరు) హంసతూలికాతల్పంబుల క్రొత్తసరిచేసి దోమతెరలెత్తి శుకశారికలకుఁ జప్పుడు చేయకుండ నాజ్ఞాపించి యరవింద కర్ణికాపీఠంబులఁ గందర్పపూజ చేయించి, యిట్లు కన్యాంతః పురంబులం గలయంగొనంగొనినది. అప్పటి కా చిత్రరేఖకుఁ బని తీరికయైనది. అపుడుషాదేవిఁ జూచి, 'ఏనొకటిచేయఁ దలఁచిన విధి తానొకటి తలంచె' ననుకొనినది. పిదపఁ దొందరపడి పాన్పునఁబవళించిన యుషంగాంచి యప్పాలఁతి కన్నులకొలఁకులఁ గెలుకొన్న కాటుకనీటిబొట్టుల తనబట్టచేఁ దుడిచి కుచంబులపైని సరంబులఁ దిన్నగాఁజేసి యొకదేశం బునందలి ముంగురుల నూలుకొలుపఁగాఁ దెప్పలిరినదఁట. ఈ సౌభాగ్య మీమెకు దక్కించవనెంచికాఁబోలు సంతవఱకు, ఉషలేవలేదు. ఆచందమెఱిఁగి చిత్రరేఖ పటమునుజూపినది. ఆపటములోని పురుషులఁ జూచుచుంబోవఁగా ననిరుద్ధుఁడు కానఁబడునంత మైజాదుకొన్న పులకములతోడఁ జెమట పొడమఁగా 'మనసు ముచ్చిలిచొచ్చిన మత్తికాఁడు వీఁడు పొమ్మని తెలఁది చేసాఁచినదట' తరువాతఁ జిత్రరేఖం బతిమాలుకొని యనిరుద్ధుఁ దీసికొనిరాఁబంపఁగా నామె

యాకాశమార్గమునందుఁ బువ్వునుబోలె నలుఁగకుండ ననిరుద్ధుఁ దీసికొనివచ్చినది. ఆమె చెంతెసరసము లాడుచున్నది. ఆయేకాంతసమయమున

చ. పసిఁడి కుమారచంద్రుఁడు శశాంకవదనముం గని జన్నుదోయిపై
నిడి పులకించి కన్నుఁగవ యించుక యించుక చెప్పి వెండియుం
జిడిముడిపాటుతో నగని చెక్కిలి నొక్కుచు మోము ప్రేమలం
బడుకుచునుండెఁ దాల్మి గడవోయిన నిండువెన్నెలావునన్.

ఈసంగతి కవి పాఠకులకుమాత్రముచూపిన చిత్రరేఖకుఁ గూడఁ జూపుటలోఁ బహుసారస్యము తొల్పలేదు. చిత్రరేఖ తానుపోయిన మాయను నవ్వుచు సంహరించి ప్రొద్దుపోయి నది నిదురపోవుదమని సెలవుపుచ్చుకొన్నది. కవి యిప్పుడు చాల బహుమానమునుపొందినాఁడు. చిత్రరేఖతోఁపాటు పాఠకులకుఁ దర్శనముమాపినాఁడు

ఎవరును లేని యాసమయమున నుష :—

చ. ఒడికపి పొన్నుపైఁ గొని సొయ్యసి యుపోఁగఁ బసి కై
దురకి నృంగిరించుకొని రొమ్మున నిండుచు మోము మోముతోఁ
గదియ సమర్పిపేర్చ సంయోగమాపుడు నేమియేని సేగ్గులం
బొరలెడియూర్పులం గరువుపోసిసభంగి ముట్టంగియుండెఁగనే.

ఇట్లున్నదట. అనిరుద్ధుఁ డున్నాఁడు. వివాహితుఁడో యవివాహితుఁడో తెలియరాదు. తాను దనుజాంగన. అనిరుద్ధుఁడు మనుజుఁడు. అందును గృష్ణాత్మజుఁడు. బాణునకు నీతనికిని పరమవిరోధము. అనురాగము పెరిగినట్టిని విచారింపనీయదు కాని కొంచెమైని తద్విషయకాలోచన

నంగాఁ జిత్రరేఖ వచ్చినది. ఆర్తమూర్తులైన చెలికత్తెలు-మాతల్లియని సంబోధించిన చెలికత్తెలు — చిత్రరేఖతో నుషాస్థితి యిసుమంతయుఁ జెప్పలేదు. అప్పుడుచిత్రరేఖ హడావిడిగాఁ, బుప్పొడి తిప్పలు, కప్పురపుఁ గుప్పలు, మణికుట్టిమంబులన్నియుఁ దుడిచి తుడిచి, (ఈమెకుసాయమెవరులేరు) హంసతూలికాతల్పంబుల కీళ్ళుసరిచేసి దోమతెరలెత్తి శుకశారికలకుఁ జప్పుడు చేయకుండ నాజ్ఞాపించి యరవిందకర్ణికాపీఠంబులఁ గందర్పపూజ చేయించి, యిట్లు కన్యాంతఃపురంబులం గలయంగొనఁగొనినది. అప్పటికా చిత్రరేఖకుఁ బని తీరికయైనది. అప్పుడుషాదేవిఁ జూచి, 'ఏనొకటిచేయఁ దలఁచిన విధి తానొకటి తలంచె' ననుకొనినది. పిదపఁ దొందరపడి పాన్పునఁబవడించిన యుషంగాంచి యప్పొలఁతి కన్నులకొలఁకులఁ గీలుకొన్న కాటుకనీటిబొట్టుల తనబట్టచేఁ దుడిచి కుచంబులపైని సరంబులఁ దిన్నగాఁజేసి యళికదేశంబునందలి ముంగురుల నూలుకొలుపఁగాఁ దెప్పతినెనదఁట. ఈ సౌభాగ్య మీమెకు దక్కింపనెంచికాఁబోలు సంతవఱకు, ఉపలేవ లేదు. ఆచందమెఱిఁగి చిత్రరేఖ పటమునుజూపినది. ఆపటములోని పురుషులఁ జూచుచుఁబోవఁగా ననిరుద్ధుఁడు కానఁబడునంత మైజాఱుకొన్న పులకములతోడఁ జెమట పొడమఁగా 'మనసు ముచ్చిలిచొచ్చిన మత్తికాఁడు వీఁడు పొమ్మని నెలఁది చేసాఁచినదట' తరువాతఁ జిత్రరేఖం బతిమాలుకొని యనిరుద్ధుఁ దీసికొనిరాఁబంపఁగా నామె

యాకాశమార్గమునందుఁ బువ్వునుబోలె [illegible]లుగకుండ నని రుద్ధుఁ దీసికొనివచ్చినది. ఆమె [illegible]ంతిసరసము లాడుచున్నది. ఆయేకాంతసమయమున

చ. పసిఁడి సుమాంచితంబు చంద్రుకిరణముల్ [illegible] న ఒన్నదోయిపై
నిడి పులకించి [illegible] యించుచు [illegible]యించుక [illegible] వెండియుం
జిడిముడిపాటుతో నని చెప్పు[illegible] [illegible]చు [illegible] ప్రేలులం
బుడుకుచునుండెఁ దాన్కి గడవోయిన [illegible] నావునన్.

ఈసంగతి కవి పాఠకులనుమాత్రము చూపిన చిత్రరేఖకుఁ గూడఁ జూపుటలోఁ బత్తుపాటిము తాల్పలేదు. చిత్రరేఖ తానుపోదివి. మాయను సప్తమున సదమాగించి [illegible] పోయినది నేపోయెదనని సెలవుపుచ్చుకొన్నది. కవి యిపుడు చాల ప్రతిభానమును చూపినాఁడు. చిత్రరేఖతోపాటు పాఠకులకుఁ దర్శనము [illegible]

ఎవరును లేని యాసమయమున నుష :—

చ. ఒరసి [illegible] [illegible] [illegible] [illegible]
త్రైదురు కవుంగిలించికొని యెట్టు [illegible] [illegible]చు మోము మోముతోఁ
గదియ సమర్చిపేర్చ [illegible] [illegible] [illegible] [illegible]
బొరలెడియూర్పులం గరువు వీసభంగి [illegible].

ఇట్టున్నదట. అనిరుద్ధుఁ డన్యుఁడు. వివాహితుఁడో యవివాహితుఁడో యెఱుఁగరాదు. తాను దనుజాంగన. అనిరుద్ధుఁడు మనుజుఁడు. అందును గృష్ణపౌత్రుఁడు. బాణునకు నీతనికిని పరమవిరోధము. అనురాగము పిలిచినప్పటికిని విచారింపనీయదు కాని కొంచెమేని తద్విషయకాలోచన

ముషకుఁ గలిగింపక నిదురలోఁ గూరిన యనిరుద్ధునితోఁ జేర్చుటయందును నేపథ్యాంతరమున జరుగవలసిన గ్రామ్య ధర్మము బట్టబయలుగాఁ జూపుట న్యాయ్యముగాదు. ఉష నీవిషయమై మన మూరక నిందింప బనిలేదు. ఆమె మందమతియని యీవఱకే యెఱింగియుంటిమి. తరువాతివిషయము స్ఫుటముగానే గోచరించుచున్నదికదా. అప్పై ననిరుద్ధునిఁ బట్టుకొన్నతర్వాతఁ దండ్రి కనుఁగొనవెఱచి సౌధంబులోఁ దాఁగికొనును; పతిఁజూడఁ బైకివచ్చును. తనకు వచ్చినచేటని తల్లడిల్లును. అనిరుద్ధుఁడు రాక్షసుల నెదుర్కొనఁబోవుచుండఁగా 'వలదు వలదని' భీతిం బట్టుకొన్నది. అనిరుద్ధుఁడు పట్టువడినతరువాతఁ బెద్దపెట్టున నేడిచినది. ఈయేడుపుమూలమున, 'తతస్తురుదతీంద్రష్ట్వా తాముషాంమృగలోచనామ్' అనియు, 'ఉషా భయపరిత్రస్తా రుదతీతత్రభామినీ' అనియు, 'రురోదబాష్పరక్తాక్షీ తామాహరుదతీంపునః' అనియు మువ్మార్లు వినఁబడుచున్నది. ఇంతటితో స్త్రీస్వభావము పరిపూర్తియైనది. ప్రభావతీప్రద్యుమ్నమునఁ బ్రభావతి, ప్రద్యుమ్నుఁడు యుద్ధమునకేఁగుచుండఁగా ఖడ్గము తనచేతితో తెచ్చియిచ్చినది. ఈరెండుపాత్రములలోఁ దారతమ్య మరయునది. ప్రభావత్యుపాఖ్యానమునకును, ఉషోపాఖ్యానమునకును దారతమ్యము వివరింప నావశ్యకమే కాని, 'పింగళి సూరన' చరితమున నావిషయము కవిత్వతత్త్వవిచారమునఁ బ్రతిపాదింపఁబడియెఁ

గాన నుపసంహరించుచున్నాఁడ.

చిత్రరేఖ — చెలికత్తెలు

చిత్రరేఖమొత్తిదోయిటయొంటుకపడినది. మందమతియైన యుష కిమ్మె సరిపోయినది. ఎట్లట్లో యంబికయానతిచ్చిన కలను జ్ఞప్తికిఁ దెచ్చుటచే నామెకంతుఁ దెలివికలది. మిగిలిన చెలికత్తెలందఱును జాలమందమతులు. ఉష చేతనారహిత యైయుండఁగాఁ జిత్రరేఖ యచటికి వచ్చినతోడి నాపదలో నున్నారు కావున మాతల్లియనిమాత్రము సంబోధించి యుష యిట్లున్నదని చెప్ప మూఁగుచునంతి మందమతులు. చిత్రరేఖయుఁ దాను ఏడునాళ్ళనుండియు వ్రాసి తెచ్చిన పటమును జూపింపనైన ముందుగా నుషకడకు నెక్కక, యంతఃపురములన్నియుఁ జూచిచూచి పదిమందికూలివాండ్రు చేయదగినంతపని తానొక్కతెయే చేసి పిమ్మట మెల్లగా నుషను జూడఁబోయి 'యేనొకటితలఁపఁ దైవమొకటితలఁచె' నని చెప్పి కాటుకసిరు తుడిచి తీయనిపలుకులు పలికి యామెను లేపినది. పిమ్మట ననిరుద్ధుఁ దెచ్చినతరువాత నాదంపతు లిరువురు నేకాంతమునసుండఁగాఁ దొంగిచూచుచుఁ బ్రొద్దుపోవుటచే విసివి కాఁబోలు ననిరుద్ధుని మాయనుండి విముక్తునిఁ జేసి లేచిపోయినది. ఈమెను గవి యెంతనీచపాత్రమును జేసినాఁడో చూడుఁడు. బాణాసురుని ముఖ్యమంత్రికూఁతురీ చిత్రరేఖ. మందమతికి మందమతి యొడఁగూడుఁ గాని యొండెటులు?

ఉషకుఁ గలవచ్చినది. అనఘుశరీరుఁడు మారసమానుఁడు నైన పురుషాగ్రణి యొకఁడా కలలోఁ గానఁబడినాఁడు.

సీ. కలలోన నన్నొక్కఁ డెదిసి మోమున నవ్వు
(౧) గదలొత్త సెలవ్యాని పలుకుపలికి
కౌఁగిలితోఁ గౌఁగిలించి నెమ్మేను
మేనను పెరయించి మెల్లపుతోడ
విగియాగు కొంగటి సొగియించి మనసులు
ండును గిరిసి మొక్కలుండుగాఁగ
నేకొగ్గు పెయిని కలసినవానికి
బొబ్బనఁ బాల్లి నొప్పెంగఁ
గీ చతురసంభోగ రసమునఁ దవుల వెంట
నిద్రలును గ్రొత్తగాఁగని యేపుతిగిరి
నట్టిసంతోషము గానించి యాత్మవశాంత్రి
యబలతలఁపున నవ్వాప్తినట్లుచేసె. హరి. ఉ. ౬-౧౫

ఇట్లామె తలఁపులో నుండు గొప్పచిత్తముగ్ల తరువాత నంబికయి
చ్చిన యూహతె ముగ్ధతచేఁ దలఁపక నిక్కముగాఁ జూచి
నది. ఉష మనవతి. కామవతి. నిరంతరస్పృహాకంటకితాంగి
కావున నా తలఁపు నిక్కమైనదని యూహించినది.
ఎఱ్ఱాప్రెగడ యుషను మదముచే నొప్పిన దానిగాఁ జాలఁ జో
టుల స్ఫురింపఁజేయుచు వ్రాసినాఁడు.

"నిబ్బరపైన మనంబునై" హ. ౬-౭-౯౩
చెలికత్తెలు గూడ నుషను

(౧) కళ అని యుండును.

చ. . . . . సుస్థిరమునైన భావముల్
వెలసినభావమొక్కటియనీదుతలంపు హ.ఉ-౨-౧౦౯

అని సంబోధించుచున్నారు. ఇట్టిమనస్థితికలను నిక్కవముగాఁదలఁపవచ్చును. ఇట్టిది 'కలలోఁగాఁపు' అని యను ఋంగకయామె యేడిచినదట చెలికత్తెలందఱును గలయని స్ఫుటీకరించినారు. చిత్రరేఖ యపుడంబికాజ్ఞను దలపెట్టినది తలపెట్టినవెంటనే యుష యావిషయమంతయు గుఱుతునకుఁ దెచ్చికొని చిత్రరేఖను బ్రార్థింపఁగా నామెపటము వ్రాసితీసికొని వచ్చినది. ఉషకు 11½ అవస్థలు రాలేదు. చిత్రరేఖ అంతఃపురగ్రామంబులన్నియు నూడ్వలేదు. ఆపటముఁ జూచి యుష

క. ననుమాఱుపెనొంపుఁబోయిత
గనుఁగొంటినిఁ బట్టి నదితి తైతవమిటు సే
సిసఁబోనిత్తుమెయినుచును
దనమదిఁ గొనుకుగతి గొంతతడపీక్షించెన్ హ.ఉ-౨౧౪౪

పిదపఁ జిత్రరేఖతో, వినయముగా

క. కులమొల్లరు నింపయొకటి
పలఁపరు కామార్తలైన తెరుఁగులు మాన
స్థలనమోఱుంగలు నన్నా
కలఁకిక రానీకు నీవుగల ఫలమతివా! హ. ఉ-౨-౧౬౨

అని చెప్పిదౌత్యము చేయుమని ప్రార్థించిపంపినది.

చిత్రరేఖ

చిత్రరేఖప్రెగ్గడకూఁతు. ఉషకుఁబ్రాణమిత్రము. కాని యీామెయేదౌత్యము చేయవలసివచ్చినది. ఆవిషయమై

యుషయిట్లనుచున్నది.

దౌత్యంబులాఁటివారి దెసనాక్రాంత యొగ్గియి తోఁచుం గాని తన ప్రాణంబులతో సమానంబగు జనంబునందుఁ గేవలగౌరవంబున కయ్యుండు నిన్నియూనెయెఱుంగని భంగులే

హ. ఉ ౨-౧౬౩

ఈమె చిత్తరువులు బాఁగుగా వ్రాయునేరుపుకత్తె. ఈ తెఱఁగిటులు వ్రాయఁబడినది.

సీ. అధిక విస్తీర్ణమై యమరునాలేఖ్యప
　　　　టంబునవలయు వర్ణంబులెల్ల
　నొడిఁగూర్చి తూలిక యొప్పఁగైకొని
　　　　... ... ...
　నానదప్రవాసి ... ... హ. ఉ. ౨-౧౭౯
　మఱియుఁ జిత్రరేఖ చూపుకెనిపట్టఁగ బదు చూడుఁడు
　ఉషయనిరుద్ధుని జేసి
క॥ నను ... ...
　పోనిత్తుమెయనునట్లు గాఁ జూచుచుండెఁగా
　　“ వ॥ చిత్రరేఖయుఁ దదీయభావం బుపలక్షించి
మ. అనిరుద్ధాకృతి మీఁదఁజిక్కనడ యయ్యబ్జాక్షిచూపంగముల్
　ఘనరోమాంచము నంపనెచ్చెఁ బ్రియునిక్కంబు ”

ఏఱ్ఱాప్రెగడ చెలికత్తెలందఱకును సమానగౌరవ మిచ్చియున్నాఁడు.

సోముని యనిరుద్ధుఁడు.

అనిరుద్ధుఁడు విభవప్రసిద్ధుఁడు. బంగారుమేడలో నిదిరించుచున్నాఁడు. కల్లుతాఁవ్రుటచేఁ గై పెక్కియున్నాఁడు. లతాలంకారములకు మెచ్చి మొగమిచ్చు లేమావిమోకవలె

నున్నాఁడు. తారకాపటలంబుతో నవ్వఁదొరకొన్న పిన్నచందురుని బలెనున్నాఁడు. విచ్చుతమ్మి మొగడపైఁ జూతాడు తేటిరాచూలువలెనున్నాఁడు. సౌదామినీ సల్లాపముల మేను గరుసాఱిన మిండమేఘమువలె నున్నాఁడు. చెలువలకు యౌవనము విందు చేయనున్నాఁడు. (౧) ఇట్టివానిఁ జిత్రరేఖ దీసికొనిపోయిన తరువాత నుషాలింగనంబునను మోవిని మోవి చేరుపుచేతను జేతలాఁపి చేతను దానొకమగువ కౌఁగిటనున్నటులు తెలిసికొనినాఁడట. అపుడు

క॥ కలగన్నచందమో మద
కలఁగుటయో భ్రాంతిప్రాణికవినోదంబో
తెలియఁగ నేరనటంచును
దలఁచును నిజమైన నేను ధన్యుఁడ ననుచున్॥ ౫-౨౧౩

ఇటులు తలఁచినాఁడట. ఉష యువతియో తానెఱుఁగఁడు ఇదికలయేమో' అని యనుకొని నిజమైనయెడల నేనుధన్యుఁ

(౧) ఆఱవయాశ్వాసమున నారదమునితో శ్రీకృష్ణుఁడు ముచ్చటించుచు ననిరుద్ధుని విషయమయి,

క॥ ... ...
మనయనిరుద్ధుండు నిన్న మగువలఁగొనన్
దనయింట రాత్రి నెమ్మది
నునికి గలిగ" ౬-౪

ఇట్లు చెప్పుటచే నారదుఁడు శ్రీప్రవేష్టుఁడనియు నది తండ్రికిఁగూడఁ దెల్లమనియు సంతియకాక యాతనికి నిష్టమనియుఁగూడ సూచితమగుచున్నది. రాజులు రాజకుమారులు నిట్టివారయినచో లోకమెటులు యోగ్యస్థితినుండఁగలదు? కవి యీవిషయము నన్యాదృశముగా వర్ణింపవలయును.

డనని తలఁచుచున్నాఁడు. అబ్బా! ఎంతటిబ్రహ్మచర్యము నీ తఁడునడుపుచున్నాఁడో! పిదపబాఁగుగా నిదురనుండి తెప్పిఱి యాకాశమును పొందు నిక్కముగాఁ దెలిసికొన్నాఁడఁట. అపుడును నాతనికించుక విశేయము తోఁపకుండుటచే ధన్యుఁడు. ఉపయునపుడు సంకోచమొందకుండుటగూడఁ జిత్రముగానున్నది. మందురాలుగాపున నామెకై మన మాశ్చర్యముఁగూరనక్కఱలేదు. పురుషుఁ డితరకాంతాశయ్యాయందుండిన స్వభావముగా వానికి నెట్టియూహలుజనించునో అట్లే స్త్రీకిని నెట్టిభావములుదయించునో కవిక గోచరింపలేదు. అంతరంగముపైఁ దట్టిన వట్టిపదములకూరుపేగాని యీభాగముభావశూన్యముగానున్నది. నిద్రితుని జూచిన నొకవెలఁదుక తలఁపుల మంచనమహాకవి యెంతసొబగుగా వర్ణించినాఁడో యది యిచటఁ దెలుపుట యప్రకృతముగాదు.

చ॥ ... ...
... ... నిద్రితుఁడైనభూపతిం
గనుఁగవ అప్పవెట్టని వికాసము నెక్కుడువేడ్కతో వ నె
మ్మనమునఁ జోష్యముంబొదల మన్మథుఁడుష్ఠతిఁ జాపమెక్కుడన్
ఉ॥ ఆరమణీలలామ హృదయంబున నాదట లంతకంతకుం
బేరఁగనింపు సంతసముఁ బెంపువహింపఁగ అప్పవెట్టఁగా
నేరుపులేక వేడుకలు నిట్టలదోఁచెడు వాలుఁగన్నులన్
వారణలేక క్రొత్త జనవల్లభసుందరు మేనిచెల్వమున్
వ. అట్లుచూచుచు నాత్మగతంబున.
సీ॥ ఈ అప్పపాదిలిచ్చి యుంచుకచూచిన
నాహ్వారుకన్ను లెట్లుండునో క్క

యీరోమలల్లార్చి రయ్యోత్తినటించిన
నళికమేచాలగునఁ గొలుచు నొక్కొ
యీముఖాంబుజమున నెలసన్వ్య మొలిచిన
నగుతాసరఁబెంత యనువునొక్కొ
యీకాకుల్తెలించు దేమేనియూఁబల్కిన
న్నమభాగమెట్టి మోలయునొక్కొ

గీ॥ యనుచు నరనాసపుత్రిక మనములోన
మదనవిక్రమములంతంతకు నుఱుకొనఁగ
వేడుకలు మెచ్చుచును తోడు కూడిపొసఁగ
నరణినాయకు చెలువంబుఁ బగినిపొగడె॥

అని యూహించెను.

సీ॥ పుల్లలాంట సముల్లసనవనంబు
నాననాంబుజమున నంటఁజేయ
సామజకుంభసంసాధ్వలసకల్పశి
హంబు చన్నులనంటుకొనఁగ
జ్యోతిరాత్మాయత నాపూయాదిచాలిక
కటిమునఁ జుట్టుకొనఁగ
రాజలక్ష్మీమందిర ప్రాంగణంబైన
వక్షస్థలంబున వార్నిపొగియు

గీ. నప్పళించుచుఁదన్ను నక్కాడుచున్న
మానవమూఁగ తన్నుఁదానుమఱచెఁ
దిరుచు రాజకన్య జగదీశసుందరుం
జూచి చూచి మనసుఁజేచియుంచె

కేయూ-౪-౯

ఇట్టి స్వాభావిక వర్ణనమీసుమంతయు నాచనసోమునకు గోచరింపలేదు. చరిత్రాంశధర్మయు యీయమపానిరుద్ధసమాగమమున నూతనపురుషుఁడు అనుషంగికముగా స్త్రీశయనము

నఁదానున్న పుడు సామాన్యముగా నేరీతిగా మాఱునో యా మార్పు కూర్చినాఁడు.

గీ. ఆసరసిజనేత్ర యధికసంభ్రమమునఁ
జిత్రరేఖ తనవిచిత్రవాక్య
ఫణితి వినుతిఁ జేసి ప్రాణవల్లభునని
రుద్ధుఁ జూపెఁ జంద్రరుచిరముఖుని

వ. అయ్యవసరంబున ననిరుద్ధుండు మేలుకాంచి వింతయై తోఁచు కాంతామణి కూర్మిశగాత్ర్యంబులంబుఁజూచి కలయో యథార్థంబో యనిచింతించి ముందటనున్న చిత్రఫలకంగనుంగొని

క. తరుణీ! నీ వెవ్వతెవి
ప్వాగయరణ నన్నుఁ దెచ్చి పైనికయెవు
తెల్పి నన నాతనికి నవి
స్ఫురతఁ బలిసిరోలుమని యానసుతిఁ గాపైన్.

చ. కుసుమమొగింబునం జెఱుఁగ్రమ్ముడి యించుక వీఁడఁ జెక్కు లన్
జిఱునగవుల్ దొలంక మృదుచేలము జాఱఁగఁ గన్నదోయిఁ గ్రొ
మ్మెఱుఁగులు చిందఁ నెన్నొసలయ మేనుగిరంబున నూఁదనిక్కి తా
త్తఱమున వేఁకయయుం బనఁగిఁ చెనుగామినిఁ జూచెన త్తఱిన్.

క. తరుణీ తనయంబులు హారం
డోరుల మొఱఁగి చూచుచూపులొనర్చె ముదుఁడి
ద్దఱపైనిగిడించు నునో
హారకువలయమల్లికామహోత్సుగములనన్.

చిత్రభా-౫-౧౪౦

నాచనసోమునకు వడిమెక్కువ. శాంతితక్కువ. చిత్రరేఖచే ననిరుద్ధునిఁ దెప్పించిన పిదప నుషానిరుద్ధులకు స్వభావము లెటులుండునో మొటులమాఱునో కొంచెమైనను దానాలోచింపక పానుపుపై (బడఁదోసి)చినాఁడు. అదియటుండె. భాగ

వతమునను, గవిజన మనోరంజనమునందునను నీభాగము బాగుగా వ్రాయఁబడియుండలేదు. అదియుంటుండె.

తరువాత అనిరుద్ధుఁడు

సీ. తెనుఁగించి గురుఁగొయ్యఁ జెవియులేకటమున్న
కసినకశ్మాలఁ గనుచికనుచి
నెవెవెసిసోఁకపై నపఁడు లేకటముమున్న
యలవ్దృశాఁగట సంఖియుచు
నాఁడు నెపకించఁజే వాఁ లేకటమున్న
ప్రకొన్నతాపంబు హాళ్ళిసాత్రిక
తినుకించి కొపకు పంపంగులేకటమున్న
కాఁగనచి నెంబు గిరిచికటుచి
గీ. తుదిని మొపలుకంటఁ ముదికంటె నుపంబాళఁ
నవులకనున్న నచెలు నఁ జనుపుచ్చి
ప్రావింతుచేసి సంప్రసుప్త గొన్నఁ జేసె
వానినీతిలకంబు గనూచనుఁడు

ఇట్టులు ఉషను జంత్రపు బొమ్మఁజేసెనఁట.

సింహావలోకనముచేసి యీవిషయమంతయుఁ జూచిన ననిరుద్ధుఁడు జారాగ్రేసరుఁడని తోఁచకమానదు. అనిరుద్ధుఁడు యుద్ధమొనర్చి బాణాసురుఁజిక్కువఱచుటచేనాతఁడు మహావీరుఁడని మాత్రము కనిస్ఫురింపఁ జేసినాఁడు. తుదకాతఁడు పట్టునడిచెను లోటులేదు. ఈయుపాఖ్యానము, బాణసంహారమునకు బీజముకావున ననిరుద్ధవివాహణము అనౌచిత్యముకాదు. అనిరుద్ధుఁడు 'పితామహస్తుతి వచోవ్యాపారపారీణుఁడ' ని (౬—౨౪౧—) చెప్పఁబడుటచేఁ బితాౄది భక్తికల

వాఁడని తోఁచెడిని. శ్రీకృష్ణుఁడు విడిపించుకొని పోవచ్చి నప్పుడు సరిగా నుండవలసిన భావముల్ యనిరుద్ధునకు లేవు. శ్రీకృష్ణుఁడు రాఁగా నాతఁడు స్తుతించినాఁడు. ఇంతియ. తరువాత నుషతోఁ గలసి పట్టణమునక్కు పెత్తాత పినతాతలతోఁ గలసి వెడలిపోయినాఁడు.

ఎఱ్ఱాప్రెగడ యనిరుద్ధుఁడు

పసిఁడిగోరంటాకు నించిన మధుపమును గ్రోలుచు నతివల నడుమఁ బడియుండుటలోని గజేంద్రునిరీతి నున్నాఁడు. చామల యాటలవాటలఁ దివురులకు నొకక్రొందండముతో నెరవయి యున్నాఁడు. ఇట్టిరీతిని గవి యపూర్వముగా వర్ణించినాఁడు.

సీ. గామిని కోలున నవ్వు పలికొనను మొగము
జొప్పఁ దద్దయున్న చెప్పుఁడనము
(1)నీరతిఁ జొచ్చి కోల్పోందనఁ బలుకుల
యందు గద్గద వాయఁగలేదు
గరువంపుఁ జూపులఁ బొంకొనియున్నను
రాగమే తెలుపఁగ రాదు చేఁత
చేతులు వేడుక చేఁతలింపుగ నెక్కఁ
నానించినను నచ్చి పిదుకే
గీ. యితనిచిత్త మెన్నతరమె నటుఁ యొకతె
గొన్నయది ప్రత్యాశ్రమని కూఁతు రితని
బొందునట్టుల యాపనికిఁ బొందఁగలుగఁ
బోలు నీకి వయ్యొ నపౌర్వఁ యందు. హ. ఉ. ౭-౧౭౬

నారదదత్తమోహ మాయావిద్య యూఁతగాఁ జిత్రరేఖ యచటి పరివారమును మోహితునిఁజేసి యనిరుద్ధునకుఁ

(1) ఈపాదమున యతి పోయినది. ఈగ్రంథమున నిట్టివి చాలఁగలవు.

బార్వతి తొల్లి వరమిచ్చుటాది కథయంతయుఁ దెలుపఁగా నాతఁడు విని సంతసిల్లి యక్కాంత కభిముఖుఁడై 'మీ మృగాక్షీ కన్నకలయే యేనును గంటిని; నీవు 'కలగన్న చోటికి గంపఁ గొనివచ్చితివి' నాకీ విరహజ్వరము మాన్పి నీవు వెజ్జవై యబ్బితివి. నను నీవు వేఁడుకొనియెడునని నిను నే నిప్పుడు ప్రార్థించెదను. అని యీవిధంబునఁ బలుకఁగా నక్కుమారు నుత్కంఠాతిశయమునకుఁ జిత్రరేఖ ప్రమదితయై యాతనిహస్తంబుం గైకొని యంతిపురంబున కేగి యుషామందిరమునకేఁగి వారికి గాంధర్వవివాహమొనరించి నది. అపుడు వారిరువుర యనురాగమును గవి యిట్లు వర్ణించినాఁడు.

సీ. తొలిలోన నొండొరుఁ గలసిన యప్పటి
యానందపూర్ణసౌఖ్యములును
దెలిసి యొండొరులఁ బ్రేమఁ బెనఁగిన
సంతాప బహుళ దశాంతరములు
నెమ్మి నొండొరులకు నెచ్చెలికారమున
నబ్బిన యసమ భాగ్యాతిశయము
ప్రియుల నొండొరులకుఁ గీలొగ్గిన నొసఁగిన
యానందోచిత కళా వ్యాప్తిశ్రమము
గీ. చెన్ను మిగుల నొండొరులకుఁ జెప్పికొనుచు
నద్భుతంబులు భయములు నాదరములుఁ
గౌతుకంబులుఁ బొసఁగఁగాఁ బ్రియుండుఁ
బ్రియయుఁ గ్రోలిరి నూతనప్రేమరసము. హ ఉ. ౭-౨౦౩

చూచితిరా! ఎంతయౌచితి వెలయుచున్నదో! ఉపకరిస

ట్టి కలను దాఁగూడఁగనినాఁడు. ఆమెకై తాఁ బరితపించు చున్నాఁడు. లౌకిక జంపతులరీతి వీరువురు నున్నారుగాని విటులవలెలేరు. వీరి యనురాగాతిశయము పరమకాష్ఠగాఁ గవి వర్ణించినాఁడు. ఇంకను జూపవలసిన విశేషములనేక ములు ఇందున్నవిగాని గ్రంధవిస్తర భీతిచేనవన్నియు నిందుఁ జేరుపఁజాలనైయ్యెద.

సంవిధానము.

మూలములోనున్న రీతిని నాచనసోముఁడు పూర్తిగా నిచటఁ దాఁబనుసరించినాఁడు. విశ్వనాథకవిరాజు

(౧) వసూనానుచితమైనను నాయకునకుఁగాని రసమునకుఁగాని విరుద్ధమైన యెడల దాని విడువలయు; ఒండొకటెక్కుడు గాఁ గా వలయు

అని చెప్పియున్నాఁడు. ఇచట మార్పవలసిన విరోధ మేమియు లేదు. పైఁగా మార్చిచి యనిరుద్ధుని దుష్టపాత్ర మునకుఁ బ్రథమోదాహరణముగాఁ జేసినాఁడు. ఇంతియ కాక యునకుఁ జిత్రరేఖకుఁగూడఁ బ్రతిపదమునందు ననౌచి త్యమావహించు చున్నది. సోమన్నపెగడ యౌచిత్యమును బాటించి మూలమును వదలక రసయుక్తముగా వ్రాసి యున్నాఁడు.

---

(౧) యత్ స్యాదనుచితం వస్తు నాయకస్య రసస్య వా,
విరుద్ధంతత్పరిత్యాజ్యమన్యథా వా ప్రకల్పయేత్. సాహిత్య.

వైశాఖశుద్ధ ద్వాదశీ దినాంగనేయందు ఉష కలఁగాంచినది. త్రయోదశి, చతుర్దశి, పున్నమ, పాడ్యమి, విదియ, తదియ, చవితి, యను సమయమునాఁడు (౧) చిత్రరేఖకుఁజిత్తరువు వ్రాయుటకుఁబట్టినవి. చవితినాఁటిరేయిసంజవేళనో నింగివడ్డతరువాతనో చిత్రరేఖ పయనమయి పోయినది. ఆమెకు రాకపోకలకు మూఁడుముహూర్తములు (౨) పట్టినవి. ఉషను అనిరుద్ధుని సమావేశపఱచి చిత్రరేఖ తనయింటికిఁబోవు సరికి రేయి పదునాలుగడియలప్రొద్దు (3) పోయియుండవచ్చును. తరువాత ననిరుద్ధుండు కొన్నిదినంబులచట నొరులెఱుంగకుండ వర్తించినాఁడు (౪) భాగవతమున నాలుగు నెలలు మకాము చేసినట్లు కానవచ్చుచున్నది. తరువాత

---

(౧) క. ఏడుదినంబులలో న
ేడుజగంబులను వ్రాసి యిచ్చుటయు నీ
వేడుకకుఁ దగ నవాసిం
బాడువనిఁ గొనుసన్నుఁ జూడుఁదాంగి!

౧౦-౧౧౦.

(౨) చ. ... యా! ముఁగుర రాకపోకలాకమూఁ
డు ముహూర్తములయ్యె నయ్యెడన్.

౧౦-౧౮౪.

(3) వ. — అప్పుడింతిలో రాత్రికడ చన్నకాలంబు చెప్పి పాన్పుపై
యుం బోయెను.

(౪) వ. — అనిరుద్ధుండు సౌభాగ్యసిద్ధుండయి కొన్నిదినంబు
లొరులెఱుంగకుండ వర్తించెనని యొక్కనాఁడు

౧౦-౨౦౮.

ననిరుద్ధుఁడు చెఱసాలవారి కప్పగింపఁబడినటులు (౧) తెలియనగుచున్నది.

అనిరుద్ధుఁ డచటఁ గొన్నిదినంబులున్నాఁడని యచటఁ జెప్పట యుత్తరగ్రంథముతో విరోధించుచున్నది. అనిరుద్ధుఁడు శోణితపురమునకుఁ గొంపోఁబడిన రేయి వేఁగిన తరువాత నంతఃపురస్త్రీలందఱు (౨) బారవసి యేడిచినారఁట. ఆరోదనధ్వనులు విని తరువాతఁ గొందఱు మంత్రులింద్రుఁడితని త్రికొనిపోయి యుండునని యూహించి తమ తెలివిని ప్రకటించినారలఁట. పిదప శ్రీకృష్ణుఁడు కాదని చెప్పినాఁడఁట. పిమ్మట యుద్ధమనిన 'ప్రియ్యఁదూది' యైన నారదుఁడు శ్రీకృష్ణునిఁగలియఁగా శ్రీకృష్ణుఁడా నారద భగవానునితో

క. మునినాథ! నేఁ జెప్పఁ గ్రొత్త
మన యనిరుద్ధుఁడు నన్ను వగలుగొలుపఁగా
జనయుంట రాత్రి నెవ్వఁ
డనికిఁగొనిపోయె నన్ను యడిగిన యదిఁ గనెఁ.

అని చెప్పుటచే బ్రమోదినీప్రసంగము నారద శ్రీకృష్ణులకు జరిగినది. తరువాత యుద్ధసన్నాహమునకై

---

(౧) గీ. అనుచుఁ జెఱసాల వారిక నప్పగించి
యూపన వమ్మగుఁ గూఁతును నసురవిభుఁడు
మనసులోన సిగ్గించుచు మరలిపోయె
నాత్మసుందరమునకుఁ గుంభాండుఁగూడి

౫-౨౪౯.

(౨) ఈయేడుపు కడుననౌచిత్యముగానున్నది.

ననిరుద్ధుఁడు చెఱసాలవారి కప్పగింపఁబడినటులు (౧) తెలియఁగుచున్నది.

అనిరుద్ధుఁ డచటఁ గొన్నిదినంబులున్నాఁడని యచటఁ జెప్పుట యుత్తరగ్రంథముతో విరోధించుచున్నది. అనిరుద్ధుఁడు శోణితపురమునకుఁ గొంపోఁబడిన రేయి వేఁగిన తరువాత నంతఃపుర స్త్రీలందఱు (౨) బారువసి యేఁడిచినారఁట. ఆరోదనధ్వను లాలకించి వారిఁ గొందఱు మంత్రు లింద్రజాలితని ఎత్తుకొనిపోయియుండునని యూహించి తమ తెలివిని బ్రకటించినారలఁట. ఇదిగ శ్రీకృష్ణుఁడు కాదని చెప్పినాఁడఁట. ఇమ్మాట యుద్ధమునకు 'ఇయ్యదూద' యైన నారదుఁడు శ్రీకృష్ణునిఁ గలియఁగా శ్రీకృష్ణుఁడా నారద భగవానితో

క. మునినాథ! [illegible]
మన యనిరుద్ధుఁడు నిన్న నగుపడలేదే
[illegible]
[illegible] నన్న యునిచిన యంతే.

అని చెప్పటచే బ్రయోగించినాఁ ప్రసంగము నారద శ్రీకృష్ణులకు జరిగినది. తరువాతి యుద్ధసన్నాహమునకై

(౧) గీ. అనుచుఁ జెఱసాల వారికి నప్పగించె
యాదవ [illegible] నసురవిభుఁడు
మనసులోన [illegible] మఱపిపోయె
నాల్మనాందరమునకుఁ గుంభాండుఁగూడి.

౫-౨౬౮.

(౨) ఈ.యేఁడుపు కడు నాటిత్యముగానున్నది.

సేనలకు రథాదులఁ గల్పాయితముచేయఁ గృష్ణుఁడానతియీడఁగా

చ. ......నగినాటిదుం ఏసురయిచ్చటికిం మునాగ్గవేల యో
జనములు నున్నవారి నిగరాలును మానవా కదా నముల్ .

క. గరుడుం దలఁపుము గాఁగం
బాలనాని కీయును వియ్యము గానమానడుఁ
హరి నగ్రఁజేసి ముని భూ
సురపుణ్యాహము తోన నవముసేసెన్ ౬-౨౦

తిరునాళ్ళ శ్రీ కృష్ణుఁడు తెలంగాణఁగి

సీ. తలఁ నాగాంగ నవాంగమున్ ౬-౨౧

అని యుండుటచేఁ ద్రయోదశినాఁటి ప్రాతఃకాలమున గరుడుఁడు విజయంచేయుటయు శోణపురి ముట్టుటయుఁ దెలుపుచున్నది. ఇఁక ననిరుద్ధుఁడు శోణపురమునఁ గొన్ని నాళ్ళు తెలుగునివసించినాఁడు? అనిరుద్ధుఁడు రాత్రితొమ్మిది గంటల కచటఁ బ్రవేశించెను. ఆరాత్రి నుండియొకటి రెండు గంటలు మాయామోహితుఁడై యుషతోఁ గూడఁ జిత్ర రేఖచే నేపథ్యాంతరము నుండి చూడఁబడుచున్నాఁడు. కావున నాతఁడు జ్ఞానముతో నివసించినకాలము, అరువదిగంటలు. ఉన్నకాలమంతేయు, నేఁబదిగంటలనుకొందము. ఉత్తర కథాసందర్భము విచారింపఁగా గరుడునెక్కి శ్రీకృష్ణుఁడు త్రయోదశినాటి ప్రొద్దుటికి నచటికేఁగనేయుండెను. కొంత కాల మనిరుద్ధుఁ డూరువారెఱుఁగకుండ నివసించుటెట్లు? చిత్రరేఖ యేమనాళ్లు పటము వ్రాయుట యెట్లు? ఈకథ

యంతయుఁ గొన్నిగంటలలో జరిగినటులు తోఁచుచున్నది కదా !

అనిరుద్ధునిఁ గొన్నిగంటలకాలమే యచటనుంచిన శోభ లేదు. పూర్వాపరగ్రంథవిరోధముకూడఁ బొసగెడిని. కావునఁ గాలవిషయమునఁ నీగ్రంథమంతయుఁ బూర్వోత్తరగ్రంథ సందర్భవిరుద్ధమగుటచేఁ గొఱవడియున్నది. ఈవివక్ష మన కవులకుఁజాలఁ గొలఁది.

IV

హాస్యరసము.

చాటువులు—లంకోపరప్రహసనము—సోమన—ఎఱ్ఱాప్రెగడ—శ్రీనాథుడు—ముంచనమహాకవి—నన్నయభట్టారకుడు—ఔచిత్యవిచారచర్చ—మానవల్లుడు.

చాటువులు

హాస్యరసము ఆంధ్రవాఙ్మయమునఁ జాలఁగొలఁదిగాఁ గానవచ్చుచున్నది. ఆదికవుల కవితలయందంతేను మనోహరమైనహాస్యరసముకలదు. చాలఁజోటులఁ జదివినవెంటనే తెలియరాక కనుపుబ్బఁజేయునంతయెక్కువకాక యందయి మిడియున్నది. సంస్కృతకవులీరసమునంతయు మొదటినుండి తుదిదాఁకఁ బచ్చిబూతులబుంగగారచించిరి. లటకమేలకముమొదలగు కొన్నిప్రహసనములలో నగ్నులగుమగవాండ్రును ఉచ్చమ్లియలగు నాండ్రురును బాత్రలు. ఇట్టిహాస్యరస మసభ్యము.

తొలుదొలుతఁ బ్రతివిషయమును మిగులసామాన్యము

గానుండి కాలాదిపరిసరములచేమాఱుట ప్రకృతి. అటులనే క్రమముగా ఈరసమును ఉన్నతదశకు రావలసియున్నది. తెలుఁగు చాటువులలోఁజాల హాస్యరసమొలుకు పద్యములచటనచట వినఁబడుచున్నవి.

క. పారిభద్రతరుశాఖికలమేల్కని । బ్రాఁతిగఁబలుదోమికుభ్రపరిధానుఁడవై
మాతామహుఁడవుపెద్దవు। తాతా! నాపీఁపుగోఁకు తావా? లేదా?

అనునీమొదలగు పద్యములు చరిత్రకారులు సేకరింపవలసియున్నారు.

లంబోదరప్రహసనము

ఆంధ్రద్రావిడదేశములలోఁ బ్రచారమునందున్న లంబోదరప్రహసనము చాల ససందర్భముగానున్నది. గ్రహచారవశమున దానికిఁ గాళిదాసకర్తృత్వమొడఁగూర్చి కాళిదాసప్రహసనమనియు వ్రాయుచున్నారు. ఇంతియకాక దానిగుఱించి యొకకథ యల్లినారు. భోజమహారాజు కపాలమందు జలభాగమెక్కుడయి యచటనొకచిఱుకప్ప పొడమ దాననాతఁడు మిగులబాధితుఁడయి వైద్యుల రావించి తెలుపఁగా వారు బిట్టునవ్వునెడల నాకప్పయుబికి బయటఁబడుననిచెప్పఁగా నొవ్వుచేనాతఁడు నగవుచెందకుండుటచేఁ గాళిదాసుఁడీప్రహసనము విరచించి యాతనికి వినిపింపఁగా నాఁగుకొనలేక యాతఁడు పకపకనవ్వెననియు నాకప్పకపాలమునుండి బయలువాఱెననియుఁ గథాకోవిదగ్రామవృద్ధులిటులు కథలుచెప్పుచున్నారు. తత్త్వము విచారింపఁగా నీపుస్తకము విరచిం

చినాతఁడు కాళిదాసాపరనామధేయుఁడగు వేంకటేశ్వరుఁడు.

హాసము మూఁడవ్వంని సేసేఁటి పాత్రుప్రలచేఁగలుగును. పాత్రములను సన్నివేశములఁబొందించి చమత్కారమాటల నాడించి నగవు తెప్పించుట ప్రస్తమావస్థ. ఇన్నూఱుమున్నూఱు ఏండ్ల వెనుకనే ప్రహసనములు వ్రాయుకవులు ప్రచురముగా బయలుదేఱిరి. ఏఁబదియాఱవదేండ్లకు మున్ను సంస్కృతకవులు వంగదేశమున నుత్పన్నులయినవారును దొంగరీతిగానే ప్రహసనములనసభ్యములుగా వ్రాసిరి. డిండిమ ప్రహసనమును సభ్యముగనేయున్నది. తెలుఁగు భాషయందును సంస్కృతము ననుసరించిన వీధినాటకములు ఒకటి రెండు కానఁబడుచున్నవి. వానియందు హాస్యరసమే లేదు. ఆంగ్లేయభాష ననుసరించి తమ ప్రౌఢశక్తిచే గందుకూరి వీరేశలింగకవిగారు కూర్చిన ప్రహసనములే నేటికి హాస్యరసమును బోషించిన యుత్తమ గ్రంథములు. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారునునింకను జక్కని హాస్యరసమును బోషింపఁగల వారై వన్నెకెక్కుదురు.

సోమన.

హాస్యరస మీకవి తిన్నగాఁ జిత్రింపలేదని, రా. అ. శర్మగారు వ్రాసియున్నారు. ఉకుమళ్ళ అచ్యుతరావుగారు హాస్యకరుణరస మిశ్రిత మైయున్న భావమును గమఁజిత్రముగా నిరూపించియున్నాఁడని హంసడిభకోపాఖ్యానమునందలి

క. ప్రేలెడు వెంప్రుక లిరుగఁపైఁ
గాలఁగఁదలయూఁచు దొప్పఁ జొప్పన నోటం
గేలనడిచి కొను సెలవుల
లాలలు దొరుగంగ నన్నలాయని యొఱలున్

క. రాలంపలయడిచి కొనున్
నేలంబడి పొరలులేచు నెత్తురు లుమియుం
గేలిఁబడి రిపులు సూడఁగ
నాలుకవెలికి కొనుఁబావునను పన్నికొనుఁక్.

అని యీపద్యము నుదాహరించిరి.

మరణసమయమునందు నెవిరినింత కొంచెపఱచుట న్యాయ్యమునకుదవ్వు. 'గేలిఁబడిరిపులుసూడఁగ' అని కవియె వాచ్యముచేయుచున్నాఁడు. తాఁచుఁబాము బాణావిష్టముగాఁగొట్టి యది యంత్యావస్థయందుఁ బడగనెత్తి కొట్టుకొనుచు, నేలను గఱచుచుఁ బ్రాణములపోకకు వేదనపడుచుండఁగాఁజూచు బాలురవంటివారుకదా యీరిపులు. తొడలుగెడయ నేలంగూలినరాజరాజునుభీమసేనుఁడుతన్నలేదా? అది కొంచెపఱచుటకాదా? యని యందురేమొ? అగును. నేఁటికాలమునందును అనేకహేతువులచే రాజ్యమును బరిత్యజించిన చక్రవర్తులను మానవమాత్రుఁడు కొంచెపఱచుచున్నాఁడు. భీమునకుఁ బ్రతిజ్ఞ తోడుపడుచున్నది. ప్రతిజ్ఞను నిర్వహించుకారణమున నాతఁడా తెఱఁగొనర్చినాఁడు. నవ్వుటయనునది లేఁతపని. రాక్షస చక్రవర్తులు మునులను దేవతలను బాధించునపుడు చాలఁబురాణములందీమాదిరిగనే యున్నది.

ఎఱ్ఱాప్రెగడ నృసింహపురాణమునందు.

సీ. తపములఁ గ్రుస్సినవపసులఁబట్ట తె
ప్పించి యచ్చరలతోఁ బెండ్లిసేయు
మోహంబుతో నశ్వముఖుల లాయంబులఁ
గట్టి బోకిరీనియలఁగవణమెత్తు
భుజగేశ్వరుల శిరంబుననున్న మణులూడ్చి
కొమారార వట్టునగుండులెత్తుఁ
తెలఁగి గంధర్వులచేతి వీణెలు పెఱి
చులకచ్చి పాడించిచూచి నవ్వు
గీ. ఋష్యములు పాదుకలు ఘుటికములు నపహ
రించి సిద్ధపుంగవుల గారించుచుండు
భువనబాధలు తనకిట్లు ప్రొద్దుపోక
లుగ సురారాతి పేర్చినుల్లోకుఁడగుచు.

౨. ఆ. ౧౨౩

ఇట్లతని చేష్టచెప్పి హాస్యరసమును వెలువరించినాఁడు.

శ్రీనాథుఁడు.

శ్రీనాథుని హరవిలాసమునందు

సీ. తలమీఁదిచదలేటి దరిమీలఁదినఁ జేతు
కొంగలు చెలఁగి కొంగొంగురనఁగ
మెడఁదన్ను పునుకల నిడుపేరులొండొంటిఁ
బొరిఁబొరిఁదాఁకి బొణబొణుగురనఁగఁ
గట్టినపులితోలు కడకొంగుసోఁకియాఁ
బోయుత త్రెడి చిఱ్ఱుబుఱ్ఱుమనఁగఁ
గడియంపుఁబాములు కకపాలలోనున్న
భూతిమైఁజిలికిన బుస్సురనఁగఁ

గీ. పమ్మిపూఁజాలి పునుకకంచమ్ము సాఁచి
దిట్టతనమున బిచ్చము "దేహి" యనుచు
వాడవాడల భిక్షించుకూడు గాని
యిట్టిదివ్యాన్నములు మెచ్చనేరవుండు.

హ. అ. ౧౬.

ఇట్లు విసువుచే హిమవంతుఁ డనినటుల రచించినాఁడు. కోపముచే విసువునొందియున్న విశేషగుణముల నింకొకనూదిరిగా నారోపించుటచే దీనిహాస్యముచేకూరినది.

ఇటులనే

సీ. పుళిందశబరులు గన్నదమ్ములు గాఁగ విహరింప
విద్యాధరాంగనా విటగణంబు
గింపురుషకామిని కాముక వ్రాతంబు
బోఁతాలఁ గొనిమోఁద యక్షగోంద్రు
కకపాల వెలిబూది కన్నులలోఁ బ్రాఁకి
బాధింతురప్పరీపల్లవులు
గరుడభామా భుజంగ ప్రతానముఁ బట్ట
బాధింతురురుయోగపట్టముల
గీ. నాగడీలు మహాధూర్తు లగదుఁగాక
లుద్ధతులు గొందఱు పలుగాకులుడుకుడుకు
లాకతాయులు శకులు గయ్యాళులగుచు
నోషధిప్రస్థమెల్ల నిల్లిల్లునడుక.

అ. హ. ౧౦.

ఇందు నగవు, దానిని మీఁతినయ్యల్లరి వెల్లి గొనినటులు అల్లినాఁడు. ఇదియు వారిచేష్టల వర్ణించుటచేఁ బొడము చున్నది.

కేయూరబాహు చరిత్రమునందు మహామహుఁడగు మంచన మహాకవి కథలయందుఁ జక్కని రీతిగా హాస్య రసము ననుసంధించినాఁడు.

సీ. ఆ తేనెవొట్టున కచట నీఁగలు మూసి
      కొన వానిఁ బట్టంగ నని కడంకఁ
   జీఁగ నచ్చొటి కొక్క చెలఁగి యా చెలఁగ ద్రిం
      గిన బల్లి నొక పిల్లి దినియె నంత
   నా పిల్లిఁ గఱచె రాజాక్షినాయగు వేఁట
      కుక్క, యొక్కటి, దానిఁ గోపమునఁ
   బొడిచె విడాలంబు, నొడయని నగరఁ గ
      క్కలవారు చంపి కడఁగి దాని
గీ. దాని వాడవారు తవిలి చంపించిరి
   కుక్కనంతఁ గినిసి కుక్కవేఁట
   కాండ్రు కొంపచేరి కత సవిస్తరంబు
   నృపతితోడఁ జెప్ప నృపతి యలిగి.   కేయూర-

దీనియందుఁ దేనెబొట్టునకెన్నియో మూఁగి కడఁ దేలుట హాసము నొదవించుచున్నది.

నన్నయభట్టారకుఁడు.

నన్నయభట్టారకుఁ డరణ్యపర్వంబున

క. నలుఁగానమిన్ననంబునఁ।
   గలవెవ్వడు కాంతుమ్రగ కరులను సింహం
   బుల బుక్షంబుల నిది మ
   ర్త్యుల కవిషయ మాతపంబు దూఱదు దీనన్.

అ-౧౧౦౭.

దమయంతి యాటవికులఁ జూచి నలుని విధాగు కాంచితిరే యని యడుగఁగా వారు, 'కలనైనను కాంచము క్రూరులను సింహంబుల ఋక్షంబుల' యని ప్రత్యుత్తరము చెప్పిరని యిట్లు చెప్పినాఁడు. దీనియందు స్వల్పముగా హాస్యము పొడముచున్నది. కాని దమయంతి కప్రస్తుతము. అయినను గిరాతులకు విషయము గోచరింపదు. ఈ హాస్యము పదముల యందు గాక చమత్కారజనకముగా నున్నది.

ఈరీతిగనే ఆదిపర్వంబున, ఫల్గునుఁడు ద్రుపదునిఁ గట్టి తెచ్చినయపుడు ద్రోణుఁడు.

క. పిన్నటయ్యె ద్రుపద నా
హోరాజా! యుల్లసము ... వెట్టి విడిచె
ఏకాంతమెన! యుహాహా! ను
హోరాత్మ్యమదాంధకార పడిపాటెనో. ౬–౯౦

అని యుల్లసంబులాడినాఁడట. దీనియందుఁ జక్కని హాస్యము కానవచ్చుచున్నది. మాచన మహాకవియు నిట్లనే.

క. ఈ బలము ... తూపు మ
హోడగనుఁట! కప్పుపువ్వులట యంపులె
... జింపవాని కెల్లె
రాజట యొకకప్ప యట్ట నగవులు గాదే?
— యూ. ౩–౨౧౮

ఈ పద్యమునఁ జక్కని హాస్యము చూపించినాఁడు.

నాచనసోమనాథుఁడు ఉత్తరహరివంశమున.

సీ. జడలు క్రమ్మఱ (గ్రంథలు) వత్తి జరగనీకున్నచో
విడిపించు శిష్యుల వెదకువారు

జన్నిదంబులు కాని సంకెలల్ వైపట్టఁ
జెగఁ బన్ని మిన్నక తిరుగువారు
ముంపటిదిక్కూడి మొలత్రాడుఁ బవిలిన
తోఁకగోఁచులవెంటఁ దూలువారు
డగయొత్తపోలేక డండంబులూడ్చి
హా! విధీ! యనిచేతు లార్చువారు
గీ. గడవసంబులమోఁదినఁ గలఁగువారు
వల్కలంబులు దోఁచిన వంగువారుఁ
జెలులుపోయినవారలఁ జేరువారు
నైమునీంద్రులు దిరిగి రయ్యాశ్రమమున.

౧-౧౦౭

ఇటులు నరకునిచే బాధింపఁబడిన మునుల వృత్తమును వర్ణించినాఁడు.

మునులువెడలి కృష్ణునకు విన్నపంబు చేసి తమ తెచ్చిన విధ్వస్తోపకరణంబులు విప్పి చూపి

మ. అది నాయుష్ణవారియవస్త్రి మది నా యోగాపధారాంభస్వయం
బది నా స్రుక్స్రువపాత్రివర్గ మది నాయజ్ఞోపవీతవ్రజం
బది నాదారవయంత్రలేఖిణి మది నాదైణోత్తరీయాజినం
బది నారాంకవకంబళంబని పదార్థాలోకనవ్యగ్రులై.

చెప్పినారలఁట. ఈపద్యమునందుఁ జక్కని హాస్యరసమున్నది. ఇటులనే హంసడిభకోపాఖ్యానమున దూర్వాసుఁడు శ్రీకృష్ణభగవానునితో మాటలాడు నెడను జక్కని హాస్యరసము కాననగుచున్నది. హంసుఁడు దూర్వాసునిఁ బనికినకాలోరగంబుఁబట్టిన తెఱఁగునఁ బట్టికొని

శా. తానున్నక్రొమ్మెప్పువాఁడుబలె సర్వంబిత్తఱిన్ "నక్రొంబ
గ్రానంబట్టిన యట్లు" వీఁపు వెగయంగా నెంతసేపేన ని
ర్మోహంబుండెన్ సమజానుసేయునకు సంయుంజించె నమ్మాని కా
వ్యానంబున్ నవ్వుఁడాజనాభ్యుదయుఁడు వెంబడింపంగ గౌర్యంబునన్.
౫-౬౫.

ఇట్లు నటించినాఁడట. ఇందుఁగూడ హాస్యముదయించు చున్నది. మూలమున,

కాసారం చిచ్ఛేత్ కేకాః।

అని యున్నది కాని యంతమాత్రము తలఁగింపక 'సక్రొం బ్రానంబట్టిన యట్లు' ను నామెత్తఁజొనిపి పద్యమునంతయు నగవు ప్రధానముగునట్లుగా మలచినాఁడు. జనార్దనుఁడు నట్లు నవ్వక క్రౌర్యమును గనుపించుచున్నాఁడట. పాండవుల కింపుగ నవ్వు పుట్టును గాని దుష్టుఁడుగనున్న వానికి జుగుప్సయుఁ గ్రోధమును బుట్టెడును.

ఆకృతివర్ణించి హాస్యరసమును బుట్టించుటలో సోమఁడు సమర్థుఁడు. దూతగ్యాసుఁడనపూనింపఁబడి కృష్ణుని సుధర్మాసభాంతికమున,

క. ఆ యున్నదుఁగా నియుసంగను
విఱిగిన మొంటొంబుఁ మసిసి ప్రేలెను కోఁచుఁ
బట్టయులయిన కేంకమునయి
చుట్టుముట్టఁ జాఁడను కెట్టంగు చూపులతోడన్. ౫-౭౯.

ఇట్టులు వాకిట నిలువఁబడినాఁడట. ఈ యాకృతిం గాంచిన నెవరికి నగవుపుట్టకుండును!

ఔచిత్యవిచారచర్చ యందు హాస్యరస మౌచితిని బాసి యుండఁ గూడదనిచెప్పి క్షేమేంద్రుఁడు అనౌచిత్యమునకు ఉదాహరణముగా, శ్లోకములోని

(౧) చుంబనసక్తకిశోరస్య [illegible] నంచ్యుతమూల మాత్మనో నవనాత్ జిహ్వామూలహారి [illegible] (౨) శ్వాపదస్య కృత్వా నిరక్షరత్.

ఈశ్లోకము నుదాహరించినాఁడు. బీభత్సరసముచే నధివాసితమయిన ఈహాస్యరసము ఉల్లికింపుచే మొత్తఁబడిన క్రోధివ్యరిన [illegible] జుగుప్సితమగుటచేఁ జమత్కారము తిరోహితమగుచున్నది. ముదియముద్దులాటయందు నాలుక తెగఁబడి కంఠమునఁ గొట్టుకొనుచున్న జాఱిపడిన నుమియుటచే బీభత్సమునకే ప్రాధాన్యముగాని హాస్యరసమునకుఁ గాదు.

ఔచిత్యముఁ గాయని హాస్యరసము కొలఁది కొలఁదిగా మనకుడుపలభ్యమాన మగుచున్నది. శ్రీనాథుఁడు నైషధమున,

గీ. ఓమె యోమె యిదేమె తేమె యేమె
వే నోపుప్పుం [illegible] మేలమాడి
మేమె మె మోఁ [illegible] యొక్క మెలు వేఁటు
"మేఁక మేఁక" న [illegible] ౬-౧౧౭

[ఓమె=ఓస్త్రీ [వ్రాఁతప్రతులందును పూర్వముద్రణము లందును "ఓమె" అనుదియున్నది "ఆయమ్మ" "ఈయమ్మ" "ఏయమ్మ" యను "ఆమె" "ఈమె" "ఏమె" అయినట్లే "ఓయమ్మ"

(౧) దానిపెదవులు పట్టుకొనఁగా, దానినోటినుండి జాఱి నాలుక తెగఁబడెఁ. గాండ్రించి యుమిసెనని యర్థము [illegible] నాల్గవపాదము ఛట్టోపదేక్షితులు కౌముదిలో నాఁడు.

యనునది ''ఓమె'' యనుచున్నది. ధ్వనిప్రముఖలను బోలిన తుల్యమాయిన యీ మునుకూడి సాధువుగా కనిపించెనని యూహించుచున్నది]

...లేమ=ఓయింతీ. ...మెరుపుల్పులు=శిఖలు, తేజ=కొనరావు, ...[ఒకడు,] ... =సంపాసము, ...(జలముండయున్న యీ యందలి ''ఓమె'' ... మేమి మేమెలు= ... [... మేమె మే ... అనుచున్నా డు—కావున ...] ... =... [ఓ) [౧)

... పద్యము కూర్చినాడు. ఇందు మేమ యనునది మీను కారములచే శబ్దచంద్రికమణముగాను పలుభాషామయమయి పద్య పుష్టకరము గాకరముగా నున్నది.

మాత్రసన్ని.

సుభద్రాపరిణయము శ్రీగణపతియును, మాధవభట్టును:-

బలరాముడు—(...) ... ... ప పా...

చ ... నా! ... నా! ... నా! కడుంబడిన్ ... నా! యదేల? ... గుటికే.

ఇట్లు చెప్పినాడు. ... నాయీ యక్షరములు పునరుక్తములయి నర్తించుచున్నవి

సోమనాథ మహాకవి కరుణామిశ్రమయిన హాస్యరసమును కరుణరసమునుగూడ చక్కగా బోషించినాడు. హంసడిభకోపాఖ్యానమును నాయీయి ... చూచునది.

---

(౧) ఇది సర్వంకషా వ్యాఖ్యానము.

మూడవ విమర్శము.

i

సోమనాథుఁడు మహావిద్వాంసుఁడు—హంసడిభకోపాఖ్యానము—ఘంటాకర్ణోపాఖ్యానము—జనార్దనుఁడు

ఈమహాకవిబుక్కరాయనిశాసనమున

. . .   .
. . .   . సకలాగమవేదినే
అష్టాదశపురాణానామభిజ్ఞాతార్థవేదినే
అష్టభాషాకవిత్వశ్రీ శ్రీవాణీజితసంపదే
సోమాయ నాచనాంభోధిసోమాయామితతేజసే

అని యుల్లుదాహరింపఁబడినట్లు సకలాగమవేదిగాఁగానఁబడుచున్నాఁడు. తత్త్వశాస్త్రమునం దీతనికిఁ బాండితి యనుభవముగానున్నట్లు ఈగ్రంథమునఁ జాలఁజోటులఁ దెలియనగును. తత్త్వశాస్త్రము పుస్తకమూలముగాఁ జదువుటయేకాక ఆత్మానుభవము పొందఁగలవాఁడు. జీవికకై సన్న్యసించి తాటదమ్మనివేసమునై చిక్కొని తిరుగాడుట తెనకు సమ్మతికానట్టులు, హంసడిభకోపాఖ్యానమున సొగసుగా, హంసడిభకులచేఁ జెప్పించినాఁడు. అచట హాస్యముకూడఁ దొంటినలెఁగాక బాఁగుగాఁ బోషింపబడినది. వారు దూర్వాసు నిట్లవమానించుచున్నారు :-

చ. గిరిసినకూడు తెచ్చి నలుదిక్కులబోడలు తిండిపెట్టఁగాఁ
బెరిఁగినపొట్టతోడ నొకకేఁటపయిం దొరవోలె నెవ్వరిన్

సహనగానందు పట్టుకొని చాఁగఁబోన్న పతే గొలుంగుఁడ
క్షారి బలుమోపువోచు నయగారితనంబున యుక్తి గట్టినన్.

గీ. భాంధవులఁబాసి తమయిల్లు పట్టుపడిచి
తల్లిదండ్రులువగనఁ బ్రవమలోపె
భోగతలలుగాఁ బఁసియు పాలునల్లి
వీనిమాటలచేఁ గదా వెల్లురి.

చ. ఎఱుఁగనగాక లోకమున నెవ్వరికైనను మేలుసేయఁగా
నౌఆపగునాశ్రమంబున సమున్నతమైన గృహస్థధర్మముం
బాగడ్వఁచిగోఁచిగాని హాజడుహా ము కన్నే
ప్రతిగలనేటినన్ గొలుచు పాత్రుఁ డుంగు తలంపఁగన్.

వ. అని పలుకుచు నయ్యగున్నగు సమ్ముఖాన నిక్కనిరి.

సీ. ఆలుకునమెలుకతో నాశ్రమంబిది మెచ్చ
తేనగా గృహవేష నేలయొక్క ?
వేసపంగానుగొంటె గంధమూసుంతను
కాక సంసారసౌఖ్యంబు వాని
కి పెద్దలన్నకొం కునాకరాత
లంబుఁ గన ''తాఁ జెడ్డ వాఁడు
వెనకె యున్నే నసలిచ్చ'' నమవాట
నిజముగా గోట్టి నిన్నవంటి

గీ. నొయలు చీరని తలఁతేని నున్నవాడ
మేము గృహివిగాఁ బండయత్నించ్చుఁగాక
నాకిసుఖమెుందుము ... ... "

స్వానుభవములేక భార్యమీఁదికోపముచేతనో మఱేదో కారణమునవో కోపముఁజెంది సన్న్యసించినవారికీపద్యములు వినిపించిన వారికె నగురుపుఁబోటు పుట్టితీరును!

వీరితోఁగలిసివచ్చిన జనార్దనుని చే, యతినాయక దూషణము చేయరాదనియు, పంక్తిమపదంబుఁజేరఁ గోరువారికి

యాశ్రమ మత్యుత్తమ మయినదనియుఁ జెప్పించి యుత్కృష్ట ధర్మమును వెలిపుచ్చినాఁడు. కాంచుఁడు.

క. న్యాయమునఁ బ్రవనుఁడై పుస
పాయువు (?) జీవించు గృహస్థాచారము ని
ర్ణేయముసలిపి యుండెడు యా
నాయకుఁడు ...ముఁ జేసినఁ బనులు ...నుస్.

శా. నాం...డై ...డి బ్రహ్మచారిగృహివానప్రస్థ యత్యాశ్రమం
బు...వల్యంబున ...లం...ముల...ంబుగ ...నాఁ...ట్ట పి
... ...పించిన నంపదుండుఁ...డు ... యోగ్యాచారమ్మయిన్
మే...ట...కి వీరఁ...వానుఁడై మీమీ ...నఁ. (౧ ఆ)

ఇట్లు చెప్పి జనార్దనుఁడు, వానితోఁ ...యెఱియొనర్చుట తనకుఁ గీడని తెలిసికొని శ్రీకృష్ణభగవానుని వేడుకొనినాఁడు.

శ్రీకృష్ణ భగవానునిచే దూర్వాసుఁ డిటులు చెప్పించినాఁడు.

ఉ. ఆన...ంప...ట్ట హృ...యంబనుకాఁగున యోగవాసనా
భ్యాసపు...ఁగాఁచుటకు ...గమ...కుముం...గిల్చి యా
యాసవిహారి...గృహికి ...స్థలంబుపైఁ
బో...సినని...ను...హిం...యాఁ...నియట్లయుఁ ...డుఁ.
౨-౮౬

చ. మ...సుఁగ...రించు ...మ నములంజాఁ ...పుచ్చి మెచ్చుఁజాఁ
గఁ...నిక్రోధకాముల గిం...గించి...కారముఁ
జ...హృద్ధ...వాఁచవు ...ట్టలవాకి...తొలఁగిచి ...లముం
జతీనడెయున్న నీకునాక...టి...టి వేఁడఁగ...నే ?
౨-౮౭

ఇటులుత్కృష్టముగా యోగమునకు సద్వైతమునకు

నైష్కర్మ్యమూపాదించి ప్రతివానికిని సంసారమునఁ రోఁతఁబుట్టిం చుటలువారియుట యొక్కరికి నయితికాదు. కృష్ణుఁడు దుర్వాసునితో నాటకారమగా యమలులకుఁ బ్రహ్మానధర్మమని చెప్పు నీపద్యముఁ గాంచుఁడు.

క. దానము ధర్మము చెప్ప
జ్ఞానము నల్పంబు ... యు తపము పుణ్యసో
పానము నయినను యిటు
దానఁగద యులుకు ప్రధానము ... పఁ

చమత్కారాసు శాస్త్రవిషయముల మేళయుకోతిగా గ్రంథములలో రాపాకుట కాక భక్తిరసము సీమ పోకిని మిగు లనుత్కృష్టముగాఁ జూపించినాఁడు.

... ర్యానము

ఒక్క ఘుటికాకర్ణ ... మే బమ్మెర పోతనార్యునకు నొప్పునే మొదలుపెట్టినది చెప్పవలెను. కేవలమూ భక్తియు రూపకల్పనమందలి యానందము కాని పరవశించుటమాత్రమే కాక, ఉచ్చశ్లోకమగు భక్తి నెలకొన్న యద్వైతానందమును ఈశ ధారాప్రవాహమునం గురియు పద్దెములుగాఁ బోతఁ జేసినాఁడు. 'యస్మాన్నశ్రమతే సమాధిషు పరం బ్రహ్మప్రమోదార్ణవమ్' అని శ్రీహర్షుఁడు చెప్పినట్లుగాఁ జూచి యానందించుచున్నారము కాని యీమహాకవియొట్లు సమాధిలో నానందించెనో మనవిరా యుపాఖ్యానములఁ గాంచి యట్టి యానందమును గొంతయనుభవించుచున్నారము. బమ్మెర పోతనార్యుఁడు కేవలహాసము కానుపింపఁజేసి యానందింపఁ

చేయుఁ గాని యందు జ్ఞానమునైక్యముజేసి యద్వైతానంద సుఖమొనఁగూర్పఁజాలఁడు. ఈతఁడో యటులుగాదు. భగవంతుని రూపముచూపించుటయేగాక, ఆతనివెలుఁగు హృదయగేహంబులో దీపమెత్తునట్టులు గావించి 'సోహం' (ఆతఁడేనేను) అను సద్వైతచరమానందము ననుభవింపఁ జేయుచున్నాఁడు. అమృతధారాధికము చూఱలాడునట్లు, భాగ్యదేవతకూపుచేపట్టినట్లు, ఆ మహానుభావుని సందర్శనమును నిరూపించుచున్నాఁడు.

కంసారి పురారింగోరి తపంబుచేయుచుండఁగా నిరుపుర (పిశాచముల్) రాక్షసులు, కుక్కలు, పిశాచసైనికులు వెంటఁదోడ్తేర, వేఁటకు వచ్చిరి. వారిమోములు వికృతములు. దంతంబులు విరళములు. దాడలునిడుపులు. మెడలునిక్కియున్నవి. గోములు ముడివడినవి. ముక్కులు ఘుమ్మూర్ముల లు. వెండ్రుకలు పాటలవర్ణములు. తలలుచింపిరిగానున్నవి. బొమ్మలు బొక్కలు. పొట్టలులోఁతులు. గ్రుడ్లులుమిడిమిడివి. వీఁపులుగూనులు. వ్రేళ్ళుకొంకిగానున్నవి. కాళులు లావులు. చేతులీడ్చఁబోయినవి. మూఁపులుకోలగానున్నవి. తొడలుగుదిగొన్నవి. ఇట్టియాకృతికిఁదోడు వెట్టినవ్వు; కహకహ హారావములు. కాలినతాటిచెట్లులవంటి రంగుపాడవుతోనా ప్పారుపీరిలో నొకఁడు.

చ. పిరికినిదాంట్చునెత్తముగఁ బ్రేవులుచుట్టికపాలపాత్రిలో
విరియఁగలంపఁ గ్రొన్నెత్తురు వెండ్రుకలేనితోలుకగ్రైచునె

త్రుచవి చూచుఁ గంపెలు "తు హా" యని క్రాయుఁ బ్రిసాలధారలం
జెవిసి ప్రేతిమాలికలఁ జిమ్ముఁ బిశాచవిభుండు వేడుకన్.

(౮-౨)

మఱియొకఁడు.

చ. కలచిన పెనుఁగున్ డెడఁద కిప్పరయున్ మొలఁబచ్చి తోళ్ళునన్
బుర్ల యులపేరులున్ మెపడు ప్రాఁత కుసుమ్ముని మాఁగునీఁగలున్
జెలిగిన వాలుకా మ్ముపయిఁ జేరిన నెత్తురు త్రేవుడుం గడుం
బెలుముల చూపులం గనుచు బీభనరంబులు గల్గు టీపసై

(౨-౧౨)

ఇటులు వచ్చువారల భగవంతుండు కాంచినెమ్మనమున విస్మయము నందినాఁడు.

పిమ్మట వారు పరులగళంబు దెగనడిచి వచ్చినరుధిరంబు చవిగొన రుచియగుటయు,

యోభుం క్తేనవపసః　　　　భ. గీ

అనుభావము నెఱుఁగువార పోలె, హరికి సమర్పింతంబ య్యెననుచు నద్దేవుని సహస్రనామంబులు పేరుకొని పిదపఁ గృష్ణునిఁగాంచి వారిలో నొకఁడు

ఉ. ఎక్కడివాఁడెవన్నఁగడు నింపుగఁ గాఱపింజరించెడి
చక్కని మేను సిగ గవచంపము నెందును గానమక్కటా
నిక్కము మాకుఁ జిత్తములు నీరగుచున్నవి కూరిసత్వముల్
తెక్కలి గొన్నఁ బొక్కపడదే మదిలోనినుఁ గన్నతల్లియున్,

శా॥ చేతో జాతుఁడు నీవు నేమవురుడో శీతాంశుచూడామణిం
బ్రీతింగోరి తపంబుచేసెదో విచారింపంగ నక్లైగున్
బాతాళంబును నేలయాంబ్రిదివముం బాలించు సిద్ధుండవో
నాతం డీరిసను నేలవచ్చిన జగన్నాథుండవో చెప్పుమా.

(౨-౧౩౩)

ఇట్లాతనిగుఱించి పలికెనాఁడు. ఇంతటి వికారాకృతి ఘోరకృతి కలవీరు, ఈప్రపంచమున భగవంతునితో నెయ్యమును పెంచికొనినారు. హృదయము మాత్రము పోవుచున్నది. విప్రకళేబర మాంసంబు వీరలిష్టపడునట్లుగా యనిసంశయింపఁబడిలేదు. మేఁకవంటి జన్మమున్కొను నొక కసాయివాఁడు తనయంగడిలోఁ దీసికొని యమ్ముచుండెను, చంపియు మేఁకసరము లతోఁ గూర్చిన చిత్రాలు వ్రాయుచున్నాను నానందించుట మనయునుగాను న్నారము. వృత్తియేదైననేమి? రూపమేదైననేమి? ప్రకృతిలోఁబడిన తరువాతనేదేని వృత్తితప్పదు. మనము మాత్రము నిష్కల్మషముకావలయును. అదియుండెంబో వీరలకేమి కొఱఁత?

వీరలఁ దిగంభస్థలంగా నెంచెఁగి శ్రీకృష్ణుఁడు వొంచెను వారల ఘోరకృత్యములఁగూర్చి యదలింపఁగా దమవృత్తి ననుసరించి

శా. ఘోరాకారులు నేను నాయనుజుఁడీ కాలాంతకుండేము ము
క్రూరంబింగొనియు కన్నదేమపనికై కైలాసశైలంబునన్
జంటన్ నమ్ముసంసారమేయామమున్ నీకైన్యంబులన్ దావెయే
వెంటబోయి వేమఱు కారుణ్యవిల్లో వేఁటాడఁ రెయివ్వనున్.
(౨-౧౪౦)

అనిపలికి

ఆ॥ నీవుపోవు సంగ్రామము నీకుమారు
మాటలేటికి నను మమ్మారలు తెలుఁడు
నటఁబ్రేమలు వచ్చులు నాసనంబు
చేసికొనినమానసంబున శ్రీకృష్ణ (౨-౧౪౧)

అని తమ హరిహరాద్వైతమును దేటపఱచినారు. ఈ సందర్భమున శ్రీ శర్మగారు, 'ముక్కంటిఁ గొల్చుమనుట ప్రాసమునకై వచ్చినది. లేక హరిహరాద్వైతము బోధింప దలఁచుటో కవి వ్రాసియుండును. కాని ముక్కంటాకృష్ణ మను పరమవైష్ణవుఁడు.' అనివ్రాసినారు; కాని మూలమున, ఈశ్వరానుయాయులని వ్రాయఁబడియున్నది.

"[illegible] నామ్నాహం [illegible]
[illegible]

—౨౩

[illegible]

...   .

[illegible]

...   .

[illegible]

అనుశ్లోకములవలనఁ దొలుత విష్ణువును ద్వేషించువారలనియు, ఈశ్వరారాధకులనియుఁ బిదప బోధితులయి విష్ణువు నారాధించు వారలనియుఁ దెలియుచున్నది. కావునఁ గవి తన హరిహరాద్వైతము వారలకుఁ జెప్పిపెట్టలేదని మనమెఱుఁగఁదగియున్నాము. వీరుతొలుదొలుతఁ బరమశైవులు పదపడి విష్ణువుఁగూడ నారాధించి హరిహరాద్వైతము నవలంబించుకొనినారు. ఇచటి మూలశ్లోకముల ౨౩ శ్లో— నుండి—౩౨వఱకును గల గ్రంథమునుజూడఁదగును.

ఇటులువారు తలఁపునఁజూచినరూపును వెలిఁజూచినరూపును, నొకటిగాఁగానఁబడినదఁట. ఆహా! రూపకల్పన యి

చటఁ బరమకాష్ఠనుగాంచెనది. ఇట్టిభాగ్య మెవనికేఁగలుగు
ను? ఇట్టి సవికల్పసమాధిలో శ్రీకృష్ణభగవానుని నిటులు
వర్ణించినారు

సీ. త్రొమ్మండ్రు కోడుకులఁ దొలివేలుపులఁ జేయఁ
బొడమించునే దేవు బొడ్డుకమ్మి
గాఁడుతోఁ బ్రవలఁ గాత్రి మున్నటిగరితెగాఁ
బరగునే దేవుని పాదతటిని
చంద్రుండు సూపులై పగలింటిరాజుగా
నలఁతి యేదేవుని వలనికన్ను
వేయిమానికెపుదివ్వెల తోఁపఁబడగలు
మాళ్ళునే దేవుని మఁకపాన్పు
ఆ. మునులకల్లనే దేవుని మూర్తి నెలుఁగు
హృదయగేహంబులో దీపమెత్తినటులు
హరి మురారి నద్దేవు మహానుభావు
మనసులోఁ గంటి భవములు మానునంటి

(౨-౧౮౮)

భావగాంభీర్యమును భక్తిజ్ఞానమిళితంబును నగునేతాదృశ స్తుతి నెవరు చూపింపఁగలరు? అట్టి యానందతాదాత్మ్యమం దవలయు; వెలువడవలయుఁగాని యూరకరాదు.

పిదపనాతఁడు కనులుదెఱచిచూచి యిట్లనినాఁడు:

(౧) సీ. పుండరీకములతోఁ బురణించుకన్నులఁ
గారుణ్యమను తేనె గడలుకొనఁగ
మందారశాఖతోఁ మలయఁ జాలెడుకేలఁ
బాంచజన్యంబును పండుమెఱయ

---

(౧) చూ—విరాట్-౧-౧౨-

నుపయాత్రికేటముతో నుద్దించునురమునఁ
కౌస్తుభంబను దివాకరుఁడు తోఁప
నాకలోకంబుతో నవ్వు పాదంబున
నాకాశనదియను నమృతమొప్ప
గీ. నమృతధారాకరము మాటలాడినట్లు
భాగ్యదేవత రూపు చేపట్టినట్లు
లలితగతినున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁ గాంచఁగంటి భవముల వీడుకొంటి.

(౨-౧౮౬)

అని యిట్లు స్తుతించి నమస్కరించి రయోనివిప్రాంబర మాంసము పునుకగిండియలోఁ గడిగి పెట్టి యకుటిలభావముతోఁ 'కృష్ణా! నీకర్పితము, దేవా! ఆరగింపుము! నన్నేలికొనుము. నీకు భక్తిగాని కొండొకటఁ ప్రీతిగాదు.' అని వేఁడికొనిరి.

విధినిషేధములులేని నిర్మలజీవులు గదా వీరు. వీరు కేవల జ్ఞానులుకారు. భక్తిమాత్రము కలవారు. కావుననే 'భక్తి గాని నీకేమియుప్రీతికాదనియుఁ బలికినారు. 'తొమ్మిద్రొ కొడుకుల' యను పద్యములోఁ గవియున్నజ్ఞానము విశేషించి కానఁబడుచున్నది కాని వీరుమూఢభక్తి కలవారు. కావుననే శ్రీకృష్ణభగవానుఁడు

క. ... ... నవ్వుచు
నావేఁడుట నూఱడించి యనుచితము మహీ
దేవునిఁ జంపుటయనుచుం
దైవెక్కిన వాని మేను కరమున నిమిరెన్.

ఇట్లు నిమురఁగా ఘంటాకర్ణునికన్నులు తామరరేకుల బలె

మెఱసెను. కాళులుపనుఁగుతొండములవలెనొప్పెసలారెను. మోము చందురుఁ బురుడించునదాయెను. భగవంతుని స్పర్శ యేమి యొనరింపఁజాలదు ? తరువాత వారిరువురును ఉన్నతపదవినొందిరని తెలిపి కవియానందప్రవాహమున నెల్లర నీఁతలాడించుచున్నాఁడు. మూలమునకుఁగొంచియును వేఱు మాదిరిగా నీఘట్టము వ్రాయఁబడినది.

కాళుఁడీశ్వరుని వర్ణించు పద్యములఁజూతుఁడు.

చ. కొలువఁగ నేరనిన్ను శతకోటి విభాకరతేజ పెగ్గడం
బిలువఁగ నేరనిన్ను మునిబృందవివేక విమర్శదూరునిన్
విలువఁగ నేరనిన్నుఁ బృథివీవియదంతరభిన్ను నేమిటన్
నిలువఁగదయ్య నాహృదయనీరజకర్ణిక పై మహేశ్వరా
చ. ఒరసితినిన్నుఁ బర్జనికపోపలధారల నన్నెఁగానటే ౯
తరసితి విశ్వమంగపిలరైనను నీదెసముల్లు సూపఁగాఁ
తెరసితి బ్రహ్మముఖ్యులగు పెద్దలు బచ్చులు వోలెనెల్లచో
వెరసితి గాని నిన్నెఱుఁగనేరరు నావశమే మహేశ్వరా
౯–౧౦

ఈపద్యములయందుఁ జక్కని భక్తిరసము తొలఁకుచున్నది.

ఇటులనే శ్రీకృష్ణుఁడీశ్వరుని స్తుతించు పద్యములును మిక్కిలి భక్తిద్యోతకము భావగాంభీర్యము ప్రౌఢపదబంధముల చేనొప్పి యాంధ్రవాఙ్మయమున నున్నతస్థాన మలంకరించుచున్నవి.

ఈభాగము బహుళశబ్దాడంబరజుష్టమయినను, అపూ

ర్వములగు భావములతో నలరారు చుండుటచేసి, కొందఱని నట్లు నీరసముగా లేదు. చాలమంది యీభాగమత్యుత్కృష్టముగాఁదలంచుచుండుట అసత్యముకాదు.

మిత్రసహాయకుని కుమారుఁడైన జనార్దనుఁడను విప్రుఁడు జనార్దనుని సందర్శించినపుడు, అతనిభావముమాత్రము సరిగాఁజిత్రింపఁ బడలేదు. ఆయెడఁ బ్రాంతిఁపాలముననే పోయినాఁడు. హంసడిభకులకు దూరమైపోవఁదల్చి శ్రీకృష్ణభగవానుఁడే శరణమనియెంచి యాతని జూసియు జాయని వాని మాడ్కి యాతని చెప్పినమాటలువిని సాత్యకితో వెనుదిరిగి పోయినాఁడఁట. ఇంకొకఁడెవ్వఁడయినను నిటులు రెంటికిఁజెడు రేవడయయి వెనుదిరిగిపోవునా? పాపమీతఁడు సాత్యకితో వెను దిరిగిపోయి, హంసునిచే, (౧) దిట్టఁబడి పరిత్యక్తుఁడు కాఁగా తద్భయంబున నేయరణ్యానికో పాఱిపోయి యచట దాఁగినవాఁడువోలెఁ బిదపడి గ్రంథములోఁ గానరాలేడు. ఈజనార్దనుఁడు ఉత్తమపాత్రము కాని హంసడిభకుల కాశ్రితుఁడగుటచేసి వారికనుయాయియయి దుర్వాసుని హంసడిభకులవమానించినపుడు వారితోఁ దనకలయికను నిందించికొనినాఁడు. కేవలము నిందించికొనుట మాత్రమే కాక, వారియెడ విరక్తుఁడయి వారుపోయినవెనుక నింటికిఁబోయినవాఁడు మఱలవారి సంధివచనములఁ గృష్ణునకెఱింగింపఁదలఁచి 'తీర్థముస్వార్థము' కలిసివచ్చినటులు సంతసించి

(౧) చూ. ౪-౧౮౪.

కృష్ణుఁడే శరణమని నమ్మి యాతనివద్దకుఁబోయి సాత్యకితో మరలివచ్చినాఁడు. ఆపైనాతనిసంగతి కవిమనకేమియు వినిపింపకుండుట వల్మీకి యూర్మిళాదేవ్యాదులసంగతిని రామాయణములో నిసుమంతయు వినిపింపకుండుటవంటిది.

దూర్వాసులు శ్రీకృష్ణభగవానుని సందర్శించినపుడు, వారిద్దఱసంభాషణము గడు ననురూపముగా నున్నది. ఆతఁడు భగవంతుని

సీ. ఏవెలుంగుదునిన్ను నేలనాఁటోపెద
వెడమాయవలుఁబ్రహ్మ వేత్తలెఱుఁగు
రూపు రూపులలోనిరూపు తోఁచుఁగారూపు
చూపనిరూపు నీరూపుచూపి
వేదాంతములకైన వెదకనందనిరూపు
విజ్ఞానరూపమై వెలయురూపు
తేజమైశ్వర్యంబుఁ గొలుపఁజాలెడురూపు
ప్రణవరూపంబుగాఁ బఱఁగురూపు
గీ. పంచభూతసుధాకర భాస్కరాత్మ
రూపమగురూపు నీరూపు రుచిరరూప!
మొఱఁగెదవె మాకు వ్రేళులమొదలుచూచి
వెత్తలుఁగువారికాకులు చిదుమనేల?

(౪-౯౧)

ఇందు రూపులెక్కు కలిసిపోయినవి.

హంసడిభకవధానంతరమున మునులు శ్రీకృష్ణభగవానుని:

సీ. చక్రంబు మేదినీ చక్రంబు నేదేవు
దక్షిణబాహుసౌందర్య మొసఁగు
జలజంబు నాకపాణిజలజంబు నేదేవు
సవ్యభుజంబుతో సరసమాడు

రత్నంబుఁ గాని నీరత్నంబు నేదేవు
పత్నీస్థలంబున నెన్నఁబడును
ఓనాఁడు దానవాగ్రేసరుల్ నేదేవు
చరణపల్లవసమాశ్రయము నొందు
గీ. భానుమండలమును సుధాభానుమండ
లంబు నేదేవు కన్నుల లక్షణముగ
నేదేవు నద్దేవునిఁ దెలియువారు
దేవదేవుని రూపంబుఁ దెలియువారు ౬-౧౩౬

ఋషులు ప్రకరణానురూపంబుగా స్తుతించినారు. ఈరేఁడు వర్ణించిన స్తుతులన్నియుఁ బాత్రములకుఁ బ్రకరణములకుఁ దగి మిగుల భావములతోఁ గొప్పవై సాధకుల హృదయము ద్రవింపజేయును. ఈశ్వరుఁడు శ్రీకృష్ణుని స్తుతించునప్పుడు మూలానురూపముగను (గూఢ) వేదాంతపరిభాషా యుతముగను నున్నవి.

ఇట్టి పద్యములఁ బండితరామయ దండకములుగా రచించి తాను కృతార్థుఁడగుటయే కాక నాకవులఁ గూడఁ గృతార్థులఁ జేసినాఁడు.

ii

పాత్రముల సంభాషణము—జనార్దనసందేశము.

మూల ప్రబంధములయందుఁ బాత్రముల సంభాషణము, సంక్షిప్తముగాను, విపరీతముగాను, విసువుగొల్పునవిగాను నున్నవి గాని నాటకములందలి నాటకీయముగాను, అనురూపముగాను నుత్సాహజనకములుగాను లేవు. అటులు వ్రాయుటలోఁ దిక్కన యాత్రితేసవాఁడు. ఇట్టివలికవులలోఁ

బింగళి సూరనార్యుఁడు తిక్కఁ గొండొకఁడు కానరాఁడని చెప్పవలయుటచే విచారముపొడముచున్నది. మన నాచన సోమనాథకవి హంసడిభకోపాఖ్యానమని వ్రాసినాఁడు కాని నడుమ నడుమఁ గొలఁది కొలఁది మార్పులు చేయుచో నది 'హంసడిభకవధ' అను నాటకమగును. హంసడిభకులచే నవమానింపఁబడి, చినుఁగుగోఁచిపాతలతోను విఱిగిన దండములతోను బ్రద్దలువాఱిన కమండలువులతోను మోపులుగట్టి కూడవడ తెంచు శిష్యులతోఁ గూడి చనుదెంచు దుర్వాసుఁడు ఈనాటకమునకు బీజము. హంసడిభకులు జనార్దనుని జనార్దనునికడకు దూత్యము నిర్వహింపఁబనుచుట బిందువు. సాత్యకి, హంసడిభకాదులతోఁ బ్రసంగించుట పతాక. ప్రాసంగికమును బ్రదేశస్థమునగు చరిత్రము ప్రకరి. హంసడిభకవధ కార్యము. ఇట్టి చక్కనిపంచసంధులతోఁ గూడికొనిన యీ శ్రవ్యకావ్యము దృశ్యకావ్యమును మించియున్నయది. ఏతాదృశసుష్టుములయందు, పాఠకులు ఆయాపాత్రముల సంభాషణములఁ జదివి యాయారసములందు వానివానిగా లీనులయిపోవుదురు. ఈవిషాదాంతనాటకమునకు నాదిమసూత్రధారుఁడగు దుర్వాసోముని పుంగవుండు, నిగ్రహాచారముచే నడవికి వేఁటవేడబమునఁ జనుదెంచి, దురితకృష్టముచే నాహ్న్యాయపరులుగావున మాధ్యందినసవనధ్వనిని విని తదుచ్చారణకుఁ గడునలరి, యాశ్రమంబులఁ జొచ్చి కొందఱు మునులఁ జూచి వారికి నమస్కరించి సత్కా

తుచ్ఛులైన హంసడిభకులచే నవమానింపఁబడి,

క. మండఁగ మండఁగ నార్చిన
ఖండితపీఠములుఁ ద్రుటితకౌపీనములున్
దండముల తుండెములును గ
మండలు శకలములుఁ జూచి మఱునాఁడోసన్ ౮-౨౧

గీ. మునివిరోధముం గట మోపుగట్ట
తేరఁబంచి సహస్రయతిప్రవరులు
తోఁ దరాసెంపవాఁడైన నిపిచోట
నిలిచినిలిచి యహోరాత్రనిగ్గముమున ౮-౨౬

ఇటులు నడిచి రేపకడ, దూర్వాసకోపశల్యంబునఁ జిరియొక్క కొలఁది వాచ్చి వాకిటనిల్వఁగా, సంగజాతెలువచ్చి శ్రీకృష్ణ భగవానునికడకుఁ దీసికొనిచన్నారు. ఆయెడశ్రీకృష్ణుఁడు, గోపినూఁడుచున్నాఁడు. ఆగోపిము సాత్యకంగడఁచిపోవఁ గాలను గేలనుఁ మార్చి చిమ్ముచున్నాఁడు. వినోదైకపరాయణులయిన లోకులును కుమారులును ముద్దులకుద్దులై పెక్కుకీతులఁ జుట్టి యూఁడుచున్నారు. (ఇయ్యది నేఁటి ఫుట్ బాల్ మాచ్ కి సరిపోవుచున్నది.) దుర్వాసునిఁగ ంచుకొనే యాదవులందఱును నాసనాదిపూజ లొసరింపుమని యంతట నంతటరా శ్రీకృష్ణభగవానుఁడు, వినీతుఁడై యతికిఁ బూజ లొసర్చి ప్రసంగమునఁ దింపఁగా నాదుర్వాసఃపరివ్రాడ్విభుండు తనుబన్నములను, హంసడిభకులయుద్ధతిని వాకొన్నాఁడు. పిదపఁ దన యవమానకర్తకును క్రోధమునకును దవుసటుఁ లెటులు చెప్పుచున్నాఁడో చూడుఁడు.

సీ. ఈకె మండలు పంక్తి నెటుచూతు నిట్లత
త్వాపసు సంబులు పగులకున్న
నీపండనివహంబు నెటుచూతు నిట్లత
ద్ధుర్గహాస్త్రంబులు దునియకున్న
నీవస్త్రాలవ్రాత మెటుచూతు నిట్లత
త్త్రాపటచర్మంబులు గాలకున్న
నీశక్యసముదాయ మెటుచూతు నిట్లత
ద్వైష్ణవాంత్రంబులు ద్రెవ్వకున్న
గీ. నకట మోమోట లేక వారంత చేసి
గ్రుదికి పోయిరి "పులిపేపనడినఁ బసుల
వాండ్రడెయెకాండ్రడి" రనుకతవచ్చెనాకు
మునులలోపల "నాలుక ముల్లు నిల్చె"

ఇటులు తనప్రాందసతి కనుకూలముగాఁ జెప్పఁగా నాతనిఁ గొంతకొంత తేర్చి, యావాసుదేవుండు 'దుర్వాసునివినోదంబుగాఁ గొందఱు యతీశ్వరులతో వాదంబు చేయించి బ్రహ్మాత్మైక్యనిర్ణయంబునకు నై యవి వారిచేత నుత్తరంబు లిప్పించుచున్నాఁడఁట.

అట్టి యెడ హంసడిభకులు జనార్దనునిఁ బంపఁగా నాతఁడు శ్రీకృష్ణభగవానుని కడకువచ్చి.

గీ. ఉప్పుడా హంసడిభకులట్లనిరి మనకు
లవణమేంతేని నడుగు యాదవులచేత
వేగరమ్మనుశౌరి నియ్యాగమునకు
నావుడుం బనివూనితి దేవదేవ ౪-౧౫౭

అని తెలుపఁగా శ్రీకృష్ణుండు రోషంబునకు మూలంబైన హాసంబు చేసి యిటులనుచున్నాఁడు.

ఆ. రాజసూయకర్త ప్రాజ్యాభిషిక్తుండు
రచన మెఱయ పాండవ డిప్పుల
చేయఁబంచువాఁడు నెల్లబ్రోలినయంగ
నేచువాఁడెకాని ముద్దుగోష్ఠి ఉ-౧౨౪

ఉ. అప్పన మెంతగానలె సహింపఁదగం బ దొంగిలి యిచ్చినం
గప్పము పేరనేఁడు నొడికాడతనంబున మాపుచ్చఁగా
నుప్పులు తినితేనుమర నాగ్యతలంబున ... తో
నుప్పనఁ గ్రుంగువాఁడు నెటె నుప్పులు తినుగాక యా నృపుల్.

వ. అనిపలికి యాపద్యమునందుఁ ...

మ. కలరా? యింతకు మున్ను యీ ... చెప్పంపఁగాఁ
గలరా రాజులు? గాజులు దొడిగి గాఁ గప్పించిరా? కాలముం
గలుగంగంగా ... జేసెనా? కట్టా! ... గాఁ
గలవారొక్కట మాఁడు పంపుచు బతికుల గర్వాంధకారంబునన్.

ఈపద్యములు చదివినపుడు పాఠకులయెదుర శ్రీకృష్ణుఁడు కానుపించుచున్నాఁడు. రసవత్తరములగు ఘట్టములన్నియు నిటులఁగదా యుండును. శ్రీకృష్ణుఁడు సంధికై రాయబారము పంపఁబడినప్పుడు చెప్పిన పద్యములకంటెఁగూడ నీపద్యములు రసవంతములుగా నున్నవని చెప్పుట యతిశయోక్తి కాఁజాలదు. సంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ జెప్పు

మ. బకవిధ్వంసి జటాసురాంతకుఁడు హిడింబాంతకుం డాగి
చకనిర్మూలనకేళిలోలుఁడు సమరోత్సాహశీలుప్రవ
ర్తకుఁ డా నాగాయుతసామ్యశక్తి ... ప్రతాపుఁడు ... హదా
హతుఁడు భీముండుగాని వచ్చు ... బాహాటోపముం జూపఁగన్.

మ. అటమిన్నందిన యత్రి వానిపాపెంతన్నప్పు భూలోకునె
కృటికయ్యంబునఁ గన్న ఫల్గును భుజాగర్వంబు ... చుటం

తటివానింగొని శస్త్రనూతి సమరోత్సాహంబు పైనెత్తిన
చ్చుటకుంగొందునె వీఁపు సక్త్యనయి నిల్చుంగాక మీసైన్యముల్
[ఉద్యోగ-ద్వితీ-౧౯౮]

ఈపద్యములఁజదివిన నెట్టియుద్వేగముకలుగునో యట్టియుద్వేగ మీఘట్టమునఁ జదువఁ గలుగుచున్నది. పై నుద్యోగపర్వమునందలిఘట్టముచదువుచుండఁగా రామయ్యగారను నొకరు రసపారవశ్యమున నెదుర దుర్యోధనాదులున్నటులు తలంచి సమీపముననున్న స్తంభమును దన భుజముతోఁ దాఁకఁగా నాయిల్లంతయు గడగడలాడిపోయినది. ఈ ఘట్టముకూడ వారికి వినిపించి రసతారతమ్యము తెల్పవలసియున్నది.

హంసుండు చనిపోయినాఁడని విని యమునాజలంబులలోన వానిఁగానక డిభకుఁడేడ్చునేడుపు కరుణారసమునకుఁ గమననుపమముగాఁ గానఁబడుచున్నది.

సీ. నాయొల్లనీవన నరులకే మేలుదు
 పనుఁగావు నడచిన పాయయ్యె నన్న
దేవేంద్రునకునైనఁ జేయిచూపఁగరాని
 గారవోన్నతి నెట్టఁగట్టెనన్న
పార్వతీపతిచేఁ బడసిన దివ్యాస్త్ర
 భూరిసంపద నెల్లఁబోయెనన్న
వలరాజునకునైన వన్నెంపఁగాఁ జను
 తనువిలాసంబెల్లఁ గోల్పోయెనన్న
గీ. యన్ననీయట్టియన్న నన్ననుదినంబు
గారవింపఁగనుండఁ నేఁడెకడునింక

నింకఁ జాల నెవ్వగలచే నిటనిలఁగ
నాకు నేలనతోఁ డిక్క లేకయున్న [౪-౩౦౦]

ఇటులు మిక్కిలి యనురూపముగా నీయుపాఖ్యానమును రచించినాఁడు. యశోదయు నందుఁడును శ్రీకృష్ణుని జూడరాఁగా పాత్రీకృతుఁడగు గొల్లఁడనుగుసుములు అడిగినాఁడు.

ఇటులీయుపాఖ్యానము మిగుల మనోహరముగాఁ జిత్రింపఁబడియున్నది.

నాలవ విమర్శనము.

ఆంధ్రీకరణము

సోమనాథుని నిర్మాల్యలకములయిన విషయములను నేత్రాప్రసగ పె నాయన తెననుసరించినాఁడు మూలమునందున్న రసనిర్భరములగు విషయముల జోలికిఁ బోవకఁగా నెట్టనయాఁ గొన్నిచోటుల వీడినాఁడు.

మూలమున ౧౨౦-౧౨౧ సర్గలలోనున్న విషయములను ౧౮వ యధ్యాయమున ౫౩ పద్యముల వఱకు నాచన సోమనాథకవి తెనిగించినాఁడు. తరువాత ౧౩౨ పద్యమువఱకు గల నరకాసురుఁ డాప్తులని రావించి సంభాషించుట, అస్వర్గభోగంబులిందని మునులను బాధించుట యనుయు నరకుని యోగక్షేమము శ్రీకృష్ణునకు విన్నవించుట యను యివి యవియములు మూలమున లేవు. మఱియు నూటనేఁబది యవ పద్యము మొదలుకొని నూటడెబ్బదియవ పద్యము వఱకు నున్న సత్యభామ నరకునితోఁ బోరాడు విషయము మూలములో లేదు. ఇట్లు నిర్మాల్యములయిన విషయములను దాను వ్రాసికొనినట్లు సాహిత్య రసపోషణమునకై మనసోమనాథకవి విపులముగా వ్రాసియున్నాఁడు నరకాసురుఁ డాప్తులతో సంభాషించుట మిక్కిలిగా వ్రాసినాఁడు. మనవారి సాహిత్య రసపోషణము శృంగారప్రధానాత్మకము కావున నాతఁడా పాళమునఁ బోయి యుండును. అతని కవిత్వమును గొంచి యముగాఁ జక్కఁగ జేసికొనిన యోతా ప్రౌఢయో నీతఁడు పోయిన పోకనే పోయినాఁడుకాని యూర్వశీనరకాసుర సంభాషణ సూత్రమును ఆతనియంతటి సాహిత్య రసపోషణము చేయలేకయో లోకులాతని పోకనే పోయినాఁడని యందురనియో యనౌచిత్యమనియో యందు పద్యములచే ముగింపునకుఁ దెచ్చినాఁడు కానియూర్వశియందు పద్యములలోను శృంగారరసమును నవయౌవనరీతిగా నింపినాఁడు నిర్మాల్యకముగా సోమన వ్రాసిన యూర్వశీయను విషయములను నేత్రాప్రసఙ్గ

ఛాయవలె ననుసరించినాఁడు. కొన్నియెడల సోమనాథుని భావము
లను బహుళములను గూడ ననుకరించినాఁడు మఱియు నెన్నయుఁ గొ
న్నిచోట్లు మూలేతరముగా నెందులకో (౧) వ్రాసినాఁడు చూడుఁ
డు. నాచనసోముఁడు మూలానుసారముగా

మ. "దనివారంబగు దేవతారచిత సంపత్స్వర్గాంతిక స్థలం (౨)
బున నాస్థానముపీఠము వచ్చి మనము పొంగంగ "దా శార్హ్ణ" నా
వినుతింపం దనుసభకు... ... " ౧-౧౦౮
(సా దాశార్హీతి విఖ్యాతా సాంజనాయామని స్సభా)
౨౧౪-అధ్యా౨౮

అనియిట్లు రచింపఁగా, ఎఱ్ఱన;

గీ. అతఁడు......సుధర్మాఖ్యయగు" ౭-౬౭

అనిమూలేతరముగాఁ గ్రొత్తత్రోవఁ ద్రొక్కినాఁడు నాచనసో
ముఁడును బార్హస్పత్యమునకు మహిమ్నోయని మార్చినాఁడు.
దీనికుపపత్తి విచారింపవలయును.

రెండవయాశ్వాసము.

నాచనసోముఁడు నలుబదియెనిమిది యధ్యాయములనవలి నూట
డెబ్బదియవయధ్యాయమును దన రెండవ యాశ్వాసమాతృకగా
జేసికొన్నాఁడు. ఏతత్ప్రక్రియ మూలమునను నలుబదియెని
మిది యధ్యాయముల నించుమించుగా నూటముప్పది పద్యములలో
గుక్కపట్టి నాచనసోముఁడు తనకు దొరకఁడేమోయని భీతుఁడైనాఁ
డోయనఁబరుగుపరుగునవచ్చి కలిసికొనినాఁడు. "శ్రీకృష్ణునియొద్దకు
నొకబ్రాహ్మణుఁడువచ్చి తనకుమారుని రక్షింపవేఁడుట, అర్జునుఁడు
విప్రరక్షణార్థము తానరుగఁగోరుట, నిజకుమారుని యముఁడపహ
రింపఁగా బ్రాహ్మణుఁడర్జునునిదూఱుట, విప్రకుమారులబ్రతికించు

(౧) ఇట్టిభేదములుండుట వల్ల మూలము చాలఁ బాఠభేదము
లతో నింపఁబడినదని యూహింపనగు చున్నది.

(౨) మూలమున "దాశార్హ" యని ఈబంతముగానుండ సోముఁడు
టాబంతముగాఁ జేసినాఁడు.

టకై కృష్ణుఁడు పార్థసహితముగాఁ బోవుట, కృష్ణుఁడు విప్రకుమారుల దెచ్చియిచ్చి ద్వారకకు వచ్చుట అనువిషయములను వర్ణించిన, ౧౭౦-౧౭౪ అధ్యాయములను నించుమించుగా నఱువదియైదు పద్యములలో నిముడించినాఁడు తరువాతికాలమున ౮౦ యధ్యాయములవఱలి ౨౬౪-౨౮౧ అధ్యాయములయందలి విషయమును, రెండవయాశ్వాసము తుట్టతుదపద్యమున తెలిఁగించినాఁడు, ఎఱ్ఱాప్రెగ్గడయు నాచనసోముని రీతినే పూర్తిగా ననుసరించినాఁడు నాచనసోముఁడీయాశ్వాసము, ఘంటాకర్ణునికథలో రసవంతములగు కొన్ని విషయములఁ దెలిఁగింపమానినాఁడు గడ్డరికాప్రవాహన్యాయమున నాచనసోమనాథునినే యెఱ్ఱాప్రెగ్గడయు ననుసరించినాఁడు. మూలమునందలి ౨౩-౩౨ శ్లోకముల సారముఁ దెనిఁగింపలేదు. ఘంటాకర్ణుఁడని యెందుకుఁ బేరువచ్చినదో తెలుపు నముఖ్యవిషయమును వదలుటలో బీజము చింత్యము.

“తస్మాత్ గృహాణ భగవన్ ! యదిదోషోనవిద్యతే
ఇత్యుక్త్వా విస్మితంభూయో విహస్య స తు కామతః”

[247-7]

పరిష్కృత గాత్రమునకు మిక్కిలి యౌచిత్యమును బోషించునీ భావముసోమనాథుఁడువదలినాఁడు. “భ[illegible]గాసిఁ[illegible] భ్రాంతి గాదు” అని నొడివినాఁడుకాని యీసాహసదాన లేదు, ఎఱ్ఱాప్రెగ్గడయు నీతోఁకనే యరిగినాఁడు. ఇట్లనే రెండువందల డెబ్బది నాలుగవ యధ్యాయములో:-

ఇత్యుక్త్వా భగవాన్ కృష్ణస్తత్రాప్య బ్రాహ్మణంతదా
తేనస్తుతో జగన్నాథః పూజయిత్వాచతింద్విజం. 30
తతో విసృజ్య గోవిందస్తస్మాద్దేశాదు సాగమత్”

మిక్కిలి సంతోషమునొసఁగూర్చు నీవిషయమును వినిపింపక సోమనాథుఁడు తననుచరుఁడగు నెఱ్ఱాప్రెగ్గడయు ననుచితమొనరించినారు.

ఈయాశ్వాసమునందలి హరిహరాత్మక స్తవ మాఘట్టమునఁ

గాక బాణాసుర కథయంతయుఁ గలదు. మూలమున నొకయధ్యా-యము నంతయు వ్యాపించియున్న హరిహరాత్మక స్తవము నీతఁడు రెండు సీసములుగా, అత్యంత రమణీయముగా విరచించినాఁడు. విచారింపఁగా నాశ్వాసాదిని హరి హరుల నామములు ముడులను కొనుటయు నా బాణకథాంతరమున హరిహరాత్మక స్తవము నిచటఁ బెట్టి యున్నాఁడు. ప్రతిశ్లోకమును ననుసరించు నెఱ్ఱాప్రెగ్గడ హరిహరాత్మకస్తవమును నీకథా ప్రసంగముననే మూలానుసరణముగా నొక సీసము నొక కందముగా రచించినాఁడు. మూలపుస్తక దోషములచేఁ గాని యిట్టిమార్పు కలుగఁజాలదు ఇంతకంటెఁ బ్రబలమగు హేతువు కానఁబడినఁగాని యీయభిప్రాయమును మానుటకు వీలు కలుగదు

మూఁడవ యాశ్వాసము.

మూలముననున్న ౧౧౧ వ యధ్యాయము మొదలుకొని ౧౨౬ వ యధ్యాయము వఱ కున్న విషయమును మూఁడవయాశ్వాసములో, నూటనెనుబది పద్యములలోఁ దెలిగించినాఁడు. ఇటుతరువాత కృష్ణుఁడు రుక్మిణీసత్యభామలతో సుఖముండుట కాశీపతి ద్వారకపైఁ గృత్యను బనుచుట శ్రీకృష్ణుఁడు కృత్యపైఁ జక్రమును బంపుట యను విషయములు మూలమునఁ గానరావు ఎఱ్ఱాప్రెగడ శ్రీకృష్ణుఁడు సుదర్శనచక్రముచేఁ గాశీరాజసుతప్రేషిత యగుకృత్యం దునుముట యను శీఘ్రకక్రియను నిరువదిరెండు పద్యవచనములలో వ్రాసినాఁడు. ఏలాగో, మూలములోఁ గానరాని చాల విషయములలో నిరువుర రచనలు సమానములుగా నుండఁగా నీవిషయము నందు చాలభేదము గానున్నది. భేదము తెలియుటకై క్రిందనుదాహరించుచున్నాఁడను.

ఉత్తరహరివంశము- అశ్వా 3- ౧౩౧ మొదలు ౧౫౩ వఱకు
హరివంశము- ఉత్తరభాగము- ,, ౬- ౨౧౮- ౨౬౭ ,,

శబ్దరత్నాకరకారుఁడు లోనగువారు, అత్యుత్తమమని కొండాడిన కొన్ని పద్యములే కాక భాగములోఁ గూడ నుత్తమములు, అర్థమింకను దెలియరానివి చాలఁ బద్యములీయాశ్వాసమునఁ గలవు కృష్ణు

డు రుక్మిణీ సత్యలతో జూదమాడు పట్టున విరచించిన పద్యములకు నర్థము తేలవలసియున్నది. శ్రీశైలాన్నకరమున నాపదములకు(ప్రా)వేశము కానరాదు. ఈయాశ్వాసమున నేకలవ్యయుద్ధావసరమున విరచింపఁబడిన,

సీ. వంకదారకుఁజేరి వాఁకటిపడపెం
బులుసెర్చి కొమ్మల మోరికుపైచి
ప్రాఁకిలోఁబుఁజొచ్చి పలుగాఁడిఁ గెలిచిన
పంటకాల్వను మున్ను ప్రాపుపరుల
తోనచ్చిన లెక్క లోన కొత్తళములోఁ
బురణించి వచ్చినపోటుమగల
వాఁడిమెచ్చి యేదువంబీఁపఁబాశిల
వారిఁదాఁకించిన వాసిబిరుదు
గీ. లచ్చెరువు లొంప మేపులు సొచ్చియాగ్ని
దొడ్డకాల్వ చేఁ బడిపోయెఁ ముఱ్ఱుదిక్కు-
తాలవాటులనేటుల నంతుమిగిలి
తలిమిరచ్చటిబలము కొంపలు గమంగి. ౩౮

ఇట్టి యమూల్యములగు పద్యములకు మూలమున విషయమింత యున్నదేమోయని పరిశీలింపఁగాఁగానరాదు

తతాస్తై స్సర్వతశ్చైవ చిచ్ఛిదుః ప్రాంశుకాష్ఠయా
ప్రాకారాంశ్చైవ సర్వత్ర ప్రాసాదాన్ వరసంచయాన్. ౭
అథతత్ర మహాఘోరః శబ్దః ప్రాదురాసీత్ సమంతతః
టంకేషు పాత్యమానేషు ప్రాకారేషు మహాబలైః. ౮
పూర్వద్వారే మహారాజభిన్నాః ప్రాకారసంచయాః

ఆతని కాలమునందలి తెలుఁగు రాజులు కట్టుకొను దుర్గములు మొదలగునవి యిట్టులుండునేమో యని సంశయముగానున్నది. అది తెలుఁగు రాజుల కాలము కావున నాయాయిపదములు వాడుకలోనుండి యుండును. (క్రీడాభిరామమున ౧౧౧ వ పద్యము జూడుఁడు.)

నాలుగవ యాశ్వాసము.

౨౬౦ వ యధ్యాయమునుండి ౩౨౨ యధ్యాయమువఱకు ఉన్న విషయమును నాలుగవ యాశ్వాసముగాఁ దెలిఁగించినాఁడు ఎఱ్ఱాప్రెగడ యీ హంసడిభకోపాఖ్యానమును మన హరివంశమునఁ దెలిఁగింపక వదలిపెట్టినాఁడు దీనికిఁ గారణ మారయవలసియున్నది. మూలమున హంసడిభకోపాఖ్యాన మని యుండఁగా తెలుఁగున హంసడిచికులనియు డిచికునకు డిభకుఁడనియుఁ గొన్ని కొన్ని పద్యములలోఁ గలదు. హేతువు విచారింపనలసియున్నది. ౨౯౭ వ యధ్యాయమున, ౯-౭-౧-౬ శ్లోకములంపిని సకరుణమైన భాగము రచింపక సాహిత్యరసపోషణమై తన సొంత పద్యన పెట్టినాఁడు కాని యవి గట్టిబిగిసి దుర్బోధములు గానున్నవి.

ఈయాశ్వాసములో ౨౧౭ వ పద్యమునుండి ౨౯౧ వ పద్యము దనుకనున్న విషయము మూలమునఁ గానరాదు. మూలమున ౨౭౨ వ యధ్యాయము వేదాంతపరముగా నుండఁగా సోమనార్యుఁడు సాహిత్య రసపోషణకై సొంతకల్పనలతోఁ బ్రౌఢభూయిష్ఠముగా వ్రాసినాఁడు

పంచమాశ్వాసము.

నూటడెబ్బదైదు, ఆఱు, ఏడు, ఎనిమిఁది, తొమ్మిదవ యధ్యాయమున డెబ్బదియారు శ్లోకముల వఱకునున్న విషయమును బంచమాశ్వాసముగాఁ దెలిఁగించినాఁడు నూటడెబ్బది యొనిమిదవ యధ్యాయమును (ఆర్యాస్తవము) తెలిఁగింప మానినాఁడు. ౧౭౭ వ యధ్యాయమున

చిత్రలేఖావచశ్శ్రుత్వా సోఽనిరుద్ధోఽబ్రవీదిదమ్
దృష్ట్వాస్వప్నే మయా సా హి తన్మత్తః శృణు శోభనే ॥ ౧౮౭॥
రూపం కాంతిం గతిం చైవ సంయోగం రుదితం తథా
ఏవం సర్వమహోరాత్రం మహ్యాని పరిచింతయన్ ౧౮౮
యస్యా హంసమనుప్రాప్యాహం యద సఖ్యం త్వమిచ్ఛసి
నయస్వ చిత్రరేఖే మాం ప్రష్టుమిచ్ఛామ్యహం ప్రియామ్ ౧౮౯

ఈప్సితంతస్య విజ్ఞాయ సానిరుద్ధస్య భామినీ
చిత్రలేఖా తతస్తుష్టా తద్గోచరమబ్రవీత్. ౧౫౦

ఈశ్లోకములఁ దెలిఁగింపమానినాఁడు.

మూలమున,

దేవదేవం సువపుషం స్రగ్విణం రక్తవాససమ్
హారం సహోమంవరసం రచయంతి మనోరమా. ౧౭౬-౬

అనియుండఁగా,

సీ. సుడిగొన్న చిగురాకు జొంపంబు కెంపారు
తలమీఁద నుల్లి కాదానునుపఁచి
నిడుపతామరతూఁడు నెట్టింబు చుట్టఁ
బటికంపుఁ గడియంపు భాగమదిమి
తోనయాగ్రేవఁ జెందొవ తీరుహరించి
మొనచక్కఁ గస్తూరి (మెఱచి) మేదిష్టూసి
సాయు(యఁ)గొమ్మల నల్లపట్టు సగిల్చి యు
క్కొనయాన్రఫై జెంటికోరవెట్టి

గీ. ఘనళకేతక (క్రీ) ధూళిగాత్రముసఁ జెరిసి
మోకమామీఁడి కొకకాంతి మొప్పనిలిచి
యుపెలిలోఁ జక్కి సగము నాకొసఁగుమనుడు
నద్రికన్యక తలవాంచె హరుఁడు నవ్వె. (౫-౧౧)

ఇట్టులు మనోహరముగా దూర్చి వ్రాసినాఁడు.

ఈయాశ్వాసమున, ౪౩ మొదలు ౭౭ దాఁకనిర్మూలము, హరివంశమును సినికిఁబుత్రికయగుటచే నేడవయాశ్వాసము ౫౧ మొదలు ౭౨ దాఁక నిర్మూలము. నిర్మూలకములయిన ఈ రెండుగ్రంథములలోని శృంగారము పచ్చిగా నున్నది. ఇంతియకాక యుషాపార్వతి దగ్గఱనున్నటులు మూలమున నుండఁగా, ఈరెండుగ్రంథములును నామెను గేటాయించుచున్నవి. తరువాత, ౨౭౭వ యధ్యాయమున ౨౩-౨౪-౨౫- శ్లోకములలోఁ జక్కని శిల్పాభివర్ణనముగల యనిరుద్ధగృహము పాఠకుల హృదయము కట్టిదురనుండు

వట్టు వర్ణింపఁబడియుండఁగా కుమారుఁడు నాఁటి దీపకళిప్రయోగించి
నాఁడు. ఏతాళపెగడయొ నరికిపెట్టినాఁడు సూక్తమున

గాణపత్య మహాస్యాస హాటకార్యపర స్సదా ।
యత్రసింహాసనారూఢో ద్విపద్విపమ్ముఖః ॥

సం-౨౬:౧ అధ్యా-౭

ఇటులనే

నిత్యం సాన్నిధ్యతా ద్వైవ గాణపత్యం యథాక్షయం

స్కా-౧౭౪-౧౦

అని గాణపత్యమునియుండఁగా సోమనాథుఁడు

న. అని గురుచయుంగుమారుండు సహాయుండగుటయుం బర మేశ్వరుండు సత్యసాన్నిధ్యయుం జేయుటయుం గాణత్యమని జనన త్వంబు నొందుటయును నతని గాణపత్యంబు గలుగుటయు నెఱింగించి. ౧-౧

ఇటులనే

క. గాణపత్యమునదనము
గాంచిరి—,, ౧-౧౬

అని సోమనాథుఁడు గాణపత్యమును ప్రయోగించినాఁడు
'...' — ౭-౨-౧౩౫.

అనుస్మృతేముక్రింద నట్టోజిదీక్షితులు
'గాణపత్యోయమ స్త్రీ' ఇతిప్రామాదికమేవ.

అని వాయూట హరదత్తు నభిప్రాయముచేఁగాని గాణపత్యమ్ అనుశబ్దముసాధువే. చాతుర్వర్ణ్యాదిగణము, ఆకృతిగణమగుటచే 'ష్యఞ్' ప్రత్యయము చేసినయెడల నిది సిద్ధించునని దీక్షితాశయము. ష్యఞ్ ప్రత్యయము చేసినయెడల నపుంసకత్వాపత్తి స్వరభేదమును గలుగునని హరదత్తాశయమని శబ్దరత్నకారుని వివరణము. తాని హరదత్తుని గ్రంథమునం దీసంగతిలేదు.

గణపతి శబ్దస్యాశ్వపత్యాదిపాఠాత్ గాణపత్యోయమస్త్రీ ఇత్యపశబ్ద ఏవేతి నైత్రపత్యం వ్యాఖ్యాతం। నైత్రపత్యంచయంనిర్వపేదితితు భాష

పస౦। క్షైత్రపత్యం ప్రాశ్నుత్తే ఛందోవాద్యుపయుః కర్మణా
‘ పదమంజరీ ’

ఈతనితో సమకాలికుఁడని తలంపఁబడుచున్న (౧) మాధవాచార్యులు విరచించిన ధాతువృత్తిలో—

గృహపతేః భావః కర్మ వా గార్హపత్యమ్ (పత్యన్త పురోహితాదిభ్యో యక్) ఇతి యక్। అధిపతిగణాన్తోద్రస బ్రాహ్మణాదిత్వాత్ ష్యఞ్। ఆధిపత్యం, గాణపత్యమ్। యత్ర్యఞోస్స్వరే విశేషః।

Vol ii Part i P. 141.

అని యుదాహరింపఁబడినది

శబ్దరత్నాకరమున

గాణాపత్యము } సం. వి. అ. న. ఒకవ్రతము / చూ. ఒకమాటము

అని యుదాహరింపఁబడినది. ‘ పతిము ’ అను శబ్దమును వివరించునెడ, ‘ గాణపతిము ’ అని యుదాహరింపఁబడినది కాన నిదియుఁ బ్రమాణమే యగును

అది యటుండెడి. నే మానాఁటి యీగాణాపత్యము చింత్యము. ఇది వ్యుత్పన్నము కాని శబ్దమనుటకు సాధారముకానరాదు. ఇంకను గొన్ని ప్రమాణములిందుఁ గానుపించుచున్నవి. అవి లేఖక ప్రమాదములో యేదో తెలియరాకున్నది.

‘ మహాదేవ ప్రసాదేన గాణపత్యంచవిందతి ’ ఉపాఖ్యానే మేషాం గాణపత్యమవాప్నుయాత్. అని భారతారణ్య పర్వమునఁ గలదు. ‘ సారస్వతో గాణపతిస్సర్వశ్శిష్టః క్రమాత్ ’ అనియుఁ

---

(౧) ధాతువృత్తియను గ్రంథము పెక్కు పండితుల సాహాయ్యముచే మాధవుఁడు రచించెనని దానికిఁ బీఠిక వ్రాసిన మహాదేవ శాస్త్రిగారు వ్రాసినారు. ఈగాణాపత్యశబ్దమును బ్రయోగించిన యీసోముఁడా పండితమండలిలో లేఁడనుట నిక్కువము కానగును. ఇంతియకాక యీగ్రంథమునకుఁగూడఁ బూర్వుఁడు కానగును.

గలదు. ఇటులే జైమినీయ వేదపాదస్తవమునందుగల యాజ్ఞవల్క్యుడు నిద్దరులు గార్హపత్యమని చెప్పుచున్నారు కాని అదియు గార్హపత్యర్గమే విశేషము నా వ్రాసిన ఈ శ్రీరహరివంశ వ్యాఖ్యానమునం జూడదగు.

అనిరుద్ధునకుం గల వచ్చినటులుండెంగా నెరాడు వదిలినాఁడు, ఎట్లా ప్రెన్నె మాత్రము వదలలేదు.

క. భోగ్యములగు నగర ప్రాగ్భూన
నిద్రలు గానవచ్చు హృదయములోనన్
స్వప్నమతి యగు మనుఁడు
మెల్లనగూడ్యుండెఁ గామ్యమనుమనుకనఁగన్.

౯-౧౬౧

అనుపద్యము యాలేతిరము 'అచట ప్రాయుంబుయు సనసరము చిత్రరేఖయమ్మనని కాని మఱియేమనియు నాతనికిఁ దెలియదు సుమా. నారదునితో మాటలాడ చిత్రరేఖ మాయతో వచ్చెనోఁగా నాయనిరుద్ధుఁడు

సీ. లలితనూతనలతా లంకారములమెచ్చి ౯-౧౮౨

ఈనాఁడరిగా నుండుట విచిత్రము. ఈ రెండు పద్యములను సంగతిలేదు వాలుమున సంగీతము గాదు స్త్రీలు లో గంధర్వ గోళముగా నున్నటులు వ్రాసియుండెఁగా గోముఁడు పెడిసినాఁడు.

చతుర్థాశ్వాసము.

౧౭౯ వ అధ్యాయము మొదలుకొని ౧౯౦ వ అధ్యాయము వఱకుఁగల కథనుమును నాల్గవ ఆశ్వాసముగా విరచించినాఁడు.

క. గదరాజ నేను నీవును
గదరాజవు నిలువునిలువు కానిమ్మనుమన్
బోముట్టిన బాణవృష్టులు
గదుని మనంబునకు వెఱపుగ ఱొప్పు మనసె చెన్.

ఈ పద్యమున శివజ్వరము నేను గదరాజను. నీవుగదరాజవు.

అనఁగా గదాయుద్ధమునకుఁ బ్రసిద్ధుఁడవు. ఇచట బలరాముఁడు ప్రత్యర్థి కావున గదుఁడనఁగా బలరాముఁడని యర్థము చెప్పికొనవలయుఁ గాని యిట్టి సూచ్యర లేదు.

'గదః కృష్ణానుజేఽర్గే గదాప్రహరణాంతరే' అని హైమ నిఘంటువు కావునఁ గృష్ణతమ్మునకే యిట్టి సూచ్యత కలదు. కావున బలరాముఁడని యర్థము వచ్చుటకు "అచ్" ప్రత్యయము చేసిన "గదః" అని యగును. అనఁగా గదకలవాఁడనియర్థము శబ్దార్థము తాను "గద" అనఁగా రోగము కావున గదశబ్దసూచకచే నావృత్తి చేయింపవలెనని యింతపాటు పడవలసి వచ్చినది.

రా. అనంతకృష్ణశర్మగారు దీనిని భ్రమ యనిరి. "పరంధామపతి" అను సమాసముఁగూడఁ బ్రయుక్తమైనది "పరమ్" అను అవ్యయముతో సమాసము. "పరంపరాకము" అనుశబ్దమున అమరసింహుఁడు చూపెఁదగు తిక్కనగారి "పరంజ్యోతి" మొదలగు శబ్దములు ఇట్లు సాధువులు ఇట్లే శ్రీకృష్ణభారతమందు ఆది-౧-౧౭౫ లోఁగల "పరంధామ" పదము (గ్రంథస్థ) అధ్యాత్మరామాయణము సంపూర్ణ బాలకాండలో ౪-౨౧ లోఁగల "పరంధామ" శబ్దము సాధువులు.

మూలమున ననిరుద్ధుని పెండిలి శోణితపురమునఁ జేయఁబడినటులును కుంభాండుఁడు వచ్చినటులును ఆతనితో స్నేహపూర్వకముగాఁ గృష్ణుఁడు ముచ్చటించినటులును ఉషానిరుద్ధులచేఁ బార్వతీపరమేశ్వరాదులకు నమస్కారము చేయింపించినటులును గలదు. వాటి కుంభాండుఁడు తనయునికి కపరాధమై యనఁగా ... యాలమందు వరుఁడని పట్టుకొన్నది; దానిపాలు ప్రవచో ... జయింపలేనంత బలము కలుగును; అక్కడకుఁబోయి దానిని తెచ్చికొని పొందుమని చెప్పుటయు నను ... గాకెఁబోయి యింటికి వచ్చి బాణుని తోఁటనని నాచనసోముఁడును వడివడిగా ముగించినాఁడు. ఉపటకు నావాక్కుచ్చినవిగాక మఱికొన్నిటిఁగూడ వీడఁడు వదలినాఁడు. వాని నాయా స్థలములఁ జూచికొనఁదగు.

సమగ్రముగా విచారింపఁగా నాచనసోముని భాషాంతరీకరణ

ము కవిత్రయమువారిభాషాంతరీకరణమువలెఁ గొన్నిచోటుల మూలానుసారిగాను కొన్ని చోటుల నిర్మూలకముగాను గానఁబడుచున్నది. భాషాంతరీకరణము కొన్నిచోటుల సాహిత్య రసపోషకమై దీర్ఘసమాసభూయిష్ఠమై గూఢ గ్రంథపద ప్రచురమై రసయుక్తమయి యున్నది కవిత్రయముతోఁ బోల్పఁదగు నేర్పరి యైనను యంతటి వాఁడు చాలఁ జోటుల నీతని ననుసరించిన వాఁడైన నీతనిని మాటలఁ గొండాడ నక్కఱలేదు ఈతఁడు మూలమున నున్న భావమును గైకొని దానికి మంచిభాసను దొడిగి, తెలుఁగుఁ బడకపు బంగరు మొలామును బూసి ప్రబంధమును దురాణముగాఁ బాఠక విక్రయములకున్నను గాని యున్నదాని నున్నటులనుంచి యత్రియుపున్నముగాఁ బోషించిన యాత్రి యాలఁపి కునియులతోఁ గూర్చి మాత్రము తెలుపుచుగాఁ గాను పింపఁజేయఁడు ఇట్టి యామూలవిరూపనిషిఁ తెలియఁబరాదు కాని సాహిత్య రసపోషకమైన ప్రౌఢ్రిరయే యీతనికి నలిగిన బాట కాక వేఱొండు త్రోవబోవఁడని చెప్పనగును.

ii

"సోముఁడు హరివంశమును వ్రాసినరీతి"

నాచన సోముఁడు హరివంశమునందలి కొన్ని భాగములలోఁ గొన్నికథల మాత్రమే తెలిఁగించినటులు పూర్వప్రకరణమువలన మన మెఱిఁగియున్నారము. ఏ హేతువుచే నతఁడు మనకును కొన్నికథల నీతఁడు వదలవలసివచ్చెనో యని మనము తెప్పుడు విచారింపవలసియున్నది. హరివంశమును బురాణరీతిగాఁ దెలిఁగింపవలయునను నూహ సోమునకు లేదు. కావుననే పూర్వభాగమునను దెలిఁగింపమానినాఁడు. ఉత్తర హరివంశశైలియుఁ బురాణమునకుపయోగపడు శైలి కాదు. కవి పురాణమునకొకశైలియుఁ బ్రబంధమునకొక శైలియు

నాటకమునకొక శైలియుఁ గావ్యమునకావున సీతనిశైలి ప్రబంధమునకుఁదగి ప్రౌఢభాషాయుక్తమయి గట్టిబిగిసియున్నది. ప్రబంధము మించియున్నదికాని యందును సులభముగా నెఱుఁగఁదగిన పురాణముకాలేదు. ఇట్లనినచో సీతనిగద్యమున;

ఇతి శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతకథానంతరంబున"

అని వ్రాసికొనుటచే దనశైలి మహాభారతశైలి, యందును దిక్కనతోఁ దులతూఁగునటులు వ్రాసికొనుటచే బురాణశైలిలోనే వ్రాసినాఁడని కొందఱనినను, ఆగద్యమునందే,

శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణ సంవిధాన చక్రవర్తి

అనియుండుటచే దనసాహిత్యరసపోషణ సంవిధానచక్రవర్తిత్వము పరిపూర్తిగా నుపయోగించి యుత్తరహరివంశము ప్రబంధముగాఁ దీర్చినాఁడు.

ఈకథనే ప్రబంధముగా వ్రాయవలయుననుకొని వ్రాసినను బురాణముగా వ్రాయవలయుననుకొని వ్రాసినను దాను సాహిత్యరసపోషణసంవిధాన చక్రవర్తికావున నిపుడున్న యుత్తరహరివంశస్వరూపమే యేర్పడును.

సోమునకుఁబూర్వమునున్న కావ్యములు.

ఆంధ్రీకరణకాలములో ననఁగా నాదికవులకాలములోఁ

పురాణముల కాంధ్రీకరణమే గాని ప్రబంధములున్నవా? యని శంకజనించెడును గాని, ౧౦౯౦—౧౧౮౮ సంవత్సరముల మధ్యకాలమునందున్న ఉక్తిని.

ఉ. వేయివిధంబులందుఁ బలువేవురు చెప్పిరి సత్ప్రబంధముల్
సోయగ మొప్పఁ జెప్పిరిలు రంగదుదారవాగ్విభవాబ్ధిరాముఁడా
రేయును నొప్పుచుఁ బదసన్న్యాస నాఁగల బ్రతికి కవీశులు
గేయము చెన్నసాహిత్య సత్కవిమాత్ముఁ గొల్చెదన్. ౧-౧౨

అని వ్రాయుటచేసి ప్రబంధము లప్పటులు గోచరించెమును. ఒకవేళ సన్న్యాసావస్థాహచర్యముచే నిచటఁగల ప్రబంధ శబ్దమునకుఁ గవిత్వమాత్రమే యర్థము చెప్పనను ఈ ఉక్తినయే ముందు సీసమాలికలోఁ

"సంస్కృతప్రాకృత శౌరసేన్యాదుల
సుచికలో నాకశతంబు చెప్పఁ
ప్రహసనప్రకరణ భాణాదినాటకా
రూపకంబులయందు రూపకమయిఁ
ఉత్రచతుష్ప్రవంతు నిర్గాధిక
శ్లోకకావ్యములు పెక్కురచించి
నాంధ్రకవిత్వంబునందుఁ బ్రబంధంబు
'మేలుగాఁ బ్రజ్ఞలు మెచ్చఁజెప్ప"

× × × ×

అట్లు తనతాతయగు పెద్దనామాత్యసుకవి 'ఆంధ్ర కవిత్వంబునందుఁ బ్రజ్ఞలు మెచ్చ మేలుగాఁ బ్రబంధంబు చెప్పువాఁడని స్పష్టముగానే వ్రాసినాఁడు. ఇంతియకాక యాకాలమున ప్రాకృతశౌరసేన్యాదిభాషలలోఁ గూడఁ గవిత్వము వెలయించుట ప్రాయికముగాఁ గానఁబడుచున్నది.

ఇతనికిఁ బూర్వమున, రాజశేఖరకవిప్రణీతమగు విద్ధసాల భంజికకాంధ్రీకరణమయిన కేయూరబాహుచరిత్రము, తిక్కన నిర్వచనోత్తరరామాయణము, కేతన దశకుమారచరిత్రము కాదంబరి, నన్నెచోడుని కుమారసంభవము ను తెలుఁగులోఁ బురాతనములు. కాళిదాసుని ప్రబంధములు భారవి, మాఘ కావ్యము మొదలయిన పెక్కు కావ్యములు, నాటకములు కావ్యప్రకాశము మొదలగు నాలంకారిక గ్రంథములును బురాతనములు. ఇవికాక తెలుఁగున నత్యుత్తమకావ్య మన నొప్పు శ్రీమహాభారతమునందలి విరాటపర్వము నందలి కీచకవధఘట్టమును నిర్వచనోత్తరరామాయణము సోమునకుఁ బూర్వమున వెలసినవై యలరారుచున్నవి.

ఉత్తరహరివంశము ప్రబంధము

ఎడనెడ కొలఁది కొలఁది కతలను వీడి మూలమునుండి బిబ్బుగాఁజేసి రసాయనములగు విషయముల మాత్రమే కైకొని యొక చిన్న ప్రబంధమువంటి దానిఁగాఁ జేసి నను గొన్ని హేతువులచే దీనినిఁ బూర్తిగాఁ బ్రబంధమనిచెప్ప వీలులేకయున్నది. తాళపుస్తకమునందు

క. శ్రీ సర్వమంగళా కుచ
వాసంతీ వకుళ గంధవస్నమలా
వాసుకివిలాసవేష
వ్యాసమునిమనోనివాస హరిహరనాథా!

అనునీపద్యమే మొదటనుండుటజేసి కవి పీఠికవ్రాయన టులును బూర్వభాగము వ్రాయనటులును దోఁచుచున్నది.

పుస్తకమునకు, ఉత్తరహరివంశము అని పేర్వెట్టుటచేతనే పూర్వభాగమిందు లేదని విస్పష్టమగుచున్నది.

నేను వెంటనే తంజావూరుంబోయి యాపుస్తకమును జూచితిని గాని యది యవతరకము త్రిము లేక పూర్ణముగానున్నను

అని కందుకూరి వీరేశలింగముగారును వ్రాయుటజూడఁ గవి సంస్కృతకవులరీతి

ఆశీర్నమస్క్రియావస్తు నిర్దేశో వాపి తన్ముఖమ్

అనియుండుటచే నాశీరూపమయిన 'శ్రీసర్వమంగళాకుచ' యనియే ప్రారంభించియుండును. (ఒకచో వ్రాసియుండిన నశించియుండనోపును.) కుమారసంభవము మొదలగు తత్పూర్వ ప్రబంధములలోను భారతమునఁ గూడఁ గవిచరిత్రము మొదలయిన కొన్ని విషయములు పీఠికారూపముగా రచింపఁబడియున్నవి. ఆవిషయమిందు లేదు. ఈవిషయము లిందు లేకపోవుట వలనఁ గొండిజుఁ సంస్కృతకవుల త్రోవఁ ద్రొక్కినాఁడని యనుకొందము. మహాభారతమునఁ గలుపు నెంచి పరిశిష్టముగా లోకము గ్రహించుఁగాక యనుతలఁపునను ఇటులు పీఠికమానియుండును. మహాకావ్యములలో నుండవలసిన లక్షణములను లాక్షణికులేకరువుపెట్టినరీతిగా నగరశైలాదుల వర్ణనము మూలాతిరేకముగా నీతఁడు వర్ణించుటజేసి దీనిప్రబంధమేయని చెప్పఁజూచినను గొన్నిపురాణములను నీరీతిగా నీవర్ణన కలదు కావున నదిమాత్రము పూర్తిగా హేతువని సిద్ధాంతము చేయవీలులేదు.

అని యున్నాఁడు. నాచనసోముఁడు సకలభాషాభూషణుఁడు సాహిత్యరసపోషణ చక్రవర్తి- కావునఁదన సాహిత్యమును బూర్తిగా ఉత్తరహరివంశమునఁ బ్రకటించికొన్నాఁడు. ఈవిషయమునే కందుకూరి వీరేశలింగముగారును దమకవుల చరిత్రలో;

ఎఱ్ఱాప్రెగడచేసిన హరివంశము ప్రౌఢముగా నుండలేదన్న యభిప్రాయముతో నీతఁడీయుత్తర హరివంశమును రచించినట్లు కనఁబడుచున్నది. ఇంచుమించుగా నెఱ్ఱనయు సోమనాథుఁడు నేకకాలికులు గనుక శంభుదాసుని కవిత్వమునందీతని కంతగౌరవము కలిగి యుండకపోవచ్చును సోమనాథుని కవిత్వము మిక్కిలి ప్రౌఢముగాను సర్వవిధముల నెఱ్ఱాప్రెగడ కవిత్వమున కంటె మేలైనదిగాను ఉన్నది. ఒక్కయెఱ్ఱాప్రెగడకవిత్వమే కాదు. భారతమును రచియించిన కవిత్రయలోని నేకుల (?) కవిత్వమును గొన్ని విషయములలో సోముని కవనముతో సరిరాదని నాయభిప్రాయము. ఇతని కవిత్వపటుత్వసంపదను బట్టి యీతనికి సర్వజ్ఞుఁడను బిరుదు పేరు వచ్చినది.

ఆంధ్రకవుల చరిత్రము. పుట 116 (తొలికూర్పు)

అని వ్రాసినారు. ఈతఁడు గద్యలో—

ఇది శ్రీసురుభయకవిమిత్రకొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబయిన శ్రీమహాభారతకథానంతరంబున

అని వ్రాసికొనుటచేఁ దిక్కనయందుఁ జాలగౌరవము కలవాఁడయినను ' అర్థమునకుఁ దగియుండెడు మాటలు గాని కర్థంబు పుట్టింపరాదెప్పుడు మొ యలఁతి యలంతి తునియలుగ ' ననునట్లుమాత్రము కవిత్వము నలవరించినవాఁడు కాఁడు. చాలఁజోటులఁ దిక్కన వలెనే యలఁతి

యలంతి తునియలతోనే వ్రాయును గాని పూర్వమునుండి యలవడిన సమాసశైలియే యీతనికిఁ బ్రవహించుచుండును. ఈవిషయమే తాను గద్యలో వ్రాసికొన్న 'సాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి' యను సమాసమునఁ దాండవమాడుచున్నది. (సహితానాం భావః=సాహిత్యమ్) సహితముల భావము సాహిత్యము. అట్టియనన్యసాధ్యమైన సాహిత్య మీతనికిఁ గలదు. ఈతఁడు పెక్కుశాస్త్రములనధ్యయనముచేసినట్లును గొప్పకాల్పనికుఁడయినట్లును, పెక్కుపద్యములవలనఁ జక్కఁగా దెలియనగును. ఆతని కాలమున కుత్కృష్టములయిన కావ్యములలోఁ బరిగణింపఁబడుచున్న భారవి మాఘాది కావ్యముల రీతిఁజూచి వానివంటి శైలిని గల్పనలను బుచ్చికొని యీతఁడును మిక్కిలి ప్రౌఢముగా ఉత్తరహరివంశమును రచించినాఁడు. రసమునుగూడఁ దానన్నిటులు చాలఁబోషించినాఁడనుటలో నెంతమాత్రమును సందియము లేదు. ఇటీవలివారందఱు ప్రబంధములందు, ఈతఁడు పోయినశైలిని గొందఱును ఇంతకును గట్టిబిగిసి (రసముమాత్రము లేదు) కొందఱును రచనలఁజొప్పించినారు. శ్రీనాథుని కీతనిశైలియే మాతృక. ఈగ్రంథమును, శ్రీనాథునిగ్రంథములను ముందుంచి చూచినచో నీవిషయము తెల్లముగఁ దేటపడును. శ్రీనాథుని యనేకపద్యములలో నాచన సోమనాథుఁడు కానఁబడును..

నాగపూఁడి కుప్పుస్వామయ్యగారు

శ్రీనాథునికంటెఁ బ్రౌఢమనోహరంబుగాఁ గావ్యములు నిర్మించిన కవులాంధ్రమున లేరని యెలుంగెత్తి యెందైనను జెప్పవచ్చునని నాభావము. ఇట్లుండఁ జిన్నయసూరియు సీతారామాచార్యులును వీరేశలింగంపంతులుగారును నాచనసోముఁడు కవిత్రయము వారికంటె నుత్కృష్టునిగాఁ జెప్పుట యతిశయోక్తియని తలంచెద. ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశముతో నేవిషయంబునను బోలనేరని యుత్తరహరివంశమును రచించిన సోమనాథుని కట్టియున్నతపదవినొసఁగ నా మనస్సొగ్గదు. ఈయిరువుర కవిత్వంబులంగల తారతమ్యంబులను బ్ర॥ శ్రీ॥ అనంతకృష్ణశర్మగారు ప్రకటించిన యుపన్యాసములో నతివిపులముగాను సయుక్తికముగాను ప్రదర్శించియున్నారు. దానియందరయునది. కృష్ణదేవరాయలు శ్రీనాథుని కావ్యములకు సరిరాని [illegible] మనుచరిత్రమును వ్రాసిన పెద్దనకవిత్వప్రతిభకు సంతసించి యాంధ్రకవితా పితామహుండను బిరుదు నొసంగఁగదా. ఆరాజన్యమూర్ధన్యుని యాస్థానంబున శ్రీనాథుఁడుండి తనగ్రంథముల నతనికంకితము చేసియున్నచో నెట్టిబిరుదము నొసంగియుండునో తెలియరాకున్నయది. నాచనసోముని కవనము సర్వవిధములను గవిత్రయము వారికవనమునకు శ్రీనాథుని కవనమునకును సరిరాదనియే నాయభిప్రాయము. సోముని కవనంబుకంటె శ్రీనాథునికవనము చాలా మేలైనదని తలంతు. ఈవిషయమై నాయభిప్రాయంబున బ్ర. శ్రీ. వేదము వెంకటరాయశాస్త్రిగారును. బ్ర. శ్రీ. రాయదుర్గము నరసయ్యశాస్త్రిగారును నేకీభవించియున్నారు. కీర్తిశేషులైన శతఘంటము వేంకటరంగశాస్త్రిగారి యాశయంబునిదియ.

ఆంధ్ర-సాహి-సం-6-7

అని యిటులు వ్రాసియున్నారు. ఈవ్రాఁతలోఁ జాలసత్యములేకపోలేదుగాని విడిగా నుత్తరహరివంశమును జదువుచో నాచనసోముఁడు శ్రీనాథునికంటె గొప్పవాఁడనియుఁ దన తరువాతి వారందఱకు మార్గదర్శి యనియుఁ దోఁచును.

బమ్మెర పోతనలోఁగూడఁ గొంతకొంత నాచనసోముఁడధిష్ఠించియున్నటులు స్పష్టముగాఁ గానవచ్చును. వేయేల? ఇటీవల నుదయించిన ప్రబంధకవులందఱకు నాచనసోముఁడు మార్గదర్శియని చెప్పవచ్చును ఈతని శైలియే ప్రబంధకవులలో గూఁటి వారివారి యసమర్థతచేఁ బ్రకృతమునన్న పాషశైలికి దిగుటకు హేతువైనదని తలఁతును. ఈతఁడాది కవులలోనివాఁడైనను, ఆదికవులకును మధ్యకవులకుఁ గొందఱకును మాధ్యమికుఁడుగానున్నాఁడు. బమ్మెర పోతన భాగవతములో నాచనసోముఁడెత్తికొన్న విషయములు చాలఁగలియున్నవి ఆతండు భాగవతమునుబట్టి పోవువాఁడుకావున శైలిలోనే విశేషముగా నైక్యమును గనిపట్టవలయుఁగాని భావములలోఁగాదు. ఐనను నరకాసుర సంహారఘట్టమున.

మ. గనయంబుఁ గొనయంబు — ఉత్త-హరి.
మ. అరిఁ జూచుఁ హరిఁ జూచు — ,,

ఈ మొదలగు పద్యములలో (రెంటికివిషయమేకమయినను పదములు కలియవలసిన యవసరములేదు.) పదైక్యము భావైక్యము కానవచ్చుచున్నది. శ్రీనాథుఁడును నాచనసోముని పద్యములవంటి పద్యముల ననేకములరచించినాఁడు.

మొనమొన్నటి కనుపర్తియబ్బనామాత్యుఁడు భాగవతమున ననుసరించి యనిరుద్ధచరిత్రమును రచించినను నాచనసోముని భావములుకొన్ని దానఁగానవచ్చుచున్నవి. ఇంతి

యగాక కవిత్రయములో నొకరుఁడును లోకోత్తరుఁడయిన కవియగు నెఱ్ఱాప్రెగ్గడ చాలఁజోటుల నీతనిభావములను బద ములను మాఁటుకొనియున్నాఁడు. ఇంతియకాక మూల ములో లేని విషయములఁ బాల్కురికి సోముఁడు వ్రాయఁగా నా విషయములనే యథాపూర్విగా నెఱ్ఱాప్రెగడయనుకరిం చినాఁడు. ఇంతెకాదు మహాకవులచే ధిక్కరింపఁబడిన నాచన సోముఁడు, ఆఁదుల నెఱ్ఱాప్రెగడచే ననుకరింపఁబడిన సోముఁడు మహాకవియని యనుటకు నేమిసందియము? ఈ సోముఁడు సోమునిరీతిగా నాంధ్రసాహిత్య రాకానిశీథిని యందు షోడశకళలతో వెలుఁగొందుచున్నాఁడు.

iii

సోముని కూరుపు

పూర్వప్రకరణమున సోమునికూర్పు చాలఁ బ్రౌఢమైయున్నదని తెలియఁజేయఁబడియున్నది. ఈకూర్పునే జనసంబాడి నేరిచినేరిచి తనపాండిత్యనికషముచేతను బ్రతిభచేతను, శ్రీనాథుఁడింతకన్న మధురముగాఁ దనశైలి నలవరించినాఁడు. ఇతని ననుసరించిన యా యా కవులు తమతమకలవడిన ప్రతిభలతో నాయారీతులఁ గవితల వెలయించినారు- చూడుఁడు.

సీ. మకరందమానిమై మఱచినగొనయంబు— ౨-౪౧౯

సీ. కాంతాజనంబుల కటివంకలొమలతో—ఎఱ్ఱన—

సీ. ముంపట్టనెఱమావి మొక్కలనలరింప. శ్రీనాథుఁడు.

సీ. రతిదేవినెవ్వఁగు రారాపుచన్నులు. ,,

(౧) సీ. వనితలచేతిత ననకొప్పుతనకొప్పు, ధర్మన్న.
ఉ. ఎక్కడివాఁడవన్న — ఉ-హ ౨-౨-౧౪౭
ఉ. ఎక్కడివాఁడ వెంతయును — కాశీ-౨-౭.
మ. హరిపంత స్వాపపంతి — ఉ-హ౨-౨౬౯
మ. హరిపంతద్వాపపంతకుంతిముల — నైం

ఇట్టి వనేకములు. ఇట్టివి చూపించుట విషయమును వింతగాఁ బొడిగించుట కావున మానుదును. ఒకేవిషయమును వర్ణించునప్పుడు కలిసెడు కలయికలుగాక పూర్తిగాఁ బోలికలు కలియుటయే మనము చూచుచున్నారము. ఇంతియకాక సీసముల వ్రాయుటలో నాచన సోమనాథుని గురువుగా స్వీకరించియే శ్రీనాథుఁడు నేర్చుకొని గురువును మించిన శిష్యుఁడైనాఁడని చెప్పవలయును. సంస్కృతసమాసయుక్తములయిన సీసములను దెలుఁగుపదములతోఁ గూరిచిన సీసములను సరిపక్కన దగ్గఱఁ బెట్టుకొని చూచికొనిన శైష్యోపాధ్యాయకయిట్టే తేటపడఁగలదు. నాచనసోముఁడు వచనములఁ గడుఁ బ్రౌఢముగా వ్రాసినాఁడు. వైనతేయుని మఱపి భంజళికా సుడాలవల్లిటెఁబులను గతివిశేషంబుల పగిది నీతనివచనములును మంచిగతులచే నొప్పారుచున్నవి.

---

(౧) అంసలకుఁబూర్వుఁడగు కాళిదాసుని ఋతుసంహారము. చూ. ఆమ్రీమంజుల మంజరీ వరశరస్సత్కింశుకం యద్ధనుః । జ్యాయస్యాలికులం కలంకరహితం ఛత్రం సితాంశుస్సితం । మత్తేభో మలయానిలః పరభృతో యద్వందినో లోకజి । త్సోయంవో వితరీతరీతు వితనుర్భద్రం వసన్తాన్వితః.

ఏకార్థబోధకంబులగు ననేకశబ్దములను నిఘంటువగునటు లును గొన్నియెడల వ్రాసినాడు. శ్రీనాథుడీపోకడను జక్కనగాననుకరించినాడు కనుగొనుడు.

... చలంబుగొని పోరి పోరి లోఁదునుకలయ్యును దుమురయ్యును నింతింతలయ్యును నిసుమంతలయ్యును జిఱుసుగ్గయ్యును జిదురుపలయ్యును మంచయ్యును మడిమంచయ్యును రూపుచెడినంది రుగుడువడి వాహినిచిక్కువడి చింపఱవంపఱయై యుసుడిసి మట్టామట్టలై యేపుదిగి యొప్పరుస పట్టయి యనువుతప్పి యననసరియై యంతంతనిలిచియవుసవుసై పొలిలేక పలపలనై వెలుఁగువడి వెల్లవెల్లనై చిదుముడి పడి చెల్లాచెదరై పోవవవంగి పోవుసనొక్కంటై పోవిడిచి పోయినపోకై పోయినంగని ఉత్త-౧-౧౪౭

ఈవచనమును నెమటనుంచుకొని రచించినాడో యన శ్రీనాథుడు హరవిలాసమున

సీ. అనువుదప్పిరి నొచ్చిరలసి రావటనొంది
రవవవలైరి చీకాకుపడిరి
యంగలార్చిరి విచ్చిరాఱడిఁ బొందిరి
బ్రమసిరి పాఱిరి సల్లటిలిరి
బెగ్గడిల్లిరి పికాపికలైరి సొలసిరి
కులకులఁగూసిరి కులిలపడిరి
గన్నులకాడైరి కలఁగి రోటాడిరి
వెలవెల్లనైరి నివ్వెఱఁగుపడిరి
గీ. యసవుసలునైరి గుజగుజలైయొరిదస్సి
రొల్లఁబోయిరి వెగ్గిరితల్లడిలిరి
సిగ్గువడిరొచ్చవడిరి యుస్సియుసియైరి
తారకుని చేతమునులు బృందారకులును. ౨-౧౦

ఈరీతిగా షట్పదములనే సీసములోఁ దొడిగి రంగు తెప్పించినాఁడు.

నాచన సోముఁడు తేటతెల్లముగా స్వాభావికముగా వ్రాయనేరఁడు. అటులుకొన్ని పద్దెములున్నను మొత్తము మీఁద శైలి బహు ప్రౌఢమై గట్టిబిగిసియుండును. ఇతనినను కరించినను పెద్దపెగడ యీతఁడు వ్రాసిన పద్యమునే మఱల వ్రాసినను సులఁతియలఁతి తూనియలతో స్వాభావికముగా అందఱుకుఁ దెల్లముగా వ్రాయనేరిచియున్నాఁడు.

సీ. మకరందపుఘాని మైలచిన గోనయంబు
వెస బ్రామాయుఁగడివోని పంటితోడ
జలజాతరాజి జల్లెడ (ల్లెడు) యుఁకగా
దాఁటుపరాగ వృష్టములతోడఁ
గన్నకారపు మొగ్గకసరింపుగుబ్బగాఁ
గోయిల నోరు దీర గొడుగుతోడ
రసికన్నుగన మచ్చరము చేయు పెక్కండ్రు
నలఁక పిలెంచు సేనకులతోడ

గీ. వలపుఁ దూపులు కరసాన వాఁడిచేసి
మందు నెలతోడ వసమేసమామర్లైన
సందు నెలతోడ వలరాజు నృజురేంద్రు
సభకు నేతెంచె భుజబలోత్సాహ మెసఁగ — సోముఁడు.

సీ. ముంగట నెలమావి మొక్కల నలరింపఁ
గట్టితోనగు చెలికాఁడు నడువ
నిరువంకలందును విరుల తేనియఁ గ్రోలు
తొరలు మోహంబునఁ ద్రుళ్ళియాడ
ననుఁగుత్తుకలతీపుఁ గనగూయుపులుఁగుల
చారునాదములు కైవారములుగఁ

జంపనగిరినుండి చనుదెంచుచల్లని
బంట్లల్లపనులకుఁ బరువువెట్టఁ
గీ. జిలుకుమావులుఁగట్టిన చిగురుతేరి
పసిఁడిబలుమీను పడగయొ ట్టసలుమెఱయ
జెఱకువిల్లుపూవమ్ము లేడ్తెఁ ధరించి
గట్టిబిగిసియేతెంచె నక్కఁడిమిసుగఁడు. [ఏత్రాప్రెగడ]
సీ. కాంతాజనంబుల కతివంకబొమలతోఁ
ప్రతివచ్చుపుష్పచాపంబుతోడఁ
గోకిలవారితంబు గ్రుక్కిళ్ళుమింగించు
ప్రౌమ్రావిచిగురాకు గొడుగుతోడ
రతిదేవినిడుసోగ గాలిఁకన్నులఁడాలుఁ
దలపించుమీనకేతనముతోడ
భుజగలీలానతీ భుక్తశేషములైన
గంధవాహకిశోరకములతోడ
గీ. జంగునితోవసంత మాసంబుతోడ
రాజకీరరథంబెక్కి పాత్రిభవమున
వచ్చెనలరాజుచిత్తాను వర్తనముగ
సంభ్రమముతోమహేంద్రు నాస్థానమునకు. [శ్రీనాథుఁడు.]

ఈకడపటి రెండుపద్యములకు మొదటిది మూలమైయున్నది. మొదటిపద్యమెన్నసారులు చదివినను దనివితీరకున్నయది. కాని మిగుల ప్రౌఢమై ఝటితిస్ఫూర్తి లేకున్నది. తరువాతి యేత్రాప్రెగడపద్యమందలికిఁ దెలియునట్టులున్నదికాని (విస్ఫుటము) బాడాంతమునందు, కైవారములుగ నను సంతితగమనములోనున్నది. శ్రీనాథుఁడీరెండు పద్యములనుజూచియే వ్రాసియుండును. కావున నీరెండుపద్యములకలిమిక యీపద్యమునఁ గానవగుచున్నది. ప్రతి

భక్తిశక్తికూడఁగలియున్నో నిట్టిమనోహారిణియగు కవితయుప
పన్నమగుఁగాని వేఱు తెలుఁగునఁగాదు. మొదటిపద్యమున
నున్న ప్రౌఢి మిగిలినపద్యములలో లేదు. కొందఱీతని పద్య
ముకన్న నెఱ్ఱాప్రెగడపద్యమే బాఁగుగానున్నదనుచున్నారు.
‘ లోకోభిన్నరుచిః ’ కదా.

ఈతనిగుఱించి చిన్నయసూరిగారు,

క. ఘను నన్నయభట్టును ది
క్కన నెఱ్ఱాప్రెగడఁ బొగడి యుపకంఠమున యు
క్షుని దాఁచినట్టి సర్వ
జ్ఞుని నాచన సోమనాథు స్తుతియొనరింతున్

అని మూఁడవకన్ను దాఁచివచ్చిన సర్వజ్ఞునిగాఁ బొగడి యున్నారు. బహుజనపల్లి సీతారామాచార్యులవారు,

“ అది యెఱ్ఱాలి ప్రౌఢము గాదు భారతమునకంటె నెల్లవిధములు విశేషించినదిగాను గానంబడుచున్నది ఇతనిని సర్వజ్ఞుఁ డందురు. అట్లనుటకు సందేహింపఁబనిలేదు ”

అని వ్రాసిరి. అముద్రితగ్రంథచింతామణిలో, గొన్ని దోషములు చూపఁబడి,

ఈగ్రంథమున యతిప్రాసములయందు, స్వరభేదసాంకర్యమును నకారణకారసంశ్లేషణమును కనఁబడెడు దుష్ప్రయోగములు, కవిప్రమాదజన్యములుగానేని, కాలాతిశయమువలన, లేఖకాదికృత్యములుగానేని భావింపఁదగియున్నవి. కాని మనఃపూర్వకముగఁ గవి నూత్రచ్ఛేదము కావించినాఁడనుటకుఁ జాలినంతనిదర్శనముకనఁబడదు.

౧౦ సంపు- ౧౨ సంచిక.

అని ప్రకటితమయినది. శృంగారపద్యరత్నావళికిఁ టీక వ్రాసిన మోఢీ జగన్నాథమల్లు

నాచన సోమకవి రచించిన యుత్తరహరివంశంబుఁ బ్రథమాశ్వాసమునందు భయార్తనూర్వశినివర్ణించిన యాక్రిందిపద్యం (౧) బునందు శృంగారద్యోతకపదసంఘటనము హృద్యంబుగా నొనర్చెం గావున సర్వజ్ఞుండను (౨) బిరుదంబు వీరికిఁ గల్గియున్నదనుటకిదియ బోధకంబు.

అని తనయభిప్రాయంబు వివరించెను. ఇట్లెవరికిఁదోఁచినటులు వారు వ్రాసినారు.

నాచనసోమనాథునిది కఠినప్రౌఢమయిన శైలి. గూఢపదములతోఁ గూర్పఁబడియున్నది. ఇట్టి పదములు తిక్కనాదులలో లేకపోలేదుగాని యాపదములన్నియు విస్తృతమయిన భారతారణ్యమునందటనటఁ గ్రువ్వఁబడి యున్నవి. ఈతఁడువ్రాసినగ్రంధము, ఆఱాశ్వాసములలో నిమిడియున్నది కావున నామాలుమూలపదములన్నియు నిచటఁ బ్రోవుచేసినటులున్నవి. ఈగూఢపదములలోఁగూడిన యాతని శైలి భావములఁగప్పిపుచ్చుచున్నదని మాత్రముచెప్పవలసియున్నది. కాళిదాసునికంటె భవభూతికొన్నియెడల సత్యోత్తమముగా వ్రాసియున్నాఁడుకాని శైలిలుబ్ధుఁడై పదముల కొఱకుఁ బరువులెత్తునటులఁగానుపించును. అట్టి యపవాదముమాత్ర మీతనిపైవై చుటకుఁ గొంకుచున్నాఁడను. ఆదికవులరీతివేఱు. సోమనసాహిత్యరసపోషణమువేఱు.

ఒకకవిని మఱియొకకవితోఁబోలిచి హెచ్చుదగ్గులు వి

---

(౧) ౧.౫౮

(౨) ఈహేతువుచేనీతఁడుసర్వజ్ఞుఁడగునెడలనిఁకఁగానివాఁడెవఁడు?

ంచుటకంటె నొకకవినేకై కొని యాకవి పాటించిన నియ
ముననుం, శైలిమొదలగువానిని దానెట్లు నిర్వహించి
కృత్యుఁడాయెనో విమర్శించి చూపుట న్యాయ్యము.
సోముఁడు తెనకలవడిన శైలిలోఁ జక్కనిభావములు
గిచూపుటయందగ్రగణ్యుఁడు. ఈతనికి భావదారిద్ర్య
సుంతయేని లేదు. కవితాసామగ్రిపుష్టిగా నెలకొన్న
ను. ఈతని పాఠశాలలో శ్రీనాథుఁడుప్రథముఁడు పోత
నామాత్యుఁడు ద్వితీయుఁడు.

ఈతనికూరుపునందుఁ బాలసామెతలు క్షీరనీరన్యాయ
మ్ముఁగలసి సొంపు నింపుచున్నవి.
కొందఱి కవితలోని సామెతలయందు సహజము చూపుచున్నా
కాని వీనిలో నొక్కసామెతయు సస్థానపతితము గాలేదు
ంతి లెక్కవగా నున్నచోఁ జెవికిఁగటువుగా నుండవ
ను. ఒక్కసామెతయేకాదు; అన్నియుసంతియే. అదియే
దీనిసహజముసూపుటకు హేతువయియుండుఁగాని మ
ంతుకాదు. సరియగుచోట సామెతలను వాడుటకుఁగవి
ల లోకాభిజ్ఞుఁడయి యుండవలయుఁగాని లోకానభి
ు వానిమువ్వటయుసుమంతయేని తెలియరాదు. భారత
నన్నయతిక్కనలునుజక్కనా సామెతల వ్రాసియున్నారు.
నే యీతనిఁదు పెంచినాఁడు. ఆసామెతలవలన నాకాల
ి గొంతచరిత్రము వాఙ్మయముకూడఁ దెలియఁదగు
ములేరుపనును.

"పిడుగు వైచిన తలఁ టోపి యాఁగునే ?" ౨-౮-౧౬

అను సామెత యిందుఁ గాననగున్నది. ఇపుడు టోపీపదము ఫెల్ట్ కాపునందుఁగాని తురుష్కులు తాల్చు శిరోవేష్టనమునందుఁగాని తెల్లవారు తాల్చు హాట్ నందుఁగాని రూఢమయియున్నది. కాని యాకాలమున నీవ్యక్తులకే వా? ఇపుడు ఫెల్ట్ కాపు మొదలగువానియందుఁ టోపియనుపదము రూఢమగుటచేఁ బూర్వమునఁ, దురుష్కులు గాని కొండొకరుగాని తాల్చుశిరస్త్రాణమునందుఁ టోపిపదము వాడఁబడుచున్నదని యూహకలుగుచున్నది కాని యీపదము దేశ్యముగా నైఘంటుకులచేఁ జెప్పఁబడుటచే నాంధ్రదేశపురస్త్రీయులలోఁ గొందఱచేనైనఁ టోపి తాల్పఁబడుట యాచారముగానున్నదని వ్యక్తమగుచున్నది. కాకమానిమూర్తికవి

చ. జిలుగు మృణాలతంతు కృతచేలముతోఁ జిగురాకుటోపితో

× × ×

అని రాజవాహనవిజయమునఁ టోపియని ప్రయోగించినాఁడు, టోపియనఁగాఁ బట్టులోఁనగువానిచే నేర్పఱచిన కిరీటమని శబ్దరత్నాకరము. ఆకాలమునందలి నెల్లూరిరెడ్డులును అంతకుఁ దొంటిరాజులును నీటోపీని దాల్చుచుండిరేమో!

ఇటులు సామెతలతోడను నాచనసోమనాథుని కవిత్వము వీనులవిందొనరించుచున్నది. ఈతనికవిత్వమును బలుమాఱుచదివి పాఠకులు కృతార్థులగుదురుగాక.